సూర్య www.suryaa.com 18వ వసంతంలోకి ...

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శనివారం | 30 ఆగస్టు 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 309

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

☞ కరెంట్ అఫైర్స్

☞ నమూనా ప్రశ్నాపత్రాలు

☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం భాద్రపదం మాసం సప్తమి రా.7.43 వరకు, విశాఖ మ.1.09 వరకు, వర్జ్యం సా.5.34 నుంచి 7.20 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.5.48 నుంచి 7.24 వరకు

## మేకిన్ ఇండియా కోసం
# రండి
## ప్రపంచం కోసం తయారుచేయండి

● భారత్-జపాన్ సంయుక్త ఆర్థిక సదస్సులో ప్రధాని మోడీ ● ప్రపంచం శాంతి, పురోగతి శ్రేయస్సు ఇరుదేశాల ఉమ్మడి కల ● భారత్‌కు జపాన్ నుంచి 10 ట్రిలియన్ యెన్ల పెట్టుబడి లక్ష్యం ● హై టెక్నాలజీ రంగంలో డిజిటల్ భాగస్వామ్యం 2.0కు అధిక ప్రాధాన్యం



6 లో

భారత్-జపాన్ సంయుక్త ఆర్థిక సదస్సులో ప్రధాని మోడీ ప్రపంచం శాంతి, పురోగతి శ్రేయస్సు ఇరుదేశాల ఉమ్మడి కల భారత్‌కు జపాన్ నుంచి 10 ట్రిలియన్ యెన్ల పెట్టుబడి లక్ష్యం హై టెక్నాలజీ రంగంలో డిజిటల్ భాగస్వామ్యం 2.0కు అధిక ప్రాధాన్యం ప్రధాని నరేంద్ర మోడీ జపాన్‌లో పర్యటిస్తున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా భారత్-జపాన్ సంయుక్త ఆర్థిక సదస్సు లో ఆయన ప్రసంగించారు.

## రాహుల్ క్షమాపణ
# చెప్పాల్సిందే

● మోడీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేయటం సరికాదు
● కాంగ్రెస్‌పై హోమ్ మంత్రి అమిత్ షా ఆగ్రహం

ఓటర్ అధికార్ యాత్ర పేరుతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్‌లో చేపట్టిన యాత్రలో కొందరు వ్యక్తులు ప్రధాని మోదీ తల్లిని దూషిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడంపై హోంమంత్రి అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు. యాత్ర జరుగుతున్న సమయంలో కాంగ్రెస్ నేతలు ప్రధాని మోదీ, ఆయన తల్లిపై అవమానకరమైన పదాలు ఉపయోగించడాన్ని తీవ్రంగా ఖండించారు. మోదీ తల్లి నిరుపేద కుటుంబంలో జీవితం గడిపినప్పటికీ.. తన పిల్లలను మాత్రం విలువలతో పెంచారని అమిత్ షా కొనియాడారు.



6 లో

## నష్టాల్లో స్టాక్
# మార్కెట్‌లు



5 లో

● 80వేల దిగువకు సెన్సెక్స్ ● అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలు ● సూచీల సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్న టారిఫ్ ఆందోళనలు

## ఉత్తరాఖండ్‌లో మళ్లీ
# క్లౌడ్ బరస్ట్



● శిథిలాల కిందే అనేక మంది! ● రుదప్రయాగ్లో క్లౌడ్ బరస్ట్ ● అనేక మంది గల్లంతు - స్పందించిన సీఎం

వివరాలు-6లో

# భారత్‌తో వాణిజ్యం రష్యాకే లాభం



6 లో

ఉక్రెయిన్ రాయబారి ఒలెక్సాండర్ పొలిష్‌చుక్ కీలక వ్యాఖ్యలు

రష్యా-ఉకయిన్ మధ్య యుద్ధ తీవ్రత మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో భారత్‌లో ఉక్రెయిన్ రాయబారి ఒలెక్సాండర్ పొలిష్‌చుక్ కీలక వ్యాఖ్యలు చేశారు. వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని, తమ భూభాగాలను ఆక్రమిస్తే ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించబోమని స్పష్టం చేశారు.

# అవసరమైతే అధ్యక్ష బాధ్యతలు స్వీకరిస్తా



6 లో

● జేడీ వాన్స్ సంచలన వ్యాఖ్యలు ● తన పదవీకాలాన్నిట్రంప్ పూర్తిచేస్తారని ఆశాభావం ● కొంత కాలంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై ఊహాగానాలు ● కాలు, చేతులపై మచ్చల గురించి ఎడతెగని చర్చలు

అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశంలో భయంకరమైన విషాదం చోటుచేసుకుంటే తాను అధ్యక్ష బాధ్యతలు స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై ఊహాగానాలు వస్తున్న నేపథ్యంలో వాన్స్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# 7 ఏళ్ల తర్వాత చైనాకు ప్రధాని మోడీ
## ట్రంప్ టారిఫ్‌ల వేళ ఆసక్తికరం

6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## భారత్‌కే టెక్నాలజీ
# హబ్‌గా విశాఖి

● వచ్చే ఐదేళ్లలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రూ. లక్ష కోట్ల పెట్టుబడులు సాధనే లక్ష్యం ● రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

భారత్‌కే టెక్నాలజీ హబ్ గా విశాఖ ఎదుగుతోందని, దీనికి కావలసిన అన్ని మౌలిక వసతులు విశాఖలో ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్నారు. శుక్రవారం విశాఖలో పర్యటించిన ఆయన విశాఖ బీచ్ రోడ్డులో డబుల్ డెక్కర్ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు.




2 లో

## కేంద్రంది నియంతల
## ఆలోచన విధానం



7 లో

● కాంగ్రెస్ కేంద్ర మాజీ మంత్రి, చింతా మోహన్ విమర్శ ● ప్రతిపక్షాలను దెబ్బ కొట్టేందుకే 130 రాజ్యాంగ సవరణ ● రైతులకు ఇచ్చే గిట్టుబాటు ఏ మేరకు సరిపోతుంది?

మోడీ, అమిత్ షా ఇరువురు కలిసి తీసుకొచ్చిన, 130 వ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రతి ఒక్కరూ ఖండించాలని మాజీ కేంద్రమంత్రి సీనియర్ కాంగ్రెస్ నేత చింతా మోహన్ అన్నారు.

## విద్యార్థులే మన
# భవిష్యత్,ఆస్తి, సంపద!




3 లో

● సైయెంట్ ఫౌండేషన్ సహకారంతో విశాఖ జిల్లాలో 50 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్ ఏర్పాటు ● భవిష్యత్‌లో ఏఐ ఇండిస్ట్రియల్ రివల్యూషన్ రాబోతోంది ● ఏఐ ద్వారా మనం ఎదుర్కొంటున్న ఏ సమస్యకైనా పరిష్కారం లభిస్తుంది ● విశాఖ రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో 50 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్‌ను వర్చువల్ ప్రారంభించిన మంత్రి లోకేష్

## అంతే ఇంతే!




పురుషులకు అమరావతి, మహిళలకు విశాఖ రాజధానిని చేద్దామా సార్

## ఫలించిన సీఎం
## చంద్రబాబు కృషి



7 లో

● 738 కి.మీ ప్రయాణించి కుప్పానికి కృష్ణమ్మ ● 19 నియోజక వర్గాలను తాకుతూ.... 10 రిజర్వాయర్లను నింపుతూ శ్రీశైలం నుంచి నదీ జలాలు ● రాయలసీమను కోనసీమ చేసేలా రికార్డు టైంలో హంద్రీ-నీవా విస్తరణ పనులు ● శనివారం కుప్పం నియోజకవర్గంలో కృష్ణమ్మకు జల హారతి ఇవ్వనున్న సిఎం

## ఆదాయం పోగొట్టి
# అప్పు మిగిల్చారు

● అంచనా వ్యయం కంటే నాలుగింతలు ఖర్చు ● నిబంధనలకు పాతర వేసి పర్యావరణ విధ్వంసం ● విద్యుత్ బిల్లులకే ఏడాదికి రూ.కోటిన్నరకు పైగా ఖర్చు ● నిరుపయోగంగా మారిన రుషికొండ ప్యాలెస్‌ను ఆదాయ వనరుగా మార్చాలి ● రుషికొండ భవనాల నిర్మాణాలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

రుషికొండ భవనాల నిర్మాణం కోసం రూ.453 కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేశారు. 69 ఎకరాల్లో 7 బ్లాకులుగా నిర్మించాలని పనులు ప్రారంభించారు. రూ.164 కోట్ల అంచనా వ్యయంతో మొదలైన పనులు నాలుగు బ్లాకులు పూర్తయ్యే సరికే రూ. 453 కోట్లకు చేరింది. గతంలో ఏడాదికి రూ.7 కోట్లు ఆదాయం వచ్చే రిసార్టులను కూల్చేసి ఇప్పుడు కోటిన్నర రూపాయలు కేవలం విద్యుత్ బిల్లులకే వెచ్చించే స్థితికి వైసీపీ నాయకులు తీసుకొచ్చారని' రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు.



2 లో

## సూపర్ సిక్స్
# సూపర్ హిట్




2 లో

● ఉచిత బస్ ప్రయాణ పథకం విజయవంతం ● మహిళలతో మంత్రి ఆత్మీయ సమావేశం ● మచిలీపట్నంకు ఆరు లైన్ల రహదారి ● రూ.2600 కోట్ల అంచనా వ్యయం ● మంత్రి కొల్లు రవీంద్ర

## కెనడాకు భారత
## హైకమిషనర్‌గా దినేశ్



6 లో

● మళ్లీ పట్టాలెక్కుతున్న సంబంధాలు ● భారత్-కెనడా సంబంధాల్లో పురోగతి ● ఇరు దేశాలల దౌత్యవేత్తల పునర్నియామకం

భారత్, కెనడాల మధ్య సంబంధాలు మళ్లీ పట్టాలెక్కుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. తాజాగా ఇరుదేశాలు పరస్పరం దౌత్యవేత్తలను పునర్నియమించాయి. కెనడాకు భారత హైకమిషనర్‌గా దినేశ్ కె.పట్నాయక్ నియమితులయ్యారు.

సూర్య
విజయవాడ
శనివారం
30 ఆగస్టు 2025



గడియారం చూడకండి;
అది చేసేది చేయండి.
కొనసాగించండి.
- సామ్ లెవెన్సన్



నేను విఫలం కాలేదు. పని చేయని
10,000 మార్గాలను నేను ఇప్పుడే
కనుగొన్నాను.
- థామస్ ఎడిసన్



మీ సమయం పరిమితం, కాబట్టి
వేరొకరి జీవితాన్ని గడుపుతూ
దానిని వృథా చేయకండి.
- స్టీవ్ జాబ్స్



# భారత్‌కే టెక్నాలజీ హబ్‌గా విశాఖ

● వచ్చే ఐదేళ్లలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రూ. లక్ష కోట్ల పెట్టుబడులు సాధనే లక్ష్యం ● రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



(సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి) : భారత్ కే టెక్నాలజీ హబ్ గా విశాఖ ఎదుగుతోందని, దీనికి కావలసిన అన్ని మౌలిక వసతులు విశాఖలో ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్నారు. శుక్రవారం విశాఖలో పర్యటించిన ఆయన విశాఖ బీచ్ రోడ్డులో డబుల్ డెక్కర్ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖను ఆర్థిక రాజధానిగా తయారు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. ఆసియా టెక్నాలజీ హబ్ గా ఎదగబోతోందని జోష్యం చెప్పారు. విశాఖలో డేటా సెంటర్, సీ కేబుల్ వేస్తారు. ఈ కేబుల్ ద్వారా విశాఖతో మిగతా ప్రపంచం అనుసంధానం అవుతోందన్నారు. మహిళలకు సురక్షితమైన నగరంగా విశాఖ మారిందన్నారు. ఇది మనం అంతా గర్వపడే అంశమన్నారు. ఢిల్లీ, ముంబై, బెంగుళూరు, చెన్నై నగరాలతో పోటీ పడుతోందన్నారు. హాప్ ఆన్ హాప్ ఆఫ్ డబుల్ డెక్కర్ పర్యాటక బస్సును ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజాప్రతినిధులతో కలిసి ఆర్కే బీచ్ నుంచి బీచ్ రోడ్డు మీదుగా ప్రయాణిస్తూ పర్యాటకులకు అభివాదం చేశారు. పర్యాటకుల సౌకర్యార్థం ఆర్కే బీచ్ నుంచి తొట్ల కొండ వరకూ బీచ్ రోడ్ లో ప్రయాణించనున్న పర్యాటక బస్సులు మొత్తం 16 కిలోమీటర్ల మేర పర్యాటక ప్రాంతంలో ప్రయాణించనున్నాయి. 24 గంటల పాటు ప్రయాణించేలా టికెట్ ఛార్జీని రూ.500లుగా నిర్ణయించారు. అయితే పర్యాటకుల సౌలభ్యం కోసం సగం మొత్తాన్ని ప్రభుత్వం భరిస్తుందని, రూ.250 రూపాయలకే 24 గంటల పాటు టికెట్లు వర్తించ చేసేలా ఆదేశాలు ఇస్తున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు. పర్యాటకులంతా పర్యావరణ హితంగా వ్యవహరించాలని, మన తీరప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలని హితవుపలికారు. ప్రపంచ పర్యాటకుల్ని ఆకర్షించేలా ఈ బీచ్ లు నిర్వహించేందుకు పౌరులు సహక రించాలన్నారు. విశాఖను రాజధాని చేస్తామని గత పాలకులు ప్రకటించినా ఆ అవసరం లేదని విశాఖ ప్రజలు తీర్పిచ్చారని, రోడ్లపై గుంతలు పెట్టిన పాలకులు వాటిల్లోనే కొట్టుకు పోయారన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఇన్నోవేషన్ కొత్త అవకాశాలను సృష్టిస్తుందని, వచ్చే ఐదేళ్లలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో 1 లక్ష కోట్ల మేర పెట్టుబడులు సాధిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం నగరంలో ఏర్పాటైన విశాఖ - ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్ కు హాజరై సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్, వ్యవసాయం, ఉద్యాన, ఆక్వా తదితర రంగాల్లో అపారమైన అవకాశాలను చాటిచెప్పేలా టీపీసీఐ సదస్సును నిర్వహించటం అభినందనీయమన్నారు. ఏపీ జీఎస్ డీపీలో 35 శాతం మేర వాటాను వ్యవసాయం అనుబంధ రంగాలు కలిగి ఉన్నాయని, జీఎస్ డీపీలో వ్యవసాయ, అనుబంధ రంగాల జీవీఏ రూ. 5.19 లక్షల కోట్ల మేర ఉందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ లో ఏపీ 9% వాటాతో 50 బిలియన్ల డాలర్ల విలువను కలిగి ఉందని స్పష్టం చేశారు. ఏపీ ప్రస్తుతం ఫ్రూట్ కేపిటల్ ఆఫ్ ఇండియాగా ఉంది. త్వరలోనే మొత్తం ఉత్పత్తిలో 25 శాతానికి చేరుకుంటామన్నారు. 2.26 లక్షల హెక్టార్లలో ఆక్వా కల్చర్ చేస్తున్న ఏపీ దేశానికే ఆక్వా హబ్ గా ఉంది. 2030 నాటికి 700 బిలియన్ల డాలర్లకు దేశంలోని ఆహారశుద్ధి పరిశ్రమ చేరుతుందని కేంద్రం అంచనా వేస్తోందన్నారు. అయితే ఈ రంగంలో దేశం ఇంకా వేగంగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆహార శుద్ధి పరిశ్రమ విలువ 8 ట్రిలియన్ డాలర్లు గా ఉందని వివరించారు. ప్రస్తుతం ప్రజల ఆహారపు అలవాట్లు వేగంగా మారుతున్నాయి. దాన్ని ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పట్టణీకరణ, జీవనశైలి, తలసరి ఆదాయాలు కొత్త అవకాశాలకు దారితీస్తున్నాయన్నారు. ఏపీలోని చిత్తూరు, గుంటూరు, కోస్టాంధ్ర జిల్లాలు, విశాఖలో సుగంధ ద్రవ్యాలు, మసాలా దినుసులు, ఆక్వా, కోకో, కాఫీ లాంటి క్లస్టర్లు ఉన్నాయని వివరించారు. ఏపీలో అంతర్జాతీయస్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్ ఎకో సిస్టం ఉందన్నారు. గ్లోబల్ బ్రాండ్స్ ఫ్రమ్ ఇండియా పై ఇండియన్స్ అనేది మన నినాదం కావాలని పిలుపునిచ్చారు. విశాఖ సుస్థిరంగా నగరమే కాదు మహిళలకు సురక్షితమైన నగరమని దీని వల్ల పరిశ్రమల ఏర్పాటుకు కూడా మంచి అవకాశాలున్నాయన్నారు. త్వరలోనే సీ కేబుల్, డేటా సెంటర్ల ఏర్పాటు అవుతున్నాయి. పారిశ్రామికంగా పారిశ్రామికంగా రాష్ట్రం ముందుకు పోతోందన్నారు. 9 ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్కులు, 17 లక్షల మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్, 33 లక్షల టన్నుల గోదాముల సామర్థ్యం ఉందన్నారు. 175 నియోజక వర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నామని, అగ్రిటెక్ రంగంలో బిల్ గేట్స్ ఫౌండేషన్ తో కలిసి పనిచేస్తున్నామన్నారు. ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ లకు, ప్రొడక్ట్ పర్ఫెక్షన్ కు ఏపీ అత్యంత ప్రాధాన్యమిస్తోందన్నారు. ఇప్పుడు ప్యాకేజింగ్ అనేది ప్రధాన సవాలుగా ఉంది. దీనిపై కూడా ఏపీ పనిచేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 ద్వారా పరిశ్రమలకు మంచి ప్రోత్సాహకాలు ఇస్తున్నామన్నారు. రూ. 200 కోట్ల పెట్టుబడులు దాటితే మెగా ప్రాజెక్టుగా పరిగణించి ప్రత్యేక ప్రోత్సాహకాలు ప్రకటించామన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా ఆవిష్కరణలకు కూడా పెద్ద పీట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కేవలం ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో గత ఏడాదిగా రూ.10 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. పెట్టుబడులకు ఇదే మంచి సమయమని, ఎంఎస్ఎంఈలకు తోడ్పాటు ఇచ్చేందుకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. రిస్క్ లయబిలిటీ చాలా తక్కువగా ఉంటున్నాయని. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమాన్ని వినియోగించుకుని పెట్టాహిక పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వ్యవసాయాన్ని లాభదాయకంగా - సుస్థిరంగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం మన్నారు. ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఏపీ చాప్టర్ ను అమరావతిలో ఏర్పాటు చేస్తామని ప్రకటించటం సంతోషదాయకమన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ కార్యదర్శి చిరంజీవి చౌదరి మాట్లాడుతూ పండ్లు, ఆక్వా రంగాల్లో ఆంధ్రప్రదేశ్ అతిపెద్ద ఎగుమతిదారుగా ఉందన్నారు. దేశ ఎగుమతుల్లోనూ రాష్ట్రం కీలకపాత్ర పోషిస్తోందని, ఉద్యాన, ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్, బెవరేజెస్ రంగాల్లో అపారమైన అవకాశాలు ఏపీలో ఉన్నాయన్నారు. ఫుడ్, బెవరేజెస్ రంగం ఇప్పుడు విస్తృతంగా పెరుగుతోంది. అందుకు అవసరమైన పాలసీలు కూడా ఏపీలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. పెట్టుబడిదారులు ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వా తదితర రంగాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ఆహ్వానిస్తున్నామని, వీటన్నిటికీ వేగంగా అనుమతులు ఇస్తామని స్పష్టం చేశారు. టీపీసీఐ, ఛైర్మన్ మోహిత్ సింగ్లా మాట్లాడుతూ విశాఖ- ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా త్వరలోనే అమరావతిలో కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఉన్న పండ్లు, ఆక్వా, ఇతర ఆహార ఉత్పత్తిదారులు, ఎగుమతిదారులతో అనుసంధానం కావడానికి వీలుగా ఈ కార్యాలయం ఏర్పాటు చేస్తున్నామన్నారు. నాణ్యమైన ఆహార ఉత్పత్తులకు కేంద్రంగా ఏపీ ఉంది. పండ్లు, కూరగాయలు, ఆక్వా తదితర రంగాల్లో ఏపీ గ్లోబల్ హబ్ గా ఎదిగేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఏపీ వ్యవసాయ, ఉద్యాన ఆధారిత, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఎకోసిస్టం కు కేంద్రంగా ఉందన్నారు. జీడీపీలో రూ.14 వేల కోట్లు ఈ రంగాల నుంచే వస్తోంది. పెద్ద ఎత్తున ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, 450కి పైగా ఎఫ్ పీఓలు ఏపీలో పనిచేస్తున్నాయని వివరించారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు కీలక కేంద్రంగా ఏపీ మారబోతోందన్నారు. ప్రస్తుతం గ్లోబల్ ఫారిన్ ట్రేడ్ ఎకో సిస్టం అంతర్జాతీయంగా కొన్ని సవాళ్లు ఎదుర్కొంటోందన్నారు.

# ఆదాయం పోగొట్టి - అప్పు మిగిల్చారు

● నాలుగు బ్లాకులకే రూ.453 కోట్ల ప్రజాధనం వృథా ● అంచనా వ్యయం కంటే నాలుగింతలు ఖర్చు ● నిబంధనలకు పాతర వేసి పర్యావరణ విధ్వంసం ● ప్రభుత్వానికి గుదిబండలా రుషికొండ భవనాల నిర్వహణ ● విద్యుత్ బిల్లులకే ఏడాదికి రూ.కోటిన్నరకు పైగా ఖర్చు ● నిరుపయోగంగా మారిన రుషికొండ ప్యాలెస్‌ను ఆదాయ వనరుగా మార్చాలి ● ఎం.ఐ.సి.ఇ.(మైస్) డెస్టినేషన్, డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు వేదికగా మార్చాలని సూచనలు ● ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రతిపాదనలు ● శీతాకాల సమావేశాలలోపు నిర్ణయం తీసుకుంటాం ● రుషికొండ భవనాల నిర్మాణాలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



ప్యాలెస్ నిర్వహణకు సంవత్సరానికి కేవలం కరెంట్ బిల్లులకు ఏడాదికి రూ.కోటిన్నర వ్యయం అవుతుంది.

సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి : రుషికొండ భవనాల నిర్మాణం కోసం రూ.453 కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేశారు. 69 ఎకరాల్లో 7 బ్లాకులుగా నిర్మించాలని పనులు ప్రారంభించారు. రూ.164 కోట్ల అంచనా వ్యయంతో మొదలైన పనులు నాలుగు బ్లాకులు పూర్తయ్యే సరికే రూ. 453 కోట్లకు చేరింది. గతంలో ఏడాదికి రూ.7 కోట్లు ఆదాయం వచ్చే రిసార్టులను కూల్చేసి ఇప్పుడు కోటిన్నర రూపాయలు కేవలం విద్యుత్ బిల్లులకే వెచ్చించే స్థితికి వైసీపీ నాయకులు తీసుకొచ్చారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. విశాఖలో మూడు రోజుల పాటు జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశాల్లో పాల్గొంటున్న పవన్ కళ్యాణ్ శుక్రవారం ఉదయం మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండ భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి నివాసంగా వినియోగించుకోవడానికి వీటిని విలాసవంతంగా నిర్మించారని, నిర్మాణం సరిగా లేక భవనాలు పెచ్చులూడుతున్నాయని అన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోపు భవనాలపై ఒక నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వం చేస్తామని చెప్పారు. నిర్మాణాల నాణ్యత, నిర్మాణ ఖర్చు, ప్రస్తుత నిర్వహణ ఖర్చులపైనా అధికారులతో చర్చించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పార్టీ మంత్రులు, శాసనసభ్యులతో రుషికొండ భవనాల నిర్వహణ, తదుపరి కార్యాచరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "రుషికొండ భవనాల వినియోగంపై సూచనలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు, అందుకే రుషికొండ భవనాలను పరిశీలించడానికి వచ్చామన్నారు. బిల్డింగ్ లోపల చూస్తే పెచ్చులు ఊడిపోతున్నాయి. నీళ్లు లీకవుతున్నాయి. ఈ భవనాల వల్ల ప్రభుత్వానికి లాభం లేకపోయినా చేసిన ఖర్చు రూ 453 కోట్లు. ఈ పెట్టుబడికి బ్రేక్ ఈవెన్ ఎపుడు వస్తుందనేది ముఖ్యం. ఎం.ఐ.సి.ఇ.(మైస్) డెస్టినేషన్, డెస్టినేషన్ వెడ్డింగ్ లకు వేదికగా తీర్చిదిద్దాలని పలువురు సూచనలు చేశారు. అందరి సూచనలతో భవనాల వినియోగంపైన తాము ముఖ్యమంత్రికి త్వరలోనే ప్రతిపాదనలు పంపిస్తాం. అయితే అంతకంటే ముందు భవనాలకు చేయాల్సిన మరమ్మత్తులు పూర్తి చేసి ఆదాయ వనరుగా ఎలా మార్చాలి అన్న దానిపై ఆలోచన చేస్తున్నామన్నారు. రూ.7 కోట్ల ఆదాయం పోయి... కోటిన్నర ఖర్చు మిగిలింది...

గత ప్రభుత్వ హయాంలో రుషికొండపై ఉన్న హరిత రిసార్ట్ ని ఆధీనుల్లోకి చేసేశాయి అనుమతులు ఇచ్చారు. అన్ని రకాల నిబంధనలు అడ్డగోలుగా అతిక్రమించారని ఆరోపించారు. అనుమతులకు మించి రుషికొండను తవ్వేశారు. పర్యావరణాన్ని దారుణంగా దెబ్బ తీశారు. చివరికి న్యాయ స్థానాలను కూడా తప్పుదోవ పట్టించారు. ఏడాదికి రూ.7 కోట్లు ఆదాయం వచ్చే రిసార్టును కూల్చేసి, రూ.453 కోట్లు వెచ్చించి ప్యాలెస్ కట్టారు. ఈ ప్యాలెస్ నిర్వహణకు సంవత్సరానికి కేవలం కరెంట్ బిల్లులకు ఏడాదికి రూ.కోటిన్నర వ్యయం అవుతుంది. ఇంటీరియర్ డెకరేషన్ కోసం రూ.39 కోట్లు... రిసార్ట్ పేరు చెప్పి గత ముఖ్యమంత్రి నివాసం, కార్యాలయం కోసం ఇంత ప్రజా ధనాన్ని వృథా చేశారు. ఏడు బ్లాకుల్లో ఒక్కొక్క బ్లాక్ 20 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించారు. ఇంటీరియర్ డెకరేషన్ కోసం రూ.39 కోట్లు ఖర్చు చేశారు. ట్రాన్స్ కో, జీవీఎంసీ, హార్టికల్చర్, పర్యాటక శాఖల నిధులను దారిమళ్లించి భవనాల నిర్మాణం కోసం వెచ్చించారు. 8.48 లక్షల క్యూబిక్ మీటర్ల మేర మట్టిని తవ్వేసి అమ్మకొని పర్యావరణాన్ని విధ్వంసం చేశారు. దాని విలువ లెక్క కట్టల్సి ఉంది. ఈ తవ్వకాలపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు నడుస్తున్నాయి. గౌరవ సుప్రీం కోర్టు హరిత హోటల్స్ కూల్చివేసిన స్థలంలో మాత్రమే నిర్మాణాలు జరపమని ఆదేశించింది. రుషికొండ నిర్మాణాల వల్ల పర్యావరణంపై పడే ప్రభావాన్ని అంచనా వేయమని హైకోర్టు సూచించింది. నిపుణుల బృందం రుషికొండ భవనాల ప్రాంతాన్ని పరిశీలించి తీవ్రమైన ఉల్లంఘనలు జరిగినట్లు నిర్ధారించారు. దీనిపై తీర్పు వెలువడాల్సి ఉంది" అన్నారు.



# విశాఖ పార్టీ కార్యాలయంలో మంత్రి 68వ రోజు ప్రజాదర్బార్

● సమస్యలు విన్నవించేందుకు పార్టీ కార్యాలయానికి తరలివచ్చిన ప్రజలు ● ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి వినతులు స్వీకరించిన మంత్రి లోకేష్ ● విజ్ఞప్తులు త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ



(సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి) : విశాఖపట్నం: వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విశాఖ నగరానికి వచ్చిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. శుక్రవారం ఉదయం విశాఖ పార్టీ కార్యాలయంలో 68వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ ను కలిసేందుకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ప్రజలు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. వివిధ సమస్యలపై అర్జీలు ఇచ్చారు. ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్..వారి వినతులను పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అందరితో కలిసి ఫోటోలు దిగారు.

**వాడబలిజ మత్స్యకారులకు ఆసరాగా నిలవండి**

ఉత్తరాంధ్ర తీర ప్రాంతంలోని వాడబలిజ మత్స్యకారులమైన తాము అరకొర సంపాదనతో అనేక కష్టాలు ఎదుర్కొంటున్నాము.. తమకు బోట్లు, వలలు అందించడంతో పాటు మా ప్రాంతాల్లో పాఠశాలలు, శిక్షణ కేంద్రాలు ఏర్పాటుచేయాలని ఉత్తరాంధ్ర వాడబలిజ మత్స్యకార సంక్షేమ సంఘం ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. వైద్య ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన తనకు ఉద్యోగం కల్పించడంతో పాటు నివాస స్థలం మంజూరు చేయాలని విశాఖ మిండి ప్రాంతానికి చెందిన దాడి అవినాష్ మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే తన తల్లిదండ్రులు ఇద్దరు మృతిచెందారని, ఎలాంటి ఆధారం లేని తనను ఆదుకోవాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. గతేడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా రాష్ట్ర పోలీసు వారి నియమ నిబంధనలకు అనుగుణంగా వినాయక నవరాత్రుల ఉత్సవాలలో ఊరేగింపు కార్యక్రమంలో సౌండ్ సిస్టమ్స్ ను అనుమతించేలా చర్యలు తీసుకోవాలని ఉత్తరాంధ్ర ఈవెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఉత్తరాంధ్ర వ్యాప్తంగా 5వేల కుటుంబాలు ఉత్సవాలపై ఆధారపడి ఉన్నాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నర్సీపట్నం కోల్పోయిన తమకు ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని అనకాపల్లి జిల్లా యలమంచిలికి చెందిన గుడాల జీవన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. గత నెల 11వ తేదీన విశాఖపట్నం వెళ్తుండగా తాము ప్రయాణిస్తున్న వాహనం ప్రమాదానికి గురికావడంతో తాను, తన సతీమణి, కుమారుడు తీవ్రంగా గాయపడ్డామని, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తమ కుమారుడు మృతిచెందాడని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. డిగ్రీ చదివిన తమ దివ్యాంగ కుమార్తెకు ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని విశాఖపట్నం 91వ వార్డుకు చెందిన పి.ఊరియారావు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. విశాఖ భీమిలి మండలం లక్ష్మీపురంలో ఉన్న తన స్థలంలో నూతన ఇల్లు నిర్మించుకునేందుకు కరెంట్ ట్రాన్స్ ఫార్మర్ అడ్డుగా ఉందని, సదరు ట్రాన్స్ ఫార్మర్ ను తొలగించి పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలంలోకి మార్చేలా తగిన ఆదేశాలు జారీ చేయాలని కె.సత్యబాబు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్యే కోటంరెడ్డి హత్యకి భారీ కుట్ర



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో అధికార పార్టీ ఎమ్మెల్యే హత్యకు కుట్ర జరగడం సంచలనం సృష్టిస్తోంది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హత్యకి భారీ కుట్ర జరిగింది. ఇందుకు సంబంధించి సంచలన వీడియో బయట పడింది. ఎమ్మెల్యే కోటంరెడ్డిని హత్య చేస్తే డబ్బే డబ్బు అంటూ వీడియోలో చర్చలు జరిపారు పలువురు రౌడీ షీటర్లు. కోటంరెడ్డిని చంపేందుకు బడుగుల రౌడీషీటర్ల మాస్టర్ ప్లాన్ రచించారు. ఈ హత్య ప్లాన్ వెనుక రౌడీషీటర్ శ్రీకాంత్, ముఖ్య అనుచరుడు జగదీష్ ఉన్నారు. మద్యం సేవించి ప్లాన్ గురించి చర్చించిన జగదీష్, మహేష్, వినీత్ సహా మరో ఇద్దరు చర్చించుకున్నారు. కాగా.. ఈ వీడియో బయటకు రావడం సంచలనం సృష్టిస్తోంది. ఇక 5 రోజుల కిందటే ఈ విషయం పోలీసులకు తెలిసినా స్పందించలేదని టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఎమ్మెల్యే హత్యకు ప్లాన్ చేసిన వీడియోపై జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ స్పందించారు. ఈ వీడియోలో ఉన్న అంశం తమ దృష్టిలో ఉందన్నారు. ఈ అంశంపై విచారణ జరుగుతున్నామని.. త్వరలో పూర్తి విషయాలు వెలుగులోకి వస్తాయని ఎస్పీ తెలిపారు.

## శ్రీకాకుళంలో ఎంపీ కప్

శ్రీకాకుళం : యువతలో సామర్థ్యాన్ని వెలికి తీయడంలో క్రీడలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించాలనే సంకల్పంతో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఎర్రన్న క్రీడోత్సవం (తన తండ్రి, మాజీ కేంద్రమంత్రి దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు జ్ఞాపకార్థం) పేరిట సెప్టెంబర్ 19 నుంచి శ్రీకాకుళంలో ఎంపీ కప్ 2025 పోటీలు ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించి ప్రతిభను వెలికి తీయడంతో పాటు ఆరోగ్యవంతమైన, బలమైన శ్రీకాకుళాన్ని నిర్మిద్దామని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, ఏడు పెంకులాట, కర్రసాము, చెస్, వెయిట్ లిఫ్టింగ్, బ్యాడ్మింటన్ వంటి వివిధ ప్రధాన, సంప్రదాయ క్రీడా పోటీలను శ్రీకాకుళంలో నిర్వహిస్తున్నట్లు రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఔత్సాహిక క్రీడాకారులు ఈ లింక్ పై క్లిక్ చేసి రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చని సూచించారు.

## వ్యవహారిక భాషకు గొడుగు పట్టిన మహనీయులు రామమూర్తి



(సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి) : వ్యవహారిక భాషకు గొడుగు పట్టిన మహనీయులు గిడుగు వెంకట రామమూర్తి పంతులను స్మరించు కోవడం తనకు లభించిన అదృష్ట మని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శుక్రవారం వ్యావహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని ఉడా చిల్డ్రన్ ఎరీనాలో తెలుగు భాషావినోత్సవం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కందుల దుర్గేష్ తెలుగు సాహిత్యాన్ని సరళీకరించి, తెలుగు తీయదనాన్ని సామాన్యుడికి చేరువచేసేందుకు ఎనలేని కృషి, విశిష్ట సేవలు అందించిన గిడుగు రామమూర్తిని మంత్రి దుర్గేష్ స్మరించుకున్నారు. తెలుగు భాష వైభవాన్ని వివరించారు. అదే విధంగా తెలుగు భాషా పురస్కార కమిటీ ఎంపిక చేసిన గిడుగు వెంకట రామమూర్తి పంతులు పురస్కారాల గ్రహీతలను మంత్రి దుర్గేష్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రతి అవార్డు గ్రహీతకు రూ.25,000 నగదు పురస్కారం, జ్ఞాపిక ను మంత్రి దుర్గేష్ తన చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా గిడుగు రామమూర్తి పంతులు పురస్కారం పొందిన 14 మంది అవార్డు గ్రహీతలకు మంత్రి కందుల దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు. కళ, సాహిత్య రంగాల్లో వారు చేసిన కృషిని ప్రశంసించారు. మరిన్ని కాలాల పాటు ఈ ప్రయాణాన్ని కొనసాగించాలని తద్వారా తెలుగును ప్రోత్సహించాలని కోరారు. కళ, సాంస్కృతిక రంగానికి, భాషా వికాసానికి అవార్డు గ్రహీతలు చేసిన సేవలు ప్రతి ఒక్కరికీ ఉపయోగపడాలని కాంక్షించారు. ఆధునికంగా, శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంత ముందుకు వెళ్లినప్పటికీ తెలుగు జాతి ఔన్నత్యాన్ని, భాష గొప్పతనాన్ని సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. కళాకారులను, కళలను గౌరవించుకోవడాన్ని తాము పురుద్ఘాటించామన్నారు. గతేడాది తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా అనేక మంది లబ్ధప్రతిష్టులను, సాహితీవేత్తలను, కళాకారులను సత్కరించామని గుర్తుచేశారు. ఈ తరహా కార్యక్రమాలు వరుసగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆడబిడ్డలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతమైనందుకు శుక్రవారం ఉదయం నగరంలోని టీడీపీ కల్యాణ మండపంలో మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తొలుత వ్యవహారిక భాష ఉద్యమ పితామహులు గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఆప్కోస్ చైర్మన్ కొనకళ్ల నారాయణరావులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాష ఖ్యాతిని ఎల్లెడలా చేసిన సేవలను వారు కొనియాడారు. అనంతరం మంత్రి మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆడబిడ్డల్లో చైతన్యం తెచ్చి, మహిళలకు పద్మావతి విశ్వ విద్యాలయం నెలకొల్పి, రిజర్వేషన్లు, ఆస్తి హక్కును కల్పించిన ఘనత అనాటి ముఖ్యమంత్రి అన్న నందమూరి తారక రామారావుకే దక్కుతుందన్నారు. ఆడబిడ్డలను మరింత ముందుకు తీసుకుపోవాలని ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. డ్వాక్రా సంఘాలను పెట్టడం, సాఫ్ట్‌వేర్ రంగంలో మహిళలకు ప్రోత్సాహించి విదేశాలకు పంపడం, ఆడబిడ్డలు ఇబ్బంది పడకుండా దీపం పథకం కింద సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ ల సరఫరా, తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అందరికీ 15 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం పథకం కింద రాష్ట్రం లో 68 లక్షల మంది పిల్లలు లబ్ది పొందుతున్నారన్నారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం కింద రాష్ట్రంలో ఉన్న బస్సులలో 74% బస్సులను కేటాయించారు. చిన్న చిన్న పనులు చేసుకునే మహిళలు 1500 నుంచి 2000 రూపాయలు నెలవారీ ఖర్చులు ఆదా కావాలని, ఆ డబ్బులు వేరే విధంగా ఉపయోగించుకోవాలని, డ్వాక్రా సంఘాల ద్వారా వచ్చిన డబ్బుతో ఎం ఎస్ ఎం ఈ చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ప్రభుత్వం అన్ని విధాలా కృషిచేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మహిళలను మరింత బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు చేపట్టబోతోందని వాటన్నిటిని మహిళలు అందిపుచ్చుకోవాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమంతో ప్రపంచ రికార్డు స్థాపించింది ప్రతి ఒక్క ఇంటిలో ఆందరూ యోగా సాధన చేసి ఆరోగ్యంగా ఉండాలన్నదే తమ ప్రభుత్వ ఆశయమన్నారు.



మనం మనకోసం చేసేది
మనతోనే అంతరించిపోతుంది.
ఇతరుల కోసం చేసేది
శాశ్వతంగా నిలిచి ఉంటుంది.
- ముహమ్మద్ అలీ



మీరెలా ఆలోచిస్తే అలాగే
తయారవుతారు. బలహీనులని
భావిస్తే బలహీనులే అవుతారు.
శక్తిని స్మరిస్తే శక్తివంతులే
అవుతారు. - బుద్ధుడు



తక్కువ సంపాదన
ఉన్నవారికన్నా ఎక్కువ
ఉన్నవారికే ఇబ్బందులు
వస్తాయి. - థామస్ జె.స్టాన్లీ

# విద్యార్థులే మన భవిష్యత్, ఆస్తి, సంపద!



- సైయెంట్ ఫౌండేషన్ సహకారంతో విశాఖ జిల్లాలో 50 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్ ఏర్పాటు
- భవిష్యత్‌లో ఏఐ ఇండస్ట్రియల్ రివల్యూషన్ రాబోతోంది
- ఏఐ ద్వారా మనం ఎదుర్కొంటున్న ఏ సమస్యకైనా పరిష్కారం లభిస్తుంది
- స్కూల్ ఎడ్యుకేషన్ అడ్వైజరీ కౌన్సిల్‌కు మోహన్ రెడ్డి ఛైర్మన్‌గా ఉండాలని కోరుతున్నా
- విశాఖ రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో 50 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్‌ను వర్చువల్ ప్రారంభించిన మంత్రి నారా లోకేష్
- అంతకుముందు విశాఖ చంద్రంపాలెం జడ్పీ హైస్కూల్‌లో సైయెంట్ ఏఐ ల్యాబ్స్‌ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి

సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి : విద్యార్థులే మన భవిష్యత్, మన ఆస్తి, సంపద అని.. భవిష్యత్‌లో వచ్చే ఏఐ ఇండస్ట్రియల్ రివల్యూషన్ ను సద్వినియోగం చేసుకోవాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. విశాఖ రాడిసన్ బ్లూ రిసార్ట్ లో ప్రముఖ ఐటీ సంస్థ సైయెంట్ ఫౌండేషన్ సహకారంతో రూ.8 కోట్లు వెచ్చించి విశాఖ జిల్లా వ్యాప్తంగా 50 ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటుచేసిన ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ల్యాబ్స్, స్టెమ్, రోబోటిక్స్ ల్యాబ్స్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రోబో సాయంతో వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశాఖ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. మిమ్మల్నందరినీ చూస్తుంటే నా స్కూల్ డేస్ గుర్తుకువస్తున్నాయి. నేను కూడా మీలా రౌడీని. మీలో ఎవరెవరు ఇంజనీర్లు, డాక్టర్లు, ఐఏఎస్, ఐపీఎస్, టీచర్, రాజకీయ నేతలు కావాలనుకుంటున్నారో చేతులు పైకి ఎత్తాలి. ఎంతమంది ఆంత్రప్రెన్యూర్స్ కావాలనుకుంటున్నారు? ఆంత్రప్రెన్యూర్ అంటే ఉద్యోగాలు కల్పించే వ్యక్తి. ఈ రోజు మనం ఇక్కడ సమావేశం అయ్యామంటే దానికి కారణం బీవీ మోహన్ రెడ్డి గారు. గురువు గారు నన్ను చిన్నప్పటి నుంచి చూశారు. నా అల్లరి పనులన్నీ చూశారు. 1991లో సైయెంట్ అనే కంపెనీని ఆనాడు ఇన్ఫోటెక్ అని పిలిచేవారు. బీవీ మోహన్ రెడ్డి గారిని అందరూ ఇన్ఫోటెక్ మోహన్ రెడ్డి గారు అని పిలిచేవారు. 1991లో ఇప్పుడున్న సైయెంట్ కంపెనీని స్థాపించి ఈ రోజు 16వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తున్న వ్యక్తి మోహన్ రెడ్డి గారు. కేవలం మన దేశంలోనే కాకుండా 22 దేశాల్లో సైయెంట్ కంపెనీని నడిపిస్తున్నారు. ఆయన కంపెనీ సీఎస్ఆర్ నిధుల నుంచి సుమారు రూ.8కోట్లు వెచ్చించి 50 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్ ను ఏర్పాటుచేసిన వ్యక్తి మోహన్ రెడ్డి గారు.

విద్యార్థులే మన భవిష్యత్. భవిష్యత్ లో ఏఐ ఇండస్ట్రియల్ రివల్యూషన్ రాబోతోంది ఏఐ వల్ల మనకేంటి ఉపయోగం అని అందరూ అనుకోవచ్చు. ఇక్కడున్న విద్యార్థులే మన భవిష్యత్. గతంలో పారిశ్రామిక విప్లవం వల్ల అనేక మందికి ఉద్యోగాలు వచ్చాయి. ఐటీ వల్ల దేశం, ప్రపంచంలో తెలుగువారికి మెరుగైన అవకాశాలు వచ్చాయి. ఇప్పుడు ఏఐ ఇండస్ట్రియల్ రివల్యూషన్ రాబోతోంది. ఈ ఏఐ వల్ల మన రెగ్యులర్ పనులను టెక్నాలజీ సాయంతో చేయవచ్చు. మారుతున్న కాలానికి అనుగుణంగా మన కరికులమ్ లో మార్పులు రావాలి. మన ల్యాబ్స్ లో మార్పులు రావాలని ప్రభుత్వం బలంగా నమ్ముతోంది. అందుకే పాఠ్యపుస్తకాల దగ్గర నుంచి పరీక్ష విధానం వరకు అనేక సంస్కరణలు తీసుకువచ్చాం. ఇండస్ట్రీ రివల్యూషన్ లో ప్రింటింగ్ ప్రెస్ కీలకపాత్ర పోషించింది. ఎలక్ట్రిసిటీ, ఆటోమొబైల్, విమానాలు, వ్యాక్సిన్లు రావడం వంటి అనేక పరిణామాల వల్ల మనం ముందుకు వెళ్లే పరిస్థితి. అలాంటి టెక్నాలజీ ఏఐ ఈ రోజు మనకు చూపిస్తుంది.

**ఏఐ ద్వారా మనం ఎదుర్కొంటున్న ఏ సమస్యకైనా పరిష్కారం దొరుకుతుంది**

ఏఐ ద్వారా మనం ఎదుర్కొంటున్న ఏ సమస్యకైనా పరిష్కారం దొరుకుతుంది. ఏఐ టెక్నాలజీ వినియోగించి ఎలాంటి మార్పు తీసుకురావచ్చో మనం ఒక్కసారి ఆలోచించాలి. చంద్రంపాలెం స్కూల్ లో విద్యార్థులు ఏఐ వినియోగించి నీటిని మొక్కలకు ఏవిధంగా అందించవచ్చో చూపించారు. సాంకేతిక పరిజ్ఞానం ఏవిధంగా మన జీవితాల్లో మార్పు తీసుకువస్తుందో వారు నాకు చెప్పడం జరిగింది. జీవితంలో అందరూ ఒక లక్ష్యం పెట్టుకోవాలి. అందుకోసం అహర్నిశలు కష్టపడాలి. కేంద్రంలో ప్రధాని మోదీ గారు, రాష్ట్రంలో చంద్రబాబు గారు అహర్నిశలు కష్టపడుతున్నారు కాబట్టే మనం ముందుకు వెళ్తున్నాం. దేశం సరైన దారిలో నడుస్తోంది. లక్ష్యాన్ని సాధించకపోతే బాధపడకూడదు. ఓటమి మనలో కసి పెంచాలి. అనుకున్నది సాధించేవరకు విడిచిపెట్టకూడదు.

**కఠినమైన పనులు చేయాలంటే నాకు చాలా ఇష్టం**

2019 ఎన్నికల్లో పోటీచేసి ఓటమి చవిచూశాను. ఓడిపోయిన రోజు నాలా బాధ, ఆవేదన కలిగింది. రెండో రోజు నుంచి నాలో కసి పెరిగింది. ఐదేళ్లు అక్కడే కష్టపడి 91వేల మెజార్టీతో ఆ సీటును నేను గెలుచుకున్నా. మనలో కసి చాలా అవసరం. విద్యాశాఖ వద్దని కూడా నాకు చాలామంది చెప్పారు. కఠినమైన పనులు చేయాలంటే నాకు చాలా ఇష్టం. విద్యాశాఖ తీసుకుని మార్పు తీసుకువస్తానని చెప్పా. నేను మంత్రి అయినప్పుడు విద్యాశాఖలో సరైన సమాచారం కూడా లేదు. ఎన్ని స్కూల్స్ ఉన్నాయో, ఏ టీచర్ ఏ స్కూల్ లో పాఠాలు చెబుతున్నారో, ఎంతమంది పిల్లలు ఏ స్కూల్ లో చదువుతున్నారు, ఎవరు చదువుతున్నారో కూడా తెలియదు. అక్కడ నుంచి మనం ప్రయాణం ప్రారంభించి ప్రభుత్వ విద్యలో అనేక సంస్కరణలు తీసుకువచ్చాం.

**ఉపాధ్యాయుల సహకారం వల్లే విద్యలో సంస్కరణలు తీసుకురాగలిగాం**

ఉపాధ్యాయుల సహకారం వల్లే సంస్కరణలు తీసుకురాగలిగాం. ఇకపై కేవలం లెర్నింగ్ అవుట్ కమ్స్ పైనే మనం శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది. మన పిల్లలే మన భవిష్యత్, మన ఆస్తి, సంపద. నాన్ డీటెయిల్ యాక్టివిటీస్ ను తగ్గించాలని ఇప్పటికే ఆదేశించాను. అసర్ నివేదిక గమనిస్తే.. దక్షిణ భారతదేశంలోనే లెర్నింగ్ అవుట్ కమ్స్ యావరేజ్ లో ఏపీ దిగువన ఉంది. మనం మార్పులు తీసుకురావాల్సిన అవసరం చాలా ఉంది. అందుకే ఉపాధ్యాయులపైన పనిభారతగ్గించి.. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత డీఎస్సీ నిర్వహించాం. సెప్టెంబర్ నాటికి వారందరూ విధుల్లోకి వస్తారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించాం. డిసెంబర్ లో రెండో పీటీఎం కూడా నిర్వహిస్తాం. పిల్లలకు ఇచ్చే పుస్తకాల్లో ఎక్కడా రాజకీయ నేతలు ఫోటోలు లేవు. పాఠశాల అనేది పవిత్రమైన ప్రాంగణం. పాఠశాలలు రాజకీయాలకు దూరంగా ఉండాలనేదే మా లక్ష్యం.

**మన సమస్యలు మనమే పరిష్కరించుకుందాం**

విద్యా వ్యవస్థలో ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రండి.. కలవండి.. మన సమస్యలు మనమే పరిష్కరించుకుందాం. మెరుగైన విద్యావ్యవస్థను రూపొందించుకుందాం. పిల్లలందరూ బాగా చదవాలి. ప్రపంచమే మీది. వేరే స్టోరీలు అవసరం లేదు. మోహన్ రెడ్డి గారే అనేక మందికి స్ఫూర్తి. అనుకున్నది సాధించే సత్తా మనందరిలో ఉంది. భవిష్యత్ లో సైంటిస్ట్ గా, ఒక డాక్టర్, ఐఏఎస్ అధికారిగా, ఐపీఎస్, కొంతమందైనా రాజకీయ నాయకులుగా ఎదగాలని కోరుకుంటున్నా. మిగతావారు మోహన్ రెడ్డి గారిలా ఆంత్రప్రెన్యూర్స్ లా మారి దేశానికి మెరుగైన సేవ చేయాలి. బాగా చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్నా. సమాజంలో ఏ మార్పు అయినా మీరు ఆశిస్తున్నారో ఆ మార్పు సాధించేందుకు అహర్నిశలు కష్టపడేందుకు రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్నాను.

పాఠశాల విద్య బలోపేతం కోసం అడ్వైజరీ కౌన్సిల్ కు మోహన్ రెడ్డి గారు ఛైర్మన్ గా ఉండాలని కోరుకున్నా తల్లిదండ్రులు గర్వపడే విధంగా విద్యార్థులు రాణించాలి. ఉపాధ్యాయులను మర్చిపోవద్దు. వారు క్రమశిక్షణ నేర్పించడం వల్లే నేను విద్యాశాఖ మంత్రిగా మీ ముందు ఉన్నా. ప్రభుత్వ విద్యా వ్యవస్థను ఏవిధంగా బలోపేతం చేయాలి, లెర్నింగ్ అవుట్ కమ్స్ ను ఎలా తీసుకురావాలనేది గురువు గారు మోహన్ రెడ్డి గారితో నేను చర్చించాను. మీరు అనుమతిస్తే పాఠశాల విద్య బలోపేతం కోసం అడ్వైజరీ కౌన్సిల్ ఏర్పాటుచేస్తే మోహన్ రెడ్డి గారు ఛైర్మన్ గా ఉండాలని కోరుకున్నా. ఉమ్మడి రాష్ట్రంలో, ముఖ్యంగా హైదరాబాద్ లో అనేక పాఠశాలలను సైయెంట్ కంపెనీ ద్వారా దత్తత తీసుకుని మెరుగైన ఫలితాలు రాబట్టారు. 60శాతం టాపర్లు ఆ పాఠశాలల నుంచి వస్తున్నారు. మీ నాయకత్వంలో పనిచేసేందుకు నేను సిద్ధంగా ఉన్నాం. మనం ఈ రోజు ప్రశాంతంగా ఉంటున్నామంటే దానికి సరిహద్దుల్లో కాపలా కాస్తున్న సైనికులే కారణం. మన రాష్ట్రానికి చెందిన మురళీ నాయక్ వీరమరణం పొందారు. దేశం మొత్తం మురళీ నాయక్ వెంట ఉంది. సైనికులు ఎక్కడ కనిపించినా వారికి సెల్యూట్ చేయాలి. జై హింద్..వందే మాతరం అంటూ నినదించారు. అనంతరం విద్యార్థులు మధ్య సెల్ఫీలు దిగారు.





**రోబోటిక్స్ రోజుల్లో ఏఐ వినియోగం పెరుగుతుంది**

అంతకుముందు సైయెంట్ లిమిటెడ్ ఫౌండర్ ఛైర్మన్, బోర్డు మెంబర్ బీవీఆర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్ లో ఏఐ వినియోగం పెరుగుతుంది. విద్యార్థులకు ఇప్పటి నుంచే నేర్పిస్తే భవిష్యత్ లో బాగా రాణిస్తారు. అందుకే ఏఐ ల్యాబ్స్ ను పాఠశాలల్లో ఏర్పాటుచేస్తున్నాం. ఈ రోజు చాలా సంతోషంగా ఉంది. మంత్రి నారా లోకేష్ తో సమయం పంచుకునే అవకాశం లభించింది. చంద్రబాబునాయుడు గారి కుటుంబంతో నాకు 25 ఏళ్ల నుంచి అనుబంధం ఉంది. లోకేష్ ఎంత చక్కగా పెరిగారో అనే ఆనందం ఉన్నదన్నారు.

అంతకుముందు విశాఖ చంద్రంపాలెం జడ్పీ హైస్కూల్ లో సైయెంట్ ఏఐ ల్యాబ్స్ ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి : అంతకుముందు విశాఖ చంద్రంపాలెం జడ్పీ హైస్కూల్ లో సైయెంట్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటుచేసిన ఏఐ, స్టెమ్, రోబోటిక్స్ ల్యాబ్స్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ఏఐ, స్టెమ్, రోబోటిక్స్ టూల్స్ తో విద్యార్థులు రూపొందించిన పలు ప్రాజెక్టులను మంత్రి ఆసక్తిగా పరిశీలించారు. విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏఐ రోబోటిక్స్, స్మార్ట్ రోబో, లింకర్ ఆర్మ్స్, బేసిక్ బ్రెడ్ బోర్డ్ కిట్, ఏఐ ఎక్స్ ప్లోరర్ కిట్ లను పరిశీలించారు. వీటితో పాటు ప్రాజెక్ట్ కిట్, మెకట్రాన్ కార్, స్మార్ట్ ఫార్మింగ్, రోబోటిక్ ఆర్మ్, డిజిటల్ డైస్ ప్రాజెక్టులను ఆసక్తిగా పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులు అరుణశ్రీ, భాగ్యలక్ష్మిలు రూపొందించిన స్మార్ట్ ఫార్మింగ్ ప్రాజెక్టును పరిశీలించి సదరు విద్యార్థులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో సైయెంట్ లిమిటెడ్ ఫౌండర్ ఛైర్మన్, బోర్డు మెంబర్ బీవీఆర్ మోహన్ రెడ్డితో పాటు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, మంత్రులు డోలా బాలవీరాంజనేయస్వామి, కొండపల్లి శ్రీనివాసరావు, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్సీలు గాదె శ్రీనివాసులు నాయుడు, వేపాడ చిరంజీవిరావు, ఇతర ఎమ్మెల్యేలు గణబాబు, వెలగపూడి రామకృష్ణ బాబు తదితరులు పాల్గొన్నారు.



# విద్యావ్యవస్థను గాడిలో పెట్టిన నారా లోకేష్

- పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించాం
- ఏపీకి రూ. లక్ష కోట్లు పెట్టుబడులు వచ్చాయి
- విద్యార్థి మిత్ర పథకం ద్వారా నాణ్యమైన కిట్లు , ఉచిత పుస్తకాలు
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం గత 14 నెలల కాలంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతోందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగుతోందని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ అన్నారు. యువతకు ఇచ్చిన మాట ప్రకారం 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించామని తెలిపారు. శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్డీఏ కూటమి ఇచ్చిన ప్రధాన హామీలలో ఒకటైన ఉద్యోగ కల్పనను నెరవేర్చేందుకు ప్రభుత్వం రూ. లక్ష కోట్ల పెట్టుబడులు తీసుకురావడమే కాకుండా, మెగా డీఎస్సీకి శ్రీకారం చుట్టిందని అన్నారు. నారా లోకేష్ గారు చూపించిన చొరవతో మెగా డీఎస్సీని నిర్వహించి దాదాపు 16,347 పోస్టులను త్వరలో భర్తీ చేయనున్నామని తెలిపారు. ఈ పరీక్షలకు 3,36,307 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 92.9 శాతం మంది హాజరయ్యారన్నారు. గతంలో రెండు సార్లు ఎన్నికలు అనగా మోసపూరితమైన డీఎస్సీ ప్రకటన చేసి నిరుద్యోగ యువతను దగా చేసిన జగన్మోహన్ రెడ్డికి భిన్నంగా అధికారంలోకి రాగానే తమ హామీని నిలబెట్టుకున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యుఎస్, దివ్యాంగ అభ్యర్థులకు వయసు సంబంధించిన మినహాయింపులు ఇచ్చి నారా లోకేష్ గారు వారికి అండగా నిలబడ్డారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఎల్లప్పుడూ సమగ్ర శిక్ష సొసైటీ ఆధ్వర్యంలో కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 729 నాన్ టీచింగ్ స్టాఫ్ పోస్టులను భర్తీ చేసిందని, 90 మంది ఎస్టీ యువతను కొత్తగా ఉపాధ్యాయులుగా నియమించిందని, 700 కోయభాషలో టీచర్ పోస్టులను కూడా భర్తీ చేసిందని వివరించారు. చంద్రబాబు నాయుడు 14 ఏళ్ల ముఖ్యమంత్రి హయాంలో 13 డీఎస్సీలు నిర్వహించి 1,80,208 పోస్టులు భర్తీ చేశారని ఇప్పుడు విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల్లో అధిక భాగం ఆయన హయాంలో ఉద్యోగాలు పొందిన వారేనని గుర్తు చేశారు. యువత భాగస్వామం ఇష్టలేని జగన్మోహన్ రెడ్డి అనేక తప్పుడు ప్రచారాలు చేశారు. జగన్ రెడ్డి ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క ఉపాధ్యాయ పోస్టు కూడా భర్తీ చేయలేదని 'నాడు-నేడు' పేరుతో రంగులు వేసి తన బొమ్మలు పెట్టుకుని కోట్లు రూపాయలు తగలేశారన్నారు. పీఆర్సీ కోసం చలో విజయవాడ అని ఉపాధ్యాయులు వస్తే బీఆర్టీఎస్ రోడ్డులో పోలీసులు వెళ్లే తీరును లాఠీలతో కొట్టించారు, ఉపాధ్యాయుల ఐదీల్లో అనేక ఆంక్షలు విధించారు. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం నాణ్యమైన విద్యలో రాష్ట్రం 3వ స్థానం నుంచి 19వ స్థానానికి దిగజారిందని జగన్ ప్రభుత్వ విద్యా ప్రమాణాలని, ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో సమానంగా చూసుకునే ఉపాధ్యాయులను గత ప్రభుత్వంలో కత్తిపెట్టి మరుగుదొడ్లు కడిగించారని, మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టించారన్నారు. ఎంతమంది పిల్లలు ఉన్నా వారందరికీ తల్లికివందనం పథకం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే.

పేద విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. విద్యార్థి మిత్ర పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన కిట్లు, జూనియర్ కాలేజీ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, పదవ తరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ అందిస్తున్నామన్నారు. ఉపాధ్యాయులపై పని ఒత్తిడి తగ్గించిందని, అనేక యాప్ ల స్థానంలో ఒకే ఒక్క యాప్ ను తెచ్చామని, నారా లోకేష్ గారు విద్య వ్యవస్థను గాడిలో పెట్టి విద్యార్థులు, ఉపాధ్యాయులు జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని తెలిపారు.

# కోటంరెడ్డి హత్యకు ప్లాన్.. హోం మంత్రి ఫోన్



విశాఖపట్నం : టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని హత్య చేసేందుకు పథక రచనకు సంబంధించిన ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అప్రమత్తమైంది. ఈ క్రమంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత శుక్రవారం స్వయంగా ఫోన్ చేశారు. మీరు ధైర్యంగా ఉండాలంటూ ఆయనకు మంత్రి అనిత సూచించారు. ఈ ప్రభుత్వం మొత్తం మీకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే కోటంరెడ్డికి భరోసా కల్పించారు. విశాఖపట్నం బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వద్ద మీడియాతో హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడారు. ఎన్డీఏ ప్రభుత్వంలో తప్పుచేసిన వారిని వెంటనే శిక్షించడం జరుగుతుందని స్పష్టం చేశారు. బూతం అనేరా, మద్యం సేవించినా వెంటనే శిక్షించే స్థాయిలో ఈరోజు పోలీస్ వ్యవస్థ ఉందని తెలిపారు. ఈగల్ ద్వారా గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నామని చెప్పారు. మహిళల పట్ల విశాఖ సేఫెస్ట్ సిటీగా ఉండటం చాలా సంతోషంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు విశాఖ వస్తుంటే యువతకు ఉద్యోగాలు వస్తాయనే భరోసా ఉందని చెప్పారు. చంద్రబాబుని చూసి పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారని తెలిపారు. ఉద్యోగ కల్పనలో ఎన్డీఏ కూటమి నిబద్ధతతో ఉందని తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గంలో కూడా పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు రానున్నాయని ఆమె తెలిపారు.

**స్పందించిన నెల్లూరు ఎమ్మెల్యే సోమిరెడ్డి..**

వైసీపీ హయాంలో జరిగిన రౌడీషీటర్ల ఆగడాలు, కుట్రలు, కుతంత్రాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని సోమిరెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అప్పట్లో వైసీపీని వీడుతున్నారని ఏకంగా హత్య చేసేందుకు కుట్ర చేశారంటే రౌడీయిజం ఏ స్థాయికి చేరిందో అర్థమవుతోందన్నారు. వరుసగా వెలుగు చూస్తున్న ఘటనలు ప్రశాంతతకు మారు పేరైన నెల్లూరుకు మాయని మచ్చగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కరుడుగట్టిన ఈ క్రిమినల్స్ ను వెన్నులో వణుకు పుట్టేలా చర్యలు తీసుకోవాలని బాధ్యత పోలీసులపై ఉందని ఆయన స్పష్టం చేశారు. రౌడీ గ్యాంగులను కూకటి వేళ్లతో సహా పెకిలించాల్సిందేనన్నారు. శ్రీధర్ రెడ్డి హత్యకు కుట్ర జరిగిందన్న తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

**త్వరలోనే పూర్తి విషయాలు వెల్లడిస్తాం: జిల్లా ఎస్పీ**

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హత్య ప్లాన్ వీడియోలోని అంశం తమ దృష్టికి వచ్చిందని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు. దీనిపై విచారణ జరుపుతున్నామన్నారు. త్వరలోనే పూర్తి విషయాలు వెల్లడిస్తామని ఎస్పీ కృష్ణకాంత్ పేర్కొన్నారు.

# చంద్రబాబు విజనరీ లీడర్ షిప్ వల్లే రాష్ట్రానికి గ్లోబల్ పరిశ్రమల రాక!

- శంషాబాద్ మాదిరిగానే భోగాపురం ఎయిర్ పోర్టు అభివృద్ధి చెందుతుంది
- ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులకు సులభతరమైన విధానం
- ఒకసారి ఎంఓయుపై సంతకం చేశాక... ఆ పరిశ్రమ పూర్తి బాధ్యత మాదే
- ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరర్స్ సదస్సులో మంత్రి నారా లోకేష్

సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి : చంద్రబాబునాయుడు విజనరీ లీడర్ షిప్ వల్లే ఆర్సెలర్ మిట్టల్, గూగుల్ వంటి గ్లోబల్ కంపెనీలు రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. విభిన్నాల నుంచి పోటీతత్వం వరకు భారతదేశ ఏరో స్పేస్ తయారీ, ఎంఆర్ఓ (నిర్వహణ, మరమ్మత్తు మరియు కార్యకలాపాలు) రంగాలను వేగవంతం చేయడం అనే అంశంపై భారత విమానయాన మంత్రిత్వశాఖ, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ), సొసైటీ ఆఫ్ ఇండియన్ డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరర్స్ సంయుక్త ఆధ్వర్యంలో విశాఖ నోవా టెల్ హోటల్ లో జరిగిన సదస్సులో మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సదస్సులో పరిశ్రమ ప్రముఖులు, గ్లోబల్ ఒరిజినల్ ఎక్విప్ మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ (ఓఈఎంఎస్), ఎంఎస్ఎంఈలు, విద్యావేత్తలు, ఏరోస్పేస్, రక్షణరంగ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... చంద్రబాబు గారు శంషాబాద్ ఎయిర్ పోర్టు నిర్మాణాన్ని ప్రారంభించినప్పుడు 5వేల ఎకరాలు ఎందుకని కొందరు విమర్శించారు. ఈరోజు తెలంగాణ రాష్ట్ర జీఎస్ డిపిలో 11శాతం ఒక్క శంషాబాద్ ఎయిర్ పోర్టు వల్లే ఆ రాష్ట్రానికి సమకూరుతోంది. ఇప్పుడు అదే విజనరీ నేతృత్వంలో మనకు భోగాపురం ఎయిర్ పోర్టు రాబోతోంది. దీనిద్వారా ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయి. ప్రధాని మోదీజీ, ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నేతృత్వంలో ప్రస్తుతం ఏపీలో డబుల్ ఇంజన్ సర్కారు పనిచేస్తోంది. సుందరమైన విశాఖనగరంలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన ఎకో సిస్టమ్ అందుబాటులో ఉంది. విజన్ -2047 లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రతిఏటా 15శాతం వృద్ధిరేటు సాధించాల్సి ఉంది. స్వర్ణాంధ్ర విజన్ తో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధి కోసం అడుగులు వేస్తున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు మనకు ముఖ్యమైన అనుకూలతలు ఇక్కడ ఉన్నాయి. ఒకటి విజనరీ లీడర్ షిప్, రెండోది అనుభవజ్ఞులైన యువ నాయకత్వం, మూడవది స్పీడ్ రాష్ట్రం. చంద్రబాబుగారి విజన్, సమర్థ నాయకత్వంలో ఏపీ పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుతుంది. ఏపీ ఏరోస్పేస్, డిఫెన్స్ సలహాదారుగా సతీష్ రెడ్డి లాంటి ప్రముఖులు కీలకమైన సలహాలు అందిస్తుండగా, సాయికాంత్ వర్మ లాంటి యువ ఐఏఎస్ అధికారులు పెట్టుబడులను పర్యవేక్షిస్తున్నారు. భారతదేశ చరిత్రలో అత్యంత వేగవంతమైన రామాయపట్నం పోర్టు నిర్మాణం ద్వారా యువనాయకత్వం ఏపీలో ఉంది. ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభం కాబోతున్నాయి. ఆసియాలోనే అతిపెద్దదైన గూగుల్ డాటా సెంటర్ కు రాబోతోంది. పునరుత్పాదక ఇంధన రంగంలో వేగంగా అడుగులు వేస్తున్నాం. దేశంలోనే అతిపెద్ద హైబ్రిడ్ పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టును రెన్యూ సంస్థ రాయలసీమలో పనులు ప్రారంభించింది. మీరు ఆంధ్రప్రదేశ్ లో ఒప్పందం చేసుకున్నాక అది మీ ప్రాజెక్ట్ కాదు, పూర్తి బాధ్యత మాది. ఏపీలో పెట్టుబడులు పెట్టే ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ సంస్థలకు సులభతరమైన అనుమతుల కోసం విధానపరమైన మార్పులు తెస్తాం. ప్రధాని నరేంద్ర మోదీజీ వికసిత్ భారత్, చంద్రబాబుగారి విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తున్నాం. ప్రస్తుతం 180 బిలియన్ డాలర్లు ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వాటికి %ఏ%2.4 ట్రిలియన్లకు చేర్చడమే మా లక్ష్యం. ఆంధ్రప్రదేశ్ లో విమానయాన, రక్షణరంగాల్లో పెట్టుబడులకు ఇద్దరు నాయకులు (చంద్రబాబునాయుడు, రామ్మోహన్ నాయుడు) వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. ప్రపంచ ఓఈఎంలు, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్ లు, విద్యావేత్తలు మాతో కలిసి పనిచేయాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. ఏరోస్పేస్ భవిష్యత్ ఆంధ్రప్రదేశ్ నేలపై నిర్మితమవుతోంది, ఇక్కడ పెట్టుబడులు పెట్టి, కొత్త ఆవిష్కరణలు చేయాల్సిందిగా మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సిఐఐ ఏపీ చైర్ పర్సన్ గన్నమని మురళీకృష్ణ, ఏపీ ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డు సిఇఓ సాయికాంత్ వర్మ, ఏపీ ఏరోస్పేస్ %ం% డిఫెన్స్ సలహాదారు సతీష్ రెడ్డి, జీఎంఆర్ ఎయిర్ పోర్ట్స్ సిఇఓ కరణ్ బీర్ సింగ్ కల్రా, సిఐఐ డిప్యూటీ డైరెక్టర్ సోనాల్ జెయిన్, సయాంట్ ఫౌండర్ ఛైర్మన్ బివిఆర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ఏపీలో వర్షాల ప్రభావం పెరిగే అవకాశం

విశాఖపట్నం: వచ్చే నెల 2వ తేదీ తర్వాత ఏపీలో వర్షాల ప్రభావం పెరిగే అవకాశం ఉందని విశాఖ వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. సెప్టెంబర్ 2 తర్వాత బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని. దాని ప్రభావంతో ఉత్తర కోస్తాలో భారీ వర్షాలు కురుస్తాయని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం అధికారి జగన్నాథకుమార్. తెలంగాణలోని పలు జిల్లాల్లోనూ వర్షాలు కొనసాగుతాయని చెప్పారు. ఇక.. ఏపీ, తెలంగాణాలో వచ్చే 24గంటల్లో ఎలాంటి వాతావరణం ఉండబోతోంది?.. ఎక్కడెక్కడ వర్షాలు పడే అవకాశం ఉంది?.. అనే అంశాలపై విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం అధికారులు ఇంకేమంటున్నారో మరింత సమాచారం మా సీనియర్ కరస్పాండెంట్ భాజా అందిస్తారు.

**గోదావరికి కొనసాగుతున్న వరద ఉధృతి :** కాగా ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నదికి వరద వచ్చి చేరుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. వరద ప్రవాహ హెచ్చుతగ్గులను పర్యవేక్షిస్తూ కృష్ణ, గోదావరి పరివాహక జిల్లాల్లోని క్షేత్రస్థాయి అధికారులను అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. విపత్తుల నిర్వహణ సంస్థ నుంచి ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. వివాయక నిమజ్జనం సమయంలో నదీ, కాలువల వద్ద హెచ్చరిక సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. వరద నీటిలో ఈతకు వెళ్లడం, స్నానాలకు వెళ్లడం లాంటివి చేయరాదని సూచించారు. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 42.2 అడుగులు ఉందని పేర్కొన్నారు. ధవళేశ్వరం వద్ద 6 గంటలకు ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 7.58 లక్షల క్యూసెక్కులు ఉందని, రేపు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉన్నట్లు తెలిపారు. వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు. కృష్ణాలో వరద ప్రవాహం ప్రకాశం బ్యారేజ్ వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 3,08,838 క్యూసెక్కులు ఉందని తెలిపారు. కృష్ణ, గోదావరి, తుంగభద్ర నదీపరీవాహక లోతట్టు ప్రాంత గ్రామ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని చెప్పారు. శనివారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ తెలిపారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీ

- ఏపీ సచివాలయంలో 8 ఆర్వో ప్లాంట్లు
- 32 వాటర్ డిస్పెనింగ్ ప్లాంట్లు
- స్టీలు గ్లాస్ మంచినీరు రూ.3 లకే
- ఏపీ సచివాలయంలో ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించిన సిఎస్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వచ్చే ఏడాది జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన సచివాలయంలో ఈనెల 15వతేదీ నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేధించింది. ఈ ప్రక్రియలో భాగంగా ప్లాస్టిక్ తాగునీటి బాటిళ్ల స్థానే స్టెయిన్ లెస్ స్టీల్, గాజు సీసాలతో సురక్షిత తాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను శుక్రవారం 3వ భవనంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ప్రారంభించారు. ఐయితే నుండి వచ్చే సందర్శకులు కూడా సచివాలయంలోకి ప్లాస్టిక్ మంచినీటి బాటిళ్ళు,ఇతర ప్లాస్టిక్ వస్తువులు తీసుకురాకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి ఒక్కరికీ సురక్షిత తాగునీరు అందించేందుకు సిఆర్డిఏ ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయంలో ప్రత్యేకంగా 8 ఆర్వో(రివర్స్ ఆస్మాసిస్) ప్లాంట్లను ఏర్పాటు చేయడంతోపాటు 32 వాటర్ డిస్పెనింగ్ యూనిట్లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని సిఎస్ విజయానంద్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన ఏపి సచివాలయంలో ఈనెల 15 వతేదీ నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించినందున వారికి రావాల్సిన అంతటా దీనిని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆర్వో ప్లాంటులు లేదా వాటర్ డిస్పెన్సింగ్ యూనిట్ల నుండి ఉద్యోగులు వారికి పంపిణీ చేసిన స్టెయిన్ లెస్ స్టీల్ వాటర్ బాటిళ్లతో ఉచితంగా మంచినీరు తీసుకోవచ్చని సిఎస్ విజయానంద్ తెలిపారు. ఏపి సచివాలయం లోని ప్రతి భవనం,అసెంబ్లీ భవనంలోను ఒక్కొక్కటి గంటకు 1000 లీటర్ల మంచినీటిని అందించే విధంగా 8 ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 500 మిల్లీ లీటర్ల విక్రయ ప్రభుత్వ మంచినీటి ప్లాస్టిక్ బాటిల్ ఖరీదు 8 రూ.లు ఉండగా ఇక్కడ ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ల ద్వారా కేవలం బాటిల్ 3రూ.లకే అందించడం జరుగుతుంది . క్యాంటీన్ లో కూడా పూర్తిగా ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లను నిషేధించగా ఈఆర్వో ప్లాంట్ల ద్వారా 500 మిల్లీలీటర్ల బాటిల్ ను 3రూ.లకే క్యాంటీన్ కు సరఫరా చేయనున్నారు. కాగా ఈఆర్వో ప్లాంట్లలో గ్లాస్ బాటిలింగ్ ప్లాంట్ ఏడు ప్రామాణిక దశల ద్వారా నీటిని నింపే ప్రక్రియ సాగుతుంది. మొదటి దశలో బాటిల్ తనిఖీ ప్రక్రియలో భాగంగా ముందుగా బాటిల్స్ పగుళ్లు ,చిప్స్,మరకలు తదితరం లేకుండా తనిఖీచేసి దెబ్బతిన్న బాటిళ్ళు వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకుంటారు.తదుపరి రెండవ దశలో ఆటోమేటిక్ విధానంలో బాటిల్ కడుగుట(శుభ్రపర్చే ప్రక్రియ)జరుగుతుంది.అనగా లోపల మరియు బయటి భాగం సాధారణ నీటితో శుభ్రం చేయడం ,రోగకారకాలను నిర్మూలించడానికి లోపలి మరియు బయటి భాగం వేడి నీటితో శుభ్రం చేయడం జరుగుతుంది.తర్వాత 4వ దశలో నీటిని నింపే మాతదేసే ప్రక్రియ కూడా ఆటోమేటిక్ విధానంలో జరుగుతుంది.నీటిని నింపిన వెంటనే ట్యాంపర్-ప్రూఫ్ క్యాపింగ్ (సీల్ మూతలు వేయడం)వేయడం జరుగుతుంది.ప్రతి బాటిల్పై బ్యాచ్ కోడింగ్ మరియు తేదీ ముద్రణ వేయబడుతుంది.5వ దశలో సులభ నిర్వహణ మరియు నాణ్యత తనిఖీ కొరకు బాటిళ్లు సెట్లలో అమర్చడం జరుగుతుంది. 6వ దశలో క్వాలిటీ కంట్రోల్ (నాణ్యత తనిఖీ) జరుగుతుంది దీనిలో భాగంగా ప్రతి బ్యాచ్ నుండి నమూనా తీసుకొని దిచివాసన మరియు స్పష్టత తనిఖీ చేసి అన్నికాలటీ కంట్రోల్ ఫలితాలను నాణ్యత లాగ్లో రికార్డ్ చేయడం జరుగుతుంది.7వ దశలో సూర్య కాంతి నుండి దూరంగా నీడ ఉన్న సుభ్రమైన ప్రదేశంలో నిల్వ చేయబడి అవసరాలకు అనుగుణంగా ఈ బాటిళ్ళు పంపిణీ చేయబడతాయి. అనంతరం మొదటి మధ్య భవనం క్యాంటీన్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని దర్శించి స్వామి వారికి సిఎస్ విజయానంద్ ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఏయుడి ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్,జిఏడి ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా,స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి అనిల్ కుమార్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఎన్ డి ఏ విజయయాత్ర!

భారతీయ రాజకీయాల్లో, గత కొన్ని సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ (ఎన్ డి ఏ ) అనూహ్యమైన విజయాలను సాధిస్తోంది. ముఖ్యంగా మూడు ముఖ్య అసెంబ్లీ ఎన్నికలలోవిజయాలు సాధించిన తర్వాత, ఎన్ డి ఏ ఇప్పుడు మరో ప్రధాన లోక్ సభ ఎన్నికల్లో ప్రబలమైన ప్రదర్శన చూపే అవకాశంలో ఉంది. ఇటీవల ఇండియా టుడే %-% సి వోటర్ మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వే ప్రకారం, ఇప్పుడు ఎన్నికలు జరిగితే ఎన్ డి ఏ 324 సీట్లు గెలుస్తుందని కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా బ్లాక్ కేవలం 208 సీట్లు సాధించగలదని అంచనా ఉంది.ఈ సర్వే జూలై 1 నుండి ఆగస్ట్ 14, 2025 వరకు జరిగింది.ఈ సర్వేలో దేశంలోని అన్ని లోక్ సభ విభాగాల నుండి మొత్తం 54,788 మంది వ్యక్తులను పరిగణించారు. అదనంగా, సీవోటర్ యొక్క సాధారణ ట్రాకర్ డేటా నుండి 1,52,038 మంది ఇంటర్వ్యూలను కూడా విశ్లేషించారు.మొత్తం 2,06,826 మంది అభిప్రాయాలను పరిశీలించి ఈ 'మూడ్ ఆఫ్ ది నేషన్' నివేదిక సిద్ధం చేయబడింది. ఈ సర్వే ద్వారా దేశవ్యాప్తంగా ప్రజల రాజకీయ అభిరుచులు, పార్టీల మద్దతు, ఓటు వైపు ధోరణులు మరియు వచ్చే లోక్ సభ ఎన్నికల్లో సాధ్యమైన ఫలితాలను అంచనా వేయడం జరిగింది.

2024లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో, ప్రధాని మోడీ నాయకత్వంలో బిజెపి 240 సీట్లు గెలిచింది. ఇది 543 సీట్లలో మెజారిటీ పొందడానికి 32 సీట్లు తక్కువగా, బిజెపి స్వతంత్రంగా ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి సరిపడని సంఖ్యగా ఉంది.అయితే, ఎన్ డి ఏ భాగస్వామ్య పార్టీల సహకారంతో, మొత్తం 293 సీట్లు సాధించడం ద్వారా మోడీ మూడవసారి భారత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసారు. ఇది జవహర్‌లాల్ నెహ్రూ మరియు ఇందిరా గాంధీ సాధించిన రికార్డ్‌తో సమానం. ఈ విజయానికి, బిజెపి రాజకీయ వ్యూహాలు, మోడీ స్ఫూర్తి మరియు పార్టీల కూటమి సమన్వయం ప్రధాన కారణాలు.ఇండియా బ్లాక్ కూడా 234 సీట్లు సాధించి, ఎన్ డి ఏ విజయాన్ని సవాలు చేసింది, కానీ చివరికి ఎన్ డి ఏ అద్భుతమైన ఆధిపత్యాన్ని చూపించింది.

సర్వే ప్రకారం, ఇప్పుడు ఎన్నికలు జరిగితే బిజెపి 260 సీట్లు సాధించగలదని అంచనా ఉంది. ఇది స్వతంత్ర సరిహద్దుకు చేరుకోలేని స్థాయి, కానీ ఏ డి దే భాగస్వామ్య పార్టీల సహకారంతో మొత్తం 324 సీట్లు సాధించడం ఖాయంగా ఉంది.'మూడ్ ఆఫ్ ది నేషన్'సర్వేలో బిజెపి 281 సీట్లను సాధిస్తుందని అంచనా, ప్రజా మద్దతులో కొంత తేడా ఉన్నప్పటికీ, ఎన్ డి ఏ మొత్తం సంఖ్య ఇప్పటికీ బలంగా ఉంది. కాంగ్రెస్ 97 సీట్లు సాధించగలదని అంచనా, 2024లో గెలిచిన 99 సీట్లతో పోలిస్తే తేడా చాలా చిన్నది.ఎన్ డి ఏ కి ఓటు వాటా 46.7%కు పెరిగిందని సర్వే తెలిపింది. 2024లో ఇది 44% మాత్రమే. ఇండియా బ్లాక్ 40.9% ఓటు వాటా పొందే అవకాశంలో ఉంది. ఈ ఆధారంగా, ఎన్ డి ఏ కి ప్రజల మద్దతు పెరుగుతున్నది, మోడీ నాయకత్వం ప్రజలలో విశ్వాసాన్ని సృష్టిస్తోంది అని స్పష్టమవుతుంది.

ఎన్‌డీయే రాజకీయ విజయానికి కొన్ని ప్రధాన కారణాలు స్పష్టంగా ఉన్నాయి. ఇందులో ప్రధాని మోడీ వ్యక్తిత్వ ప్రభావం, ప్రజా అనుకూల రీతులు, పార్టీ వ్యూహాలు, మరియు సమయోచిత నిర్ణయాలు ముఖ్యంగా దోహదపడాయి.ప్రధాని మోడీ వ్యక్తిత్వం ప్రజల మదిలో అత్యంత ప్రభావవంతంగా ఉంది. ప్రజల సమస్యలను గౌరవంతో అర్థం చేసుకోవడం, సాధ్యమైన పరిష్కారాలను అమలు చేయడం, స్పష్టమైన, సులభంగా అర్థమయ్యే సందేశాలను ప్రజలకు అందించడం బీఇవన్నీ ప్రజలలో విశ్వాసాన్ని పెంచాయి.ప్రతి నిర్ణయం ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచి తీసుకోవడం వల్ల ప్రజలు మోడీ నాయకత్వాన్ని నమ్మి, ఎన్‌డీయే తరుపున ఓటు వేశారు. ఈ విశ్వాసం, నడూ విజయానికి ఒక ముఖ్య మూలాధారం.

ఎన్‌డీయే చేపట్టిన నూతన పథకాలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పట్టణాల్లోని సమస్యల పరిష్కారం, ప్రతి వర్గానికి లాభం కల్పించే సామాజిక సంక్షేమ కార్యక్రమాలు %-% ఇవన్నీ ప్రజల మద్దతును పొందడంలో కీలక పాత్ర పోషించాయి.విద్య, ఆరోగ్యం, ఉపాధి, మహిళల సాధికారత, రైతుల ఆర్థిక భద్రత బీ ఈ రంగాల్లో తీసుకున్న చర్యలు ప్రజలకు ప్రత్యక్ష ఉపయోగం కలిగించాయి. ప్రతి వర్గం నేరుగా లాభం పొందే విధంగా పథకాలను అమలు చేయడం ఎన్‌డీయే విజయానికి ప్రధాన కారణం.

ఎన్‌డీయే వ్యూహాలు సమయానికి సరిగ్గా అమలు చేయబడ్డాయి. స్థానిక పార్టీలు, భాగస్వామ్య పార్టీలతో సమన్వయం, ప్రజల సమస్యలకు దృష్టి పెట్టడం, ప్రతి ప్రాంతానికి అనుగుణంగా ప్రచారం చేయడం %-% ఇవన్నీ ప్రధాన వ్యూహాలు.ప్రజల సమస్యలను ముందుగా అంచనా వేసి, ఎన్నికల సమయంలో సులభమైన, స్పష్టమైన విధానాలతో ప్రచారం చేయడం, మోడీ నాయకత్వాన్ని ముందుకు తీసుకురావడం %-% ఇవన్నీ విజయానికి కీలకంగా పని చేశాయి.

తాజా సర్వే ప్రకారం, ఎన్‌డీయే సాధించిన విజయానికి ప్రధానంగా ఓటు వాటా, ప్రాంతీయ ప్రభావం, ప్రజల మద్దతు ముఖ్యంగా దోహదపడ్డాయి. ప్రతి ప్రాంతం, ప్రతి వర్గం, ప్రతి వయస్సు గల ప్రజల అభిప్రాయాలను సవివరంగా పరిశీలించడం ద్వారా ఈ ఫలితాలు వెలువడాయి.ఎన్‌డీయే ఓటు వాటా 46.7 శాతానికి పెరిగినట్లు సర్వే చూపిస్తుంది. ఇది 2024లో 44 శాతమే ఉండగా, ఇప్పుడు 2.7 శాతం పెరుగుదల సాధించింది. కాంగ్రెస్ నేతృత్వంలోని బ్లాక్ ఓటు వాటా 40.9 శాతానికి చేరవచ్చినట్లు అంచనా. ఈ తేడా ప్రజల విశ్వాసం ఎన్‌డీయే వైపు బలంగా ఉంటుందని చూపిస్తుంది. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలు, మధ్యతరగతి, రైతు వర్గం, యువత %-% అన్ని ప్రాంతాల ప్రజల మద్దతు ఎన్‌డీయే వైపు ఎక్కువగా ఉంది. ముఖ్యంగా, గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం చేపట్టిన పథకాలు, విద్య, ఆరోగ్యం, రోడ్డు మరియు ఉపాధి అవకాశాలు ప్రజలకు ప్రత్యక్ష లాభం ఇచ్చిన కారణంగా మద్దతు పెరిగింది.పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రజల జీవితానికి సంబంధించిన వాణిజ్య, రవాణా, నివాస, పునరుద్ధరణ కార్యక్రమాలు ప్రభావం చూపాయి. ఈ విధంగా అన్ని ప్రాంతాల ప్రజల మద్దతు సమగ్ర విజయానికి కారణమైంది.

ఎన్‌డీయే విజయయాత్ర కేవలం ఎన్నికల ఫలితాల్లోనే కాదు, సామాజిక, ఆర్థిక, రాజకీయ మరియు అంతర్జాతీయ రంగాల్లోనూ ప్రత్యక్షంగా కనిపిస్తోంది. ప్రజల జీవితాల్లో ప్రధాని మోడీ నాయకత్వంలో ఎన్‌డీయే ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, మహిళల సాధికారతకు, పేద వర్గాల శిక్షణకు, విద్యా మరియు ఆరోగ్య రంగాలకు ప్రత్యేక శ్రద్ధ చూపించింది.ప్రతి పథకం ప్రజల జీవితాలను ప్రత్యక్షంగా మెరుగుపరచడం వల్ల సామాజిక మద్దతు మరింత పెరిగింది. స్వచ్ఛతా, పునరుద్ధరణ, హౌసింగ్, ఉపాధి అవకాశాల వంటి కార్యక్రమాలు ప్రజల జీవితంలో విశేష ప్రభావాన్ని చూపాయి.

మోడీ నాయకత్వంలో దేశ ఆర్థిక వ్యవస్థ బలవంతమైంది. వ్యాపారం, పెట్టుబడులు, పరిశ్రమలు, చిన్న వ్యాపారాలు, గ్రామీణ ఉపాధి, కొత్త ఆర్థిక పథకాలు %-% ఇవన్నీ ప్రజలకు ప్రత్యక్ష లాభాన్ని అందించాయి.ప్రపంచంలో ఉన్న అనిశ్చిత పరిస్థితులు, యుద్ధాలు, అంతర్జాతీయ షరతులు ఉన్నా కూడా భారత్ ఆర్థిక వ్యవస్థలో నిలకడగా ఉన్నది. ఈ సమయంలో మోడీ ప్రభుత్వ ఆర్థిక వ్యూహాలు ప్రజలకు విశ్వాసం కల్పించాయి.ఎన్‌డీయే రాజకీయ వ్యూహాలు సమయానికి సరిగ్గా అమలు చేయబడ్డాయి. ప్రతి ప్రాంతంలో, ప్రతి వర్గంలో ప్రజల సమస్యలకు దృష్టి పెట్టడం, పార్టీ సమన్వయం, ప్రజల కోసం తీసుకున్న నిర్ణయాలు - ఇవన్నీ ఎన్నికల విజయానికి కారణమయ్యాయి. ప్రజల మద్దతు, ఓటు వాటా పెరుగుదల, ప్రతి వర్గంలో ప్రభావం బీఇవన్నీ మోడీ నాయకత్వంలో ప్రభుత్వ నమ్మకాన్ని మరియు సామర్థ్యాన్ని చూపిస్తాయి.

ప్రధాని మోడీ నాయకత్వంలో భారత్ అంతర్జాతీయ వేదికలో గుర్తింపు పొందింది. ఇతర దేశాలతో వ్యాపార, రక్షణ, సాంకేతిక రంగాల్లో ఒప్పందాలు, శ్రద్ధ, మైత్రి సంబంధాలు %-% ఇవన్నీ దేశ గౌరవాన్ని పెంచాయి.ప్రపంచ దేశాలు భారత్‌కి ముఖ్యమైన మిత్రంగా, వ్యూహాత్మక భాగస్వామిగా దృష్టి సారిస్తున్నాయి. రక్షణ, సాంకేతికత, ఆర్థిక రంగాల్లో మన దేశం వేగంగా ఎదుగుతోంది.

ప్రస్తుత ప్రపంచంలో అనిశ్చితులు, యుద్ధాలు, షరతులు ఉన్నా, మోడీ ప్రభుత్వం అత్యుత్తమ చర్యలు తీసుకుని దేశాన్ని ముందుకు నడిపింది. రక్షణ, సాంకేతికత, ఆర్థిక వ్యవస్థలో వేగవంతమైన అభివృద్ధి, ప్రజల జీవన స్థాయిని మెరుగుపర్చే పథకాలు బీఇవన్నీ దేశాన్ని శక్తివంతమైన, భవిష్యత్ కోసం సిద్ధమైన స్థాయికి తీసుకెళ్లాయి.

ప్రజలు మోడీ నాయకత్వంపై, ఎన్‌డీయే పాలనపై ఉన్న విశ్వాసం, ఈ సర్వే ఫలితాల్లో స్పష్టంగా కనిపిస్తుంది. దేశం ఇప్పుడు ప్రతి రంగంలో - రక్షణ, సాంకేతికత, ఆర్థిక, సామాజిక %-% ప్రగతిని సాధిస్తూ, అంతర్జాతీయ గౌరవాన్ని పొందుతూ ముందుకు సాగుతోంది.మార్పులు, ఆర్థిక వ్యవస్థ బలోపేతం, దేశ గౌరవం అంతర్జాతీయంగా పెరగడం - ఇవన్నీ ఈ విజయానికి సాక్ష్యాలు.ఈ సాక్ష్యాలను ప్రజలు గమనిస్తున్నారు,అర్థం చేసుకుంటున్నారు బీఅందుకే ఈ మద్దతు కొనసాగుతూ ఉంది.

## స్వరం మారుస్తున్న అమెరికా

■ ప్రపంచంలోనే అత్యధికంగా భారత్ పై 50% దిగుమతి సుంకం ■ అంతర్జాతీయ వాణిజ్య సమీకరణాలను కుదిపేసేలా ట్రంప్ నిర్ణయాలు ■ "అమెరికా ఎవరితోనైనా వ్యాపారం చేస్తే, అది అమెరికాకు లాభం కావాలన్న యోచన ■ అమెరికా ఫస్ట్ నినాదంతో గత ఎన్నికలలోగెలుపు ■ ట్రాజాగా బెసగుతున్న పరిస్థితులతో ఆయోమయంలో అమెరికా అధ్యక్షుడు


తేజస్వి
హైదరాబాద్


2025 ఆగస్టు 27 బీ ఈ తేదీ భారత%-%అమెరికా వాణిజ్య చరిత్రలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికింది. ప్రపంచంలోనే అత్యధికంగా పరిగణించబడే 50% దిగుమతి సుంకం (టారిఫ్)ను అమెరికా, భారత వస్తువులపై అమలు చేసింది. ఇది కేవలం ఆర్థిక చర్య మాత్రమే కాదు, రెండు ప్రజాస్వామ్య మహారాజ్యాల మధ్య ఉన్న బంధాన్ని సవాలు చేసే ఒక పరీక్ష కూడా. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలనలో తీసుకున్న ఈ నిర్ణయం, అంతర్జాతీయ వాణిజ్య సమీకరణాలను కుదిపేస్తూ, ద్వైపాక్షిక సంబంధాల భవిష్యత్తుపై అనేక ప్రశ్నలను లేవనెత్తింది. అయినా, ఈ ఉద్రిక్త పరిస్థితుల్లో కూడా అమెరికా మాట తీరులో కొంత సానుకూలత కనిపిస్తోంది. అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ మరియు వైట్ హౌస్ ఆర్థిక సలహాదారు కెవిన్ హాసెట్ ఇద్దరూ, "భారత్%-%అమెరికా సంబంధాలు కొంచెం క్లిష్టమైనవే కానీ, చివరికి మనం కలిసిపోతాం" అని నమ్మకం వ్యక్తం చేశారు. "%కాౌ త్రవ వఅఎ శీట్ త్రవ ఋఎ, షవ ఎఱశ్రీశ్రీ ఏశీఎవ్ శీస్త్రవేష్త్రవతీ%" అని బెసెంట్ చెప్పిన మాటలు, ఈ కఠిన నిర్ణయం మధ్య కూడా స్నేహానికి అవకాశం ఉందని సూచిస్తున్నాయి.

డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా వచ్చిన తర్వాత, అమెరికా వాణిజ్య విధానం పూర్తిగా మారింది. ఆయనకు ఒక స్పష్టమైన ఆలోచన ఉంది. "అమెరికా ఎవరితోనైనా వ్యాపారం చేస్తే, అది అమెరికాకు లాభం కావాలి, నష్టం కాకూడదు." ఈ ఆలోచనను ఆయన "%ూఎవతీఱషa ఫీఱతీర%" అనే నినాదంతో ముందుకు తీసుకెళ్లారు.ట్రంప్ దృష్టిలో, ఒక దేశం అమెరికాకు ఎక్కువ వస్తువులు అమ్మి, కానీ అమెరికా నుంచి తక్కువ వస్తువులు కొంటే, అమెరికాకు నష్టం జరుగుతుందని భావించారు. ఆ నష్టాన్ని తగ్గించడానికి, ఆయన ఆ దేశాలపై ఎక్కువ సుంకాలు (టారిఫ్‌లు) వేసారు. ఈ విధానం కేవలం భారత్‌పైనే కాదు ం చైనా, యూరోప్ దేశాలు, కెనడా, మెక్సికో వంటి అనేక దేశాలపైనా అమలయ్యింది.భారత్ విషయంలో కూడా, ట్రంప్ ప్రభుత్వం ఇదే విధానాన్ని పాటించింది. అమెరికా లెక్కల ప్రకారం, భారత్-అమెరికా వాణిజ్యంలో అమెరికాకు లోటు(ట్రేడ్ డెఫిసిట్ ) ఉంది. అంటే భారత్ అమెరికాకు ఎక్కువ వస్తువులు అమ్ముతుండగా, అమెరికా నుంచి తక్కువగా కొనుగోలు చేస్తోంది. అలాగే, భారత్ రక్షణ, ఔషధాలు, ఐటీ సేవల రంగాల్లో అమెరికా మార్కెట్‌ను బాగా ఉపయోగించుకుంటోంది. కానీ అమెరికా కంపెనీలకు భారత్‌లో వ్యాపారం చేయడం అంత సులభం కాదని అమెరికా భావించింది.అందుకే ట్రంప్ పాలనలో భారత వస్తువులపై టారిఫ్‌లు పెంచడం మొదలైంది. అయితే ట్రంప్ శైలిలో ఒక ప్రత్యేకత ఉంది ం మొదట కఠిన నిర్ణయం తీసుకుని, తర్వాత చర్చల ద్వారా ఒక ఒప్పందం కుదుర్చుకోవడం. టారిఫ్‌లతో ఒత్తిడి పెంచి, తర్వాత సర్దుబాటు చేసుకోవడం ఆయన తరచూ ఉపయోగించే పద్ధతి.ప్రస్తుతం భారత్‌పై అమలు చేసిన 50% టారిఫ్ కూడా అదే వ్యూహంలో భాగంగా కనిపిస్తోంది. అమెరికా, భారత్‌ను చర్చల బల్లపైకి రప్పించడానికి ఇది ఒక బలమైన ప్రయత్నం.

అమెరికా ఖజానా కార్యదర్శి స్కాట్ బెసెంట్ వ్యాఖ్యలు ఈ 50% టారిఫ్ వివాదంలో ప్రత్యేక ప్రాధాన్యం కలిగి ఉన్నాయి. ఒకవైపు ఆయన టారిఫ్ నిర్ణయాన్ని సమర్థిస్తూ, అమెరికా ప్రయోజనాలను కాపాడుకోవాలనే ఉద్దేశాన్ని చూపించారు. మరోవైపు, భారత్‌తో ఉన్న సంబంధం దీర్ఘకాలంలో దెబ్బతినకూడదనే జాగ్రత్త కూడా ఆయన మాటల్లో కనిపించింది.

బెసెంట్ స్పష్టంగా చెప్పారు ం భారత్-అమెరికా సంబంధాలు "చాలా క్లిష్టమైనవి" అని. ఇక్కడ ఆయన అర్థం ఏమిటంటే, రెండు దేశాల మధ్య స్నేహం ఉన్నప్పటికీ, వాణిజ్యం, రక్షణ, జియోపాలిటిక్స్ వంటి అంశాల్లో కొన్ని విభేదాలు సహజమని. అయితే ఆయన వెంటనే చేర్చిన మాట, "At the end of the day, we will come together, అంటే చివరికి మనం కలిసిపోతామని బీ ఈ వివాదం తాత్కాలికమని, దీర్ఘకాల సంబంధం మాత్రం బలంగా ఉంటుందని సూచించింది.బెసెంట్ మరో ముఖ్యమైన విషయం ప్రస్తావించారు ం ప్రెసిడెంట్ ట్రంప్ మరియు ప్రధాని మోడీ మధ్య ఉన్న వ్యక్తిగత అనుబంధం. ఆయన మాటల్లో, ఇద్దరి మధ్య మంచి స్నేహం ఉందని, అది ఈ ఉద్రిక్త పరిస్థితిని సర్దుబాటు చేయడంలో సహాయపడుతుం దని భావించారు. రాజకీయాల్లో వ్యక్తిగత సంబంధాలు ఎప్పుడూ కీలక పాత్ర పోషిస్తాయి, ముఖ్యంగా వాణిజ్య చర్చల్లో.రష్యా చమురు కొనుగోలు అంశంపైన కూడా బెసెంట్ స్పందించారు. ఆయన అభిప్రాయం ప్రకారం, ఈ సమస్య కేవలం చమురు గురించే కాకుండా, అమెరికాకు భారత్‌తో ఉన్న మొత్తం వాణిజ్య లోటు గురించే ఎక్కువ. అయినప్పటికీ, ఆయన భారత్ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం అని గుర్తు చేస్తూ, అమెరికా%-%భారత్ కలిసి పనిచేయాల్సిన అవసరాన్ని మళ్లీ నొక్కి చెప్పారు.ఆయన మాటల్లో మరో ఆసక్తికరమైన అంశం బీ భారత రూపాయి గ్లోబల్ కరెన్సీ అవుతుందా అన్న ప్రశ్నపై ఇచ్చిన సమాధానం. ప్రస్తుతం రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే తక్కువగా ఉండటం అమెరికాకు ఆందోళన కలిగించదని, అందువల్ల ఈ విషయంలో అమెరికా పెద్ద సమస్యగా చూడడం లేదని చెప్పారు.

స్కాట్ బెసెంట్ వ్యాఖ్యలు మొత్తంగా చూస్తే, ఆయన అమెరికా ప్రయోజనాలను రక్షించాలనుకుంటూనే, భారత్‌తో ఉన్న మైత్రి సంబంధాన్ని కాపాడాలని కోరుకుంటున్నారనేది స్పష్టమవుతుంది. ఇది చూపిస్తున్నది ఏమిటంటే బీ ఈ 50% టారిఫ్ నిర్ణయం కఠినమైనదైనా, దాని వెనుక ద్వైపాక్షిక సంబంధాలను పూర్తిగా దెబ్బతీయాలనే ఉద్దేశం లేదు.వైట్ హౌస్ ఆర్థిక సలహాదారు కెవిన్





హాసెట్ చేసిన వ్యాఖ్యలు భారత - అమెరికా వాణిజ్య వివాదంలో ఒక ముఖ్యమైన కోణాన్ని చూపిస్తున్నాయి. ఆయన మాటల్లో, ఈ సమస్య కేవలం సుంకం మాత్రమే కాకుండా, భారత్ వాణిజ్య చర్చల్లో కొంచెం కఠినంగా వ్యవహరిస్తున్న కారణంగా ఏర్పడిందని సూచించారు. ఆయన ఉపయోగించిన పదం "అక్రియాత్మకత" అంటే చర్చల్లో సడలింపు చూపకపోవడం, కొన్ని సమస్యలపై సులభంగా అంగీకరించకపోవడం.హాసెట్ స్పష్టంగా చెప్పారు ం భారత్ -% అమెరికా సంబంధాలు సంక్లిష్టమైనవి అయినా, అవి పూర్తిగా దెబ్బ తినవు. అంటే, 50 శాతం సుంకం అమలు చేసినప్పటికీ, రెండు దేశాల మధ్య మైత్రి, వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతూనే ఉంటుందని ఆయన సూచించారు. హాసెట్ వ్యాఖ్యలు మరో ముఖ్యమైన విషయం చూపిస్తున్నాయి, అమెరికా భారత్‌ను వ్యూహాత్మకంగా ఒక ముఖ్య భాగస్వామిగా చూస్తోంది. చైనా పెరుగుతున్న ప్రభావాన్ని సమతుల్యం చేయడానికి, భారత్ పాత్ర చాలా ముఖ్యమని ఆయన అభిప్రాయం. అందుకే, సుంకం వంటి కఠిన నిర్ణయం తీసుకున్నా, భవిష్యత్తులో కలిసి పని చేయాలనే ఉద్దేశం ఉంది.మొత్తం మీద, కెవిన్ హాసెట్ వ్యాఖ్యలు స్పష్టంగా చెబుతున్నాయి ం ప్రస్తుతం ఉన్న సమస్య తాత్కాలికమే, దీర్ఘకాలంలో భారత్%-%అమెరికా సంబంధాలు బలంగా కొనసాగుతాయి. ఇది 50 శాతం సుంకం ఒక ఒత్తిడి పద్ధతిగా మాత్రమే భావించవచ్చు, దీని ద్వారా రెండు దేశాల మధ్య చర్చలు జరగడానికి అవకాశం ఏర్పడుతుంది.

అమెరికా 50 శాతం టారిఫ్ విధించిన వెంటనే, భారత ప్రభుత్వం స్పందించింది. విదేశాంగ సహాయ మంత్రి కిర్తివర్ధన్ సింగ్ ఈ నిర్ణయాన్ని "అన్యాయం"గా, "భారత్‌ను ప్రత్యేకంగా లక్ష్యంగా చేసారు"గా అభివర్ణించారు. ఆయన అభిప్రాయం ప్రకారం, రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న ఇతర దేశాలను చూసినప్పుడు, భారత్‌పై ప్రత్యేకంగా ఈ విధంగా ఒత్తిడి చూపించడం సమంజసం కాదు.కిర్తివర్ధన్ సింగ్ మరో ముఖ్యమైన విషయం చెప్పారు బీ భారత ఆర్థిక వ్యవస్థ ఈ రకమైన సవాళ్లను ఎదుర్కోవడానికి బలంగా ఉంది. దేశంలో 140 కోట్ల ప్రజల శక్తి, ఉత్పత్తి రంగంలో పెరుగుతున్న సామర్థ్యం, ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తున్న వ్యాపార సంబంధాలు ం ఇవన్నీ భారత్‌ను స్థిరంగా నిలబడేలా చేస్తాయని ఆయన చెప్పారు. అంతేకాదు, దేశ ప్రజల ఇంధన అవసరాలను తీర్చడానికి, ఎక్కడ మంచి ధర దొరుకుతుందో అక్కడి నుంచి చమురు కొనుగోలు చేస్తామని ఆయన స్పష్టంగా చెప్పారు.

విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా ఈ అంశంపై స్పందించారు. ఆయన అభిప్రాయం ప్రకారం, భారత్ ఒక స్వతంత్ర దేశం, తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడంలో దృఢంగా నిలబడుతుంది. అమెరికా భారత్ రష్యా చమురు కొనుగోళ్లను ఆపాలని అనుకుంటే, భారత్ తన పరిస్థితులను వివరించి, సరైన నిర్ణయం తీసుకుంటుంది.

ఈ వ్యాఖ్యలు ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తున్నాయి .ఆ సందేశం ఏమిటంటే భారత్ ఎవరి ముందు తలవంచదనిబీ, తన ఆర్థిక, వ్యూహాత్మక ప్రయోజనాలను కాపాడడంలో ధైర్యంగా నిలబడుతుందని. ప్రపంచ శక్తుల ఎదురుగా కూడా, భారత్ తన స్వతంత్ర నిర్ణయాలను తీసుకోవడానికి సిద్ధంగా ఉంది.ఈ వాణిజ్య వివాదంలో ఒక ప్రధాన అంశం రష్యా చమురు కొనుగోళ్లు. భారత్, రష్యా నుంచి చమురు దిగుమతి చేయడం కొనసాగిస్తుంది. దీన్ని అమెరికా కొన్ని సందర్భాల్లో తీవ్రంగా తీసుకుంటోంది. కానీ, భారత్ అభిప్రాయానికి అనుగుణంగా, దేశానికి సరైన ధరలో ఇంధనాన్ని పొందడం అత్యంత ముఖ్యం.రష్యా చమురు కొనుగోలు కారణంగా, అమెరికా-భారత్ మధ్య కొంత వ్యతిరేక భావన ఏర్పడినట్లు స్పష్టమైంది. అయితే, భారతానికి ఇది ఒక వ్యూహాత్మక ఆర్థిక నిర్ణయం. భారత్, తన ఆర్థిక వృద్ధిని కొనసాగించడానికి, ప్రజల ఇంధన అవసరాలను తీర్చడానికి ఈ మార్గాన్ని అనుసరిస్తోంది. అంతేకాక, రష్యా చమురు కొనుగోళ్లు అంతర్జాతీయ రాజకీయాల్లో కూడా ప్రభావం చూపుతున్నాయి. అమెరికా, యూరోప్, ఇతర దేశాలు రష్యాకు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటున్నా, భారత్ తన స్వంత నిర్ణయాలను తీసుకుంటోంది. ఇది దేశానికి వ్యూహాత్మక స్వాతంత్ర్యం ఉండటాన్ని, అంతర్జాతీయ వేదికలో ధైర్యంగా నిలబడగల సామర్థ్యాన్ని చూపిస్తుంది.

అంతర్జాతీయ ప్రభావాల విషయంలో, రష్యా చమురు కొన్న కారణంగా, భారత్ అమెరికా, యూరోప్ వంటి దేశాలతో వ్యాపార సంబంధాలను సంతులనం చేయడం అవసరం. ఇది సవాళ్లను కలిగించవచ్చు, కానీ భారత ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండటంతో, దేశం ఈ సమస్యను ఎదుర్కొని, వ్యూహాత్మక దిశలో కొనసాగగలదు.మొత్తం మీద, రష్యా చమురు అంశం, వాణిజ్య వివాదంలో ఒక చిన్న కారణం మాత్రమే. దీర్ఘకాలంలో భారత్%-%అమెరికా సంబంధాలను దెబ్బతీయడం కాదు, కానీ చర్చలకు మరియు సమన్వయానికి ఒక అవకాశం కలిగిస్తుంది.

అమెరికా 50 శాతం టారిఫ్ విధించడం వల్ల, భారత్ ఆర్థిక వ్యవస్థకు కొంత మేర ప్రభావం పడుతుంది. కొన్ని వస్తువుల దిగుమతులు తగ్గవచ్చు, ఎగుమతులు కొంత దెబ్బతినవచ్చు. ముఖ్యంగా ఐటి, రసాయనాలు, ఔషధాలు వంటి రంగాల్లో కొంత ఒత్తిడి ఏర్పడుతుంది.అయితే, భారత్ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండడం వల్ల, ఈ సమస్య తాత్కాలికమే అని అనిపిస్తోంది. భారత్ ఎన్నో దేశాలకు వస్తువులు ఎగుమతిస్తోంది. అమెరికా మార్కెట్‌లో కొంత ప్రభావం ఉంటే కూడా, ఇతర దేశాల మార్కెట్ల ద్వారా వ్యాపారం కొనసాగించవచ్చు. భారత వ్యాపారులు, ఎగుమతిదారులు, ఎటువంటి భయపడకూడదు అని అధికారులు సూచించారు. దీని ద్వారా, వ్యాపారం నిలిచిపోవడం లేదా నష్టపోవడం కాకుండా, సులభంగా మార్గాలు కనుక్కోవచ్చని చెప్పారు.ఇక మనం గమనిం చాల్సిన ముఖ్యమైన విషయం ఏమిటంటే, 50 శాతం టారిఫ్ ఒక ఒత్తిడి పద్ధతిగా మాత్రమే ఉంది. దీర్ఘకాలిక సంబంధాలు మలినవు, భవిష్యత్తులో భారత్-అమెరికా చర్చల ద్వారా పరిష్కారం దొరుకుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ టారిఫ్ వల్ల కొన్ని తాత్కాలిక ఆర్థిక ప్రతికూలతలు ఉంటాయి, కానీ భారత్ ఆర్థిక బలం, వ్యూహాత్మక సంబంధాలు, మార్కెట్ విస్తరణ కారణంగా, దీన్ని సులభంగా ఎదుర్కోవచ్చు.

భారతదేశం ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిచినప్పటి నుంచి, ఆ అంతర్జాతీయ స్థాయిలో ఒక ప్రత్యేక గుర్తింపును పొందింది. ప్రజాస్వామ్యం మాత్రమే కాక, భారతీయ చట్ట, వ్యవస్థలు, స్వతంత్ర న్యాయ వ్యవస్థ, మీడియా స్వతంత్రత కూడా దేశాన్ని మరింత బలపరిచాయి. ప్రపంచ దేశాలు భారత్‌ను గౌరవిస్తున్న ప్రధాన కారణం ఇది. ఒక పెద్ద ప్రజాస్వామ్య దేశం ఉన్నప్పుడు, అంతర్జాతీయ దౌత్య సంబంధాలు, వ్యాపారం, వ్యూహాత్మక భాగస్వామ్యం అంత సులభంగా సాగుతాయి.భారత శక్తి కేవలం ప్రజాస్వామ్య పరిమితిలో కాదు. ఆర్థిక, సాంకేతిక, వైజ్ఞానిక, సైనిక రంగాల్లో భారత్ తన ప్రతిభను ప్రదర్శిస్తోంది. ఇది ఇతర దేశాలకు ఒక బలమైన సంకేతం ం భారత్‌ను సమానంగా చూడాలి, ఒప్పందాలు చర్చల ద్వారా మాత్రమే సాధ్యం.

అమెరికా వంటి దేశాలు కూడా, భారత ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ, వ్యూహాత్మకంగా భారత్‌ను భాగస్వామిగా పరిగణిస్తున్నాయి. 50 శాతం టారిఫ్ తాత్కాలిక ఒత్తిడి మాత్రమే, దీని వెనుక భారత్ యొక్క ప్రపంచ స్థాయి ప్రజాస్వామ్య స్థాయి మరియు ఆర్థిక, వ్యూహాత్మక శక్తిని గుర్తించడం ఉంది.భారత ఆర్థిక వ్యవస్థ, గత కొన్ని దశాబ్దాలలో తీవ్రమైన మార్పులకి లోనైంది. 1991లో ఆర్థిక సంస్కరణలు ప్రారంభమై, దేశం అంతర్జాతీయ వాణిజ్య, పెట్టుబడి వేదికలలో చురుకుగా చేరింది. భారత్ లోతైన ఉత్పత్తి రంగాలు, ఐటి సేవలు, ఔష ధ, రసాయన, పారిశ్రామిక రంగాలలో శక్తివంతమైన పోటీదారుగా ఎదిగింది.దేశంలో ఉన్న యువత శక్తి, కొత్త ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణం, వాణిజ్య మరియు పరిశ్రమలో పెరుగుతున్న పెట్టుబడులు ం ఇవన్నీ భారత ఆర్థిక వ్యవస్థను మరింత స్థిరంగా మరియు బలంగా ఉంచుతున్నాయి. 50 శాతం టారిఫ్ వంటి తాత్కాలిక సవాళ్లు వచ్చినా, భారత్ ఈ సమస్యలను ఎదుర్కొని, ఇతర మార్కెట్ల ద్వారా వ్యాపారం కొనసాగించగలదు. భారత ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండటం వల్ల, దేశం స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవడానికి, వ్యూహాత్మక దిశలో ముందుకు పోవడానికి సిద్ధంగా ఉంటుంది. ఈ బలమైన వ్యవస్థ, అంతర్జాతీయ వేదికలో భారత్‌కు మరింత గౌరవం, భరోసా కలిగిస్తుంది. అమెరికా అధికారుల వ్యాఖ్యలు మాత్రం భారత్ బెదరకుండా ఉండటం కొంత అమెరికాకి భయాన్ని కలిగిస్తుందన్న అంశాన్ని స్పష్టం చేస్తుంది. భవిష్యత్తులో ఈ సుంకాలు కూడా అమెరికా రద్దు చేయొచ్చు,భారత్ తో సత్సంబంధాల కోసం అది ముఖ్యం కనుక. ఏదేమైనప్పటికీ భారత్ తగ్గకుండా నిలబడటమే ఈ పరిణామానికి మూలం.

## ఆదాయపు పన్ను సంస్కరణలపై మధ్యతరగతి వర్గాల ఆశలు

■ సాధారణ వినియోగ వస్తువులపై జీఎస్టీ 5%కి తగ్గే అవకాశం ■ ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా ఆదాయపు పన్ను సంస్కరణలు ■ జీఎస్టీ సవరణలతో తగ్గనున్న మధ్యతరగతి ఆర్థిక భారం
■ ఇప్పటికే పెరిగిన పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ స్కీమ్స్‌లో పెట్టుబడులు
■ పీపీఎఫ్ పెట్టుబడి పరిమితిని నెంచాలని కోరుతున్న ఉద్యోగులు






అశోక్ గుంటుక
9908144099


భారత ఆర్థిక వ్యవస్థలో సరుకులు మరియు సేవల పన్ను (జీఎస్టీ) 2017లో పరిచయం చేయబడింది. ఇపుడు ప్రకటించిన కొత్త తరం జీఎస్టీ సవరణలు 2025 దీపావళి (అక్టోబర్) నాటికి అమలులోకి రానున్నాయి. ఈ సవరణలు రెండు ప్రధాన స్లాబ్‌ల విధానం (5% మరియు 18%)తో సరళమైన జీఎస్టీ నిర్మాణాన్ని తీసుకురానున్నా యి, అలాగే లగ్జరీ మరియు సిన్ గూడ్స్ (తంబాకు, మద్యం వంటివి)పై ప్రత్యేకంగా 40% స్లాబ్‌ను ప్రవేశపెట్టనున్నాయి.సాధారణ వినియోగ వస్తువులపై జీఎస్టీ 5%కి తగ్గించబడుతుంది, మరియు 99% అధిక పన్ను స్లాబ్ (28%)లోని వస్తువులు 18% స్లాబ్‌కు మార్చబడతాయి.ఈ సంస్కర ణలు మధ్యతరగతి వర్గం మరియు చిన్న వ్యాపారులకు ఆర్థిక భారాన్ని తగ్గిం చడం, వినియోగ శక్తిని పెంచడం మరియు ఆర్థిక వృద్ధిని ప్రోత్సహిం చడం లక్ష్యంగా రూపొందించబడ్డాయి. ఈ నేపథ్యంలో, మధ్యతరగతి వేతన జీవులు ఆదాయపు పన్ను సంస్కరణలను కూడా ఆశిస్తున్నారు, ఎందుకంటే ద్రవ్యో ల్బణం మరియు జీవన వ్యయం పెరుగుతున్న సమయంలో ఇవి వారి ఆర్థిక స్థిరత్వానికి కీలకం.

**1. జీఎస్టీ సవరణలతో తగ్గనున్న మధ్యతరగతి ఆర్థిక భారం:** కొత్తగా ప్రకటించిన జీఎస్టీ సవరణలు వినియోగ వస్తువుల ధరలను తగ్గించడం ద్వారా మధ్యతరగతి వర్గానికి ఆర్థిక ఉపశమనం కల్పిస్తాయి. ఉదాహరణకు, రోజువారీ అవసర వస్తువులైన ఆహార పదార్థాలు, గృహోపకరణాలు, మరియు సేవలపై జీఎస్టీ 5%కి తగ్గించబడుతుంది, ఇది కుటుంబ బడ్జెట్‌పై సానుకూల ప్రభావం చూపుతుంది. ఇపుడు మధ్యతరగతి వేతన జీవులు తమ ఆదాయంపై విధించే ఆదాయపు పన్ను భారాన్ని తగ్గించే సంస్కరణలను కూడా ఆశిస్తున్నారు. ఈ సంస్కరణలు వారి పొదుపు, జీవన వ్యయం, మరియు దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలను సాధించడంలో సహాయపడతాయి. ఆర్థిక నిపుణుల అంచనాల ప్రకారం, ఈ మార్పులు 0.6-0.7% జిడిపి పెంచవచ్చును.

**2. మధ్యతరగతి వేతన జీవుల ఆదాయపు పన్ను సంస్కరణలపై అంచనాలు: మధ్యతరగతి వేతన జీవులు, ఆదాయపు పన్ను సంస్కరణల ద్వారా పలు రాయితీలను ఆశిస్తున్నారు.** ప్రస్తుత కొత్త ఆదాయపు పన్ను విధానంలో (బడ్జెట్ 2025లో ప్రకటించినట్టు) రూ. 4 లక్షల వరకు పన్ను రహిత ఆదాయం ఉం ది, మరియు స్టాండర్డ్ డిడక్షన్ (రూ. 75,000)తో కలిపి రూ. 12.75 లక్షల వరకు ఎఫెక్టివ్ మినహాయింపు అందుబాటులో ఉంది (రిబేట్ ద్వారా రూ. 12 లక్షల వరకు జీరో పన్ను). అయితే, ద్రవ్యోల్బణం మరియు జీవన వ్యయం (సిటీ లివింగ్ కాస్ట్ ఇండెక్స్ ప్రకారం 2025లో 6-8% పెరుగుదల) పెరుగుతున్న నేపథ్యంలో, ఈ పరిమితి సరిపోదని మధ్యతరగతి భావిస్తోంది. ముఖ్యంగా మెట్రో నగరాల్లో నివసించే వారికి, ఎందుకంటే ఇక్కడ జీవన వ్యయం (హౌసింగ్, ట్రాన్స్‌పోర్ట్, ఎడ్యుకేషన్) చాలా ఎక్కువ. అందువల్ల పన్ను రహిత ఆదాయ పరిమితిని రూ. 5 లక్షలకు లేదా రూ. 6 లక్షలకు పెంచాలని వీరు కోరుకుంటున్నారు. ఇది మధ్యతరగతి వర్గానికి ఆర్థిక స్థోమతను పెంచుతుంది, ముఖ్యంగా మధ్యతరగతి వర్గం వినియోగశక్తి పెరిగి, ఆర్థికవృద్ధికి దోహదపడుతుంది. ఉదాహరణకు, రిటైల్ మరియు కన్స్యూమర్ గూడ్స్ రంగాల్లో డిమాండ్ పెరుగుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.

**3. సేవింగ్స్ బ్యాంకు వడ్డీలపై మినహాయింపు:**మధ్యతరగతి వేతన జీవులు ఎక్కువగా సేవింగ్స్ బ్యాంకు ఖాతాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, మరియు రికరింగ్ డిపాజిట్ల రూపంలో పొదుపు చేస్తారు. అయితే, ఈ ఖాతాల నుండి వచ్చే వడ్డీపై ఆదాయపు పన్ను విధించబడుతుంది. పాత రిజైమ్‌లో మాత్రమే సెక్షన్ 80%ూూ% కింద ప్రస్తుతం రూ. 10,000 వరకు మినహాయింపు ఉంది, కానీ ఇది 2013లో నిర్ణయించిన పరిమితి, ఇది ద్రవ్యోల్బణానికి అనుగుణంగా సర్దుబాటు కాలేదు. 2025లో బ్యాంకు వడ్డీ రేట్లు (సేవింగ్స్ ఖాతాలపై 3-4%, ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 6-7%) పరిగణనలోకి తీసుకుంటే, ఈ మినహాయింపు చాలా తక్కువగా ఉంది.

అందువల్ల, సెక్షన్ 80TTA కింద మినహాయింపు పరిమితి ని రూ. 50,000 లేదా రూ. 1,00,000కు పెంచాలని, సీనియర్ సిటిజన్స్ కోసం సెక్షన్ 80%ుదీ% కింద ఉన్న రూ. 50,000 పరిమితిని రూ. 1,50,000కు పెంచాలని వీరు కోరుకుంటున్నారు. తద్వారా మధ్యతరగతి వర్గం పొదుపు శక్తి పెరుగుతుంది. ముఖ్యంగా రిటైర్మెంట్ ప్లానింగ్ మరియు ఆర్థిక భద్రత కోసం ఇది అవసరం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదికల ప్రకారం, 2025లో గృహ పొదుపు రేటు 20% నుండి 22%కి పెరగవచ్చని అంచనా.

**4. చిన్న మొత్తాల పొదుపు పథకాలపై మినహాయింపు:** మధ్యతరగతి వర్గం ఎక్కువగా పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్), నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ (ఎన్ఎస్‌సీ), కిసాన్ వికాస్ పత్ర (కేవీపీ) మరియు పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ స్కీమ్స్ వంటి చిన్న మొత్తాల పొదుపు పథకాలలో పెట్టుబడి పెడుతుంది. పీపీఎఫ్ నుండి వచ్చే వడ్డీ పన్నురహితమైన ప్పటికీ, ఎన్ఎస్‌సీ మరియు కేవీపీ వంటి పథకాల నుండి వచ్చే వడ్డీ పూర్తిగా పన్ను పరిధిలోకి వస్తుంది. ఉదాహరణకు, ఎన్ఎస్‌సీపై 7.7% వడ్డీ రేటు (2025 రేటు) ఉన్నప్పటికీ, దానిపై విధించే పన్ను వల్ల నికర రాబడి తగ్గుతుంది.అందువల్ల, ఎన్ఎస్‌సీ, కేవీపీ మరియు పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ స్కీమ్స్ నుండి వచ్చే వడ్డీపై పూర్తి మినహాయింపు లేదా రూ. 50,000 వరకు మినహాయింపు అందించడాన్ని, పీపీఎఫ్ పెట్టుబడి పరిమితిని రూ. 1.5 లక్షల నుండి రూ. 3 లక్షలకు పెంచడాన్ని వీరు కోరుకుంటున్నారు.తద్వారా, దీర్ఘకాలిక పొదుపుకు ఇంకా ప్రోత్సాహం లభిస్తుంది. ఈ పొదుపు విద్య, గృహ కొనుగోలు, మరియు రిటైర్మెంట్ విషయంలో ఉపయోగపడుతుంది. 2025లో పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ స్కీమ్స్‌లో పెట్టుబడులు 15% పెరిగినట్లు కూడా నివేదికలు సూచిస్తున్నాయి.

**5. గృహ రుణాలపై మినహాయింపు:** పాత రిజైమ్‌లో మాత్రమే, గృహ రుణాలపై వడ్డీ చెల్లింపుల కోసం సెక్షన్ 24 కింద రూ. 2 లక్షల వరకు మినహాయింపు అందుబాటులో ఉంది. అయితే, మెట్రో నగరాల్లో గృహ ధరలు (సగటున రూ. 50 లక్షల నుండి రూ. 1 కోటి) మరియు రుణ వడ్డీ రేట్లు (8- 9%) పెరుగుతున్న నేపథ్యంలో, ఈ మినహాయింపు పరిమితి సరిపోదు.

అందువల్ల, గృహ రుణ వడ్డీ మినహాయింపు పరిమితిని రూ. 5 లక్షలకు పెంచడం, మరియు అసలు రుణ చెల్లింపుపై సెక్షన్ 80C కింద అదనపు మిన హా యింపు అందించడాన్ని వీరు కోరుకుంటున్నారు.తద్వారా, రియల్ ఎస్టేట్ రంగాన్ని బలోపేతం అవుతుంది. రియల్ ఎస్టేట్ అనలిస్టులు 2025లో గృహరుణ డిమాండ్ 10% పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.

**6. విద్య మరియు ఆరోగ్య ఖర్చులపై మినహాయింపు:** మధ్యతరగతి కుటుంబాలు తమ ఆదాయంలో గణనీయమైన భాగాన్ని పిల్లల విద్య మరియు ఆరోగ్య ఖర్చుల కోసం ఖర్చు చేస్తాయి. ప్రస్తుతం, సెక్షన్ 80%ణ% కింద ఆరోగ్య బీమా ప్రీమియంలపై రూ. 25,000 (సీనియర్ సిటిజన్స్‌కు రూ. 50,000) మినహాయింపు ఉంది, కానీ విద్యా ఖర్చులపై ప్రత్యేక మినహాయింపు లేదు.అందువల్ల, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీ మినహాయింపు ఇవ్వడం మరియు మరియు పిల్లల విద్యా ఖర్చులపై (స్కూల్ ఫీజు, ట్యూషన్ ఫీజు) రూ. 1 లక్ష వరకు మినహాయింపు అందించడాన్ని వీరు కోరుకుంటున్నారు. తద్వారా మధ్యతరగతి కుటుంబాల ఆర్థికభారం తగ్గుతుంది. విద్య మరియు ఆరోగ్య రంగాల్లో పెట్టుబడులు పెరుగుతాయి.

**7. సామాజిక భద్రతా పథకాలు:**

ఆదాయపు పన్ను చెల్లించే మధ్యతరగతి వర్గానికి ప్రభుత్వం నుండి సామాజిక భద్రతా పథకాలు లేదా ప్రత్యేక హక్కులు అంటూ ఏమీ లేవు. అనేక అభివృద్ధి చెందిన దేశాల్లో పన్ను చెల్లించే వారికి ఆరోగ్య బీమా, పెన్షన్, లేదా ఇతర సామాజిక సౌకర్యాలు అందించబడతాయి.అందువల్ల, పన్ను చెల్లించే వారికి ప్రభుత్వ ఆసుపత్రులు, విద్యా సంస్థలు, లేదా రవాణా సేవలలో ప్రాధాన్యత లేదా రాయితీలు అందించడం మరియు పన్ను చెల్లించే వారి కోసం ప్రత్యేక సామాజిక భద్రతా నిధి ఏర్పాటు చేయడం విషయమై వీరు కోరుకుంటున్నారు. ఏదేమైనా, జీఎస్టీ సవరణలు మధ్యతరగతి వర్గానికి వినియోగ ఖర్చులపై ఉపశమనం కల్పిస్తున్నప్పటికీ, ఆదాయపు పన్ను సంస్కరణలు వారి ఆర్థిక స్థిరత్వాన్ని మరియు జీవన నాణ్యతను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. పన్ను రహిత ఆదాయ పరిమితి పెంపు, సేవింగ్స్ బ్యాంకు వడ్డీలు మరియు చిన్న పొదుపు పథకాలపై మినహాయింపులు, గృహ రుణాలు, విద్య, మరియు ఆరోగ్య ఖర్చులపై రాయితీలు, మరియు సామాజిక భద్రతా పథకాలు మధ్యతరగతి వేతన జీవులకు ఆర్థిక భద్రతను అందిస్తాయి. ఈ సంస్కరణలు అమలైతే, మధ్యతరగతి వర్గం ఆర్థిక స్థోమత పెరిగి, దేశ ఆర్థిక వృద్ధికి దోహదపడుతుంది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com


SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## షుగర్ రష్: తీపి మీ దంతాలను ఎలా దెబ్బతీస్తుంది

### అధిక చక్కెర వినియోగం దంతాలను ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసుకోండి




డాక్టర్ సోనియా దత్తా, ఎండీఎస్, పీహెచ్‌డీ, పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ప్రొఫెసర్ ప్రకారం చక్కెర మన ఆహారంలో ఒక సాధారణ భాగం, కానీ అధిక వినియోగం మన నోటి ఆరోగ్యంపై హానికరమైన ప్రభావాలను చూపుతుంది. మన ఆహారం గురించి సమాచారంతో కూడిన ఎంపికలు చేసుకోవడానికి చక్కెర తీసుకోవడం మరియు దంత సమస్యల మధ్య సంబంధాన్ని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. దంతాలపై చక్కెర ప్రభావాన్ని తరచుగా తక్కువగా అంచనా వేస్తారు. దంతక్షయం మరియు ఇతర నోటి ఆరోగ్య సమస్యలకు చక్కెర ఎంతవరకు దోహదపడుతుందో చాలా మందికి తెలియదు. కానీ డాబర్ రెడ్ పేస్ట్ వంటి విశ్వసనీయ టూత్‌పేస్ట్ దాని హానికరమైన ప్రభావాల నుండి రక్షిస్తుంది. చక్కెర నోటి ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుంది: మనం చక్కెర కలిగిన ఆహారాలు లేదా పానీయాలను తినేటప్పుడు, మన నోటిలోని బ్యాక్టీరియా చక్కెరలను తింటుంది, దంతాల ఎనామెల్‌పై దాడి చేసే ఆమ్లాలను ఉత్పత్తి చేస్తుంది. ఈ పునరావృత ఆమ్ల దాడి దంతక్షయం మరియు కావిటీలకు దారితీస్తుంది. కొన్ని చక్కెర ఆహారాల జిగట వాటిని దంతాలకు అతుక్కుపోయేలా చేస్తుంది, యాసిడ్ దాడిని పొడిగిస్తుంది. చక్కెర కలిగిన ఆహారాలను తరచుగా తినడం అంటే మన దంతాలు నిరంతరం ఆమ్లానికి గురవుతాయి, దీనివల్ల నష్టం జరిగే ప్రమాదం పెరుగుతుంది. తినే చక్కెర రకం కూడా ఒక పాత్ర పోషిస్తుంది. జిగటగా, చక్కెరగా ఉండే ఆహారాలు దంతాలకు అంటుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది మరియు క్షయానికి దోహదం చేస్తాయి.

చక్కెర రక్షణ కోసం ఆయుర్వేద ప్రయోజనం: డాబర్ రెడ్ పేస్ట్ చక్కెర ప్రభావాల నుండి మీ దంతాలకు మద్దతు ఇచ్చే సహజ మార్గాన్ని అందిస్తుంది.పదార్థాలు ఉన్నాయి, ఇవి యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి.

## హైదరాబాద్‌లో జీ రైటర్స్ రూమ్ సెలక్షన్స్

### ఉత్సాహవంతుల కోసం జీ తెలుగు భారీ అవకాశం అందిస్తోంది




తెలుగు టెలివిజన్ ప్రేక్షకులకు మరింత నూతన కథల్ని అందించాలనే లక్ష్యంతో జీ తెలుగు "జీ రైటర్స్ రూమ్" కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. కథల రచనలో ఆసక్తి ఉన్న ఔత్సాహికుల్ని ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ శనివారం (ఆగస్టు 30, 2025) హైదరాబాద్లోని అమీర్‌పేట్, శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ వేదికగా నిర్వహించే సెలక్షన్ డ్రైవ్‌లో పాల్గొనేవారు రాత పరీక్షలో అనర్హతలను అధిగమిస్తే, జీ సంస్థ ప్రాజెక్టులపై పని చేసే అవకాశం పొందవచ్చు. ఇందులో ఎంపికయ్యే రచయితలు జీ యొక్క టీవీ, డిజిటల్, సినిమాప్లాట్‌ఫార్మ్‌ల కోసం కథలను తయారుచేయనున్నారు. ఇప్పటికే విజయవాడ, నెల్లూరు, విశాఖపట్నం వంటి నగరాల్లో ఈ సెలక్షన్లు విజయవంతంగా పూర్తయ్యాయి. zeewritersroom.com వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని హైదరాబాదు సెలక్షన్‌కు హాజరవవచ్చు. జీ సంస్థ ఆధ్వర్యంలో రచయితల సృజనాత్మకతకు ఇది గొప్ప వేదికగా నిలుస్తోంది.

## అమెజాన్ విస్తరణ: హైదరాబాద్‌లో కొత్త కేంద్రం ప్రారంభం

### పండుగ సీజన్‌కు ముందు అమెజాన్ భారీ విస్తరణ

amazon.in

పండుగ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, అమెజాన్ భారత్‌లో తన లాజిస్టిక్ నెట్‌వర్క్‌ను విస్తరిస్తోంది. తాజాగా హైదరాబాద్‌తో సహా 12 నగరాల్లో కొత్త ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లు, 6 నగరాల్లో సార్ట్ సెంటర్లను ప్రారంభించింది. ఇది మొత్తం 8.6 మిలియన్ క్యూబిక్ అడుగుల నిల్వ సామర్థ్యాన్ని పెంచుతుందనీ, 500 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో సార్ట్ సెంటర్లు నిర్మించబడినట్లుగా సంస్థ వెల్లడించింది. ఈ విస్తరణలో భాగంగా జూన్‌లోనే ప్రారంభించిన 5 ఎఫ్‌సిలు, 30ం లాస్ట్ మైల్ స్టేషన్‌లు ఇప్పటికే నెట్‌వర్క్‌లో చేర్చబడ్డాయి.ఈ విస్తరణ భారతదేశం మొత్తం మీద వేగవంతమైన, విశ్వసనీయమైన డెలివరీ సేవలను అందించడమే కాక, వేలాది కొత్త ఉద్యోగ అవకాశాలను కూడా అందించనుంది. రూ.2000 కోట్ల పెట్టుబడితో 2025లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, సాంకేతిక విస్తరణ, ఉద్యోగ భద్రతపై దృష్టి పెట్టనున్నట్లు అమెజాన్ ప్రకటించింది. ఇప్పటికే మహిళలు, దివ్యాంగుల నియామకంలో ప్రాధాన్యతనిచ్చిన అమెజాన్, ఈ సీజనల్ హైరింగ్ ద్వారా 150,000 కంటే ఎక్కువ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది.

## జీ తెలుగు లిల్ ఛాంప్స్ 30న ఘన ప్రారంభం

### చిన్నారుల గాత్ర మాధుర్యంతో సంగీత మహోత్సవం మొదలవుతోంది




జీ తెలుగు తన ఐకానిక్ మ్యూజికల్ రియాలిటీ షో స రే గ మ ప లి'ల్ ఛాంప్స్ యొక్క 17వ సీజన్‌ను ఆగస్టు 30వ తేదీ రాత్రి 9 గంటలకు ప్రతి శనివారం ప్రసారం చేయనుంది. ఉత్సాహభరితమైన సుధీర్ హోస్ట్ చేస్తున్న ఈ షోలో ఎస్.పి. శైలజ, అనిల్ రావిపూడి, అనంత్ శ్రీరామ్ మరియు నిహారిక కొణిదెల వంటి అద్భుతమైన న్యాయనిర్ణేతల బృందం పాల్గొంటుంది. వారు ప్రతిభావంతులైన యువ గాయకులకు మార్గదర్శకత్వం మరియు మార్గనిర్దేశం చేస్తారు. ఈ వేదిక ప్రాచ్యాన్ని భావోద్వేగంతో మిళితం చేయడం, హృదయాన్ని హత్తుకునే కథలు మరియు అద్భుతంగా కలిసించే ప్రదర్శనలతో తదుపరి తరం సంగీత తారలను హైలైట్ చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.ప్రీమియర్‌లో, అద్విక్, కృతి, నిత్యశ్రీ, అలియా ఫాతిమా, అధర్వ్ మరియు లక్ష్మీ చౌదరి వంటి పోటీదారులు శక్తివంతమైన ప్రదర్శనలు మరియు ప్రత్యేకమైన శైలులతో న్యాయనిర్ణేతలను ఆకర్షించారు. గాయని సమీరా భరద్వాజ్ మరియు ఆమె కుమార్తె ప్రత్యేక ప్రదర్శనలు చేసి విశేషంగా భావోద్వేగాన్ని జోడించారు. ప్రతిభ నిండిన మరియు పరిశ్రమ దిగ్గజాల మార్గదర్శకత్వంతో, ఈ సీజన్ మరపురాని సంగీత క్షణాలను మరియు తమ ముద్ర వేయడానికి సిద్ధంగా ఉన్న వర్ధమాన తారలను హామీ ఇస్తుంది.

## మారియట్ బోన్‌వాయ్–ఫ్లిప్‌కార్ట్ సభ్యుల లాయల్టీ కోసం యునైట్ చేయండి

### యునిఫైడ్ లాయల్టీ ఇంటిగ్రేషన్‌తో షాపింగ్ చేయండి, ప్రయాణించండి మరియు రివార్డులను సంపాదించండి



భారతదేశంలో ఇదే తొలిసారిగా, మారియట్ బోన్‌వాయ్ మరియు ఫ్లిప్‌కార్ట్ సూపర్‌కాయిన్స్ వ్యూహాత్మక లాయల్టీ భాగస్వామ్యాన్ని ప్రారంభించాయి, దీని ద్వారా సభ్యులు రెండు ప్లాట్‌ఫామ్‌లలో పాయింట్లను సంపాదించి రిడీమ్ చేసుకోవచ్చు. ఈ ఏకీకరణ వినియోగదారులకు ఫ్లిప్‌కార్ట్ సూపర్‌కాయిన్‌లను మారియట్ బోన్‌వాయ్ పాయింట్లుగా మార్చడానికి మరియు దీనికి విరుద్ధంగా, ఆన్‌లైన్ షాపింగ్ నుండి లగ్జరీ హోటల్ బసలకు రివార్డులను అన్‌లాక్ చేయడానికి అనుమతిస్తుంది. "మీ కార్ట్ మిమ్మల్ని స్థలాలకు తీసుకెళుతుంది" అనే థీమ్ కింద, ఈ భాగస్వామ్యం ఫ్లిప్‌కార్ట్ యొక్క భారీ రిటైల్ పర్యావరణ వ్యవస్థను మరియు మారియట్ బోన్‌వాయ్ యొక్క గ్లోబల్ ట్రావెల్ రివార్డ్ ప్రోగ్రామ్‌ను కలిపిస్తుంది, ఇది భారతీయ వినియోగదారులకు అసమానమైన విలువ మరియు సౌలభ్యాన్ని అందిస్తుంది.భాగాలను లింక్ చేసిన తర్వాత, సభ్యులు మారియట్ బోన్‌వాయ్ సభ్యుల ప్రోత్సాహకాలు, బోనస్ పాయింట్ అవకాశాలు మరియు సూట్ అప్‌గ్రేడ్‌లు మరియు మారియట్ బోన్‌వాయ్ మూమెంట్స్ వంటి ప్రీమియం అనుభవాలను ప్రాప్యతతో సహా ప్రత్యేక ప్రయోజనాలను ఆస్వాదించవచ్చు. రోజువారీ కొనుగోళ్లను ప్రయాణ అవకాశాలుగా మార్చడానికి, రోజువారీ జీవితంలో లాయల్టీని సమగ్రపరచడానికి ఈ కార్యక్రమం రూపొందించబడింది. 40ం భారతీయ నగరాల్లో 159 మారియట్ ప్రాపర్టీలు మరియు ప్రపంచ హోటళ్లకు విస్తరణ ప్రణాళికతో, ఈ సహకారం భారతీయుల షాపింగ్ మరియు ప్రయాణ రివార్డులను ఎలా అనుభవిస్తారో పునర్నిర్వచించటానికి హామీ ఇస్తుంది.

## సార్వభౌమ డిజిటల్ స్వాతంత్ర్యం కోసం హెచ్‌సిఎల్ సొల్యూషన్స్

### సురక్షిత మౌలిక సదుపాయాలకు బలమైన డేటా రక్షణ హామీ



డిజిటల్ స్వాతంత్ర్యం, డేటా గోప్యతపై పెరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో, హెచ్‌సిఎల్ సాఫ్ట్‌వేర్ ప్రభుత్వాలు మరియు నియంత్రిత రంగాల కోసం సార్వభౌమ సహకార పరిష్కారాలను అందించేందుకు నిబద్ధతను పునరుద్ఘాటించింది. డొమినో 14.5తో విడుదలైన కొత్త ఫీచర్లు, సురక్షిత ఇమెయిల్, చాట్, వీడియో, డాక్యుమెంట్లను జాతీయ పరిమితులలోనే ఉంచేందుకు మద్దతు ఇస్తాయి. ఇప్పటికే 400కి పైగా ప్రభుత్వ ఏజెన్సీలు హెచ్‌సిఎల్ డొమినోను నమ్మకంగా ఉపయోగిస్తున్నాయి.భారతదేశంలోని డిఫెన్స్, ఎనర్జీ, ప్రజా పరిపాలన వంటి కీలక రంగాలకు అనుగుణంగా రూపొందించబడిన ఈ ప్లాట్‌ఫామ్, ఎన్ ఐఎస్‌టి, సిఐఎస్‌ఐ-ఇన్, డిపిడిపి చట్టం, మెఘరాజ్ వంటి నిబంధనలను పాటిస్తుంది. హెచ్‌సిఎల్ డొమినో ఐక్యూ అనే సార్వభౌమ ఏఐ టెక్నాలజీతో, సంస్థలు క్లౌడ్ ఆధారిత మోడల్స్‌కి డేటా పంపకుండానే సురక్షితంగా ఆటోమేషన్‌కి ఉపకరిస్తాయి.

## ముంబయిలో గెలాక్సీ ఎంపవర్డ్‌తో సాంసంగ్ బోధనలో విప్లవం

### భవిష్యత్ విద్యకు ఉపాధ్యాయులకు ఉచిత టెక్నాలజీ శిక్షణ



సాంసంగ్ ఇండియా ప్రారంభించిన "గెలాక్సీ ఎంపవర్డ్" కార్యక్రమం ముంబయిలో నూతన అధ్యాయాన్ని ప్రారంభించింది. ఉపాధ్యాయులకు ఆధునిక టెక్నాలజీ, ఏఐ పరిజ్ఞానాన్ని అందించడమే దీని ముఖ్య ఉద్దేశ్యం. 250 స్కూల్ నుండి వచ్చిన 350కి పైగా ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చే ఈ కార్యక్రమం, నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ లక్ష్యాలకు అనుగుణంగా పాఠశాలలలో అభివృద్ధిలకు తోడ్పడుతోంది. ముఖ్యంగా శిక్షణ, సర్టిఫికేషన్, పీర్ నెట్‌వర్కింగ్ వంటి మూడు ప్రధాన స్తంభాలపై ఇది ఆధారపడుతోంది.ఈ కార్యక్రమం ఉపాధ్యాయులకు ఉచితంగా అందించబడుతూ, ప్రత్యేకమైన సాంసంగ్ ఫర్మ్, డిజిటల్‌పై డిస్కౌంట్లు, వారంటీ, ఇన్సూరెన్స్ వంటి ప్రయోజనాలను కలిపి అందిస్తోంది. యునెస్కో, సీబీఎస్‌ఈ, మహారాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమం ద్వారా 2025 నాటికి 20,000 ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలన్న లక్ష్యాన్ని సాంసంగ్ ముందుంచింది. ఏఐ ఆధారిత బోధన సామర్థ్యాలను పెంపొందించడం ద్వారా భారత విద్యా వ్యవస్థను గ్లోబల్‌గా ముందుకు తీసుకెళ్లేందుకు ఈ పథకం దోహదపడనుంది.

## మార్కెట్లకు మళ్లీ నష్టాలే.. 80వేల దిగువకు సెన్సెక్స్

### రూపాయి పతనంతో పాటు సూచీల్లో తీవ్ర ఒత్తిడి



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాల బాట కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలు, టారిఫ్ ఆందోళనలు సూచీల సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నాయి. శుక్రవారం నాటి ట్రేడింగ్‌లోనూ మార్కెట్లు అద్యంతం ఊగిసలాడి చివరకు నష్టాలను మూటగట్టుకున్నాయి. నేటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 80వేల మార్కును కోల్పోయింది. నిఫ్టీ 24,500 దిగువకు పడిపోయింది.

ఈ ఉదయం సెన్సెక్స్ ( 80,010 వద్ద లాభాలతో ప్రారంభమైంది. ఒక దశలో 80,300 మార్కును దాటి ట్రేడ్ అయ్యింది. అయితే, ఆ జోరు ఎంతోసేపు కొనసాగలేదు. దిగ్గజ రంగాల షేర్లలో అమ్మకాలు సూచీలు కుదిపేశాయి. దీంతో 79,741.76 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరకు 270.92 పాయింట్ల నష్టంతో 79,809.65 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ 74.05 పాయింట్లు తగ్గి 24,426.85 వద్ద స్థిరపడింది.నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, ఐటీసీ, భారత్ ఎలక్ట్రానిక్స్, ట్రెంట్, ఏషియన్ పెయింట్స్ షేర్లు రాణించాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, అపోలో హాస్పిటల్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు ఒత్తిడికి గురయ్యాయి.టారిఫ్ ఎఫెక్ట్‌తో రూపాయి విలువ దారుణంగా పతనమైంది. తొలిసారి 88 మార్క్ దాటింది. నేటి ట్రేడింగ్‌లో డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ ఏకంగా 61 పైసలు క్షీణించి 88.19 వద్ద ముగిసింది. ఈ ఏడాదిలో ఇప్పటికే రూపాయి విలువ 3శాతం పడిపోవడం గమనార్హం.

ఈ సంవత్సరం స్థానిక ఈక్విటీల నుండి నిరంతరం విదేశీ ఉపసంహరణల కారణంగా రూపాయి ఆసియాలో అత్యంత చెత్త పనితీరు కనబరిచిన కరెన్సీగా నిలిచింది. వస్త్రాలు, పాదరక్షలు, ఆభరణాలు వంటి ఎగుమతి-ఆధారిత పరిశ్రమలను లక్ష్యంగా చేసుకుని యూఎస్ సుంకాలను ప్రధానంగా పెంచారు. అయితే అమెరికా సుంకాలను తట్టుకొని నిలబడుతూ.. తమ రైతులు, వ్యాపారులను రక్షించుకుంటామని ఇప్పటికే ప్రధాని మోదీ ప్రకటించారు.కాగా, రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తుండటంతోనే భారత్‌పై భారీ సుంకాలు విధించినట్లు అమెరికా చెబుతోంది. రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేయడం ఆపితేనే సుంకాలు తొలగిస్తామని ఇప్పటికే ట్రంప్ భారత్‌ను హెచ్చరించారు. ట్రంప్ వార్నింగ్‌ను ఏ మాత్రం లెక్కచేయని ప్రధాని మోదీ, రష్యాతో వాణిజ్యం కొనసాగుతుందని ప్రకటించారు. మరి ఈ క్రమంలో రూపాయి విలువ రికార్డు స్థాయికి పడిపోయింది.

## 2025 ఉత్తమ సాంకేతిక గెజెట్లు బిటా అవార్డుల్లో నిలిచినవి

### వినియోగదారుల అభిప్రాయాలతో, నిపుణుల నిర్ణయంతో అవార్డులు ప్రకటింపు




2025 ఉత్తమ సాంకేతిక అవార్డులు (బెస్ట్ ఇన్ టెక్ అవార్డ్స్ – బిటా) న్యూఢిల్లీలో అధికారికంగా ప్రకటించబడ్డాయి. భారత మార్కెట్లో అత్యుత్తమ పనితీరు చూపిన వినియోగ గెజెట్లకు ఈ అవార్డులు లభించాయి. సమీక్షలు, రేటింగులు, నిపుణుల విశ్లేషణ, అమెజాన్ వినియోగదారుల ఓటింగ్ ఆధారంగా విజేతలను ఎంపిక చేశారు. వినియోగదారుల నమ్మకాన్ని సంపాదించిన బ్రాండ్లకు ఈ అవార్డులు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి.ఈ ఏడాది స్మార్ట్‌ఫోన్ ఆఫ్ ది ఇయర్గా శాంసంగ్ గెలాక్సీ ఎస్25 అల్ట్రా ఎంపికవగా, అత్యధిక శోధిత ఫోన్గా ఐఫోన్ 15 నిలిచింది. కెమెరా విభాగంలో గోప్రో, డీజేఐ, కానన్, ఫుజిఫిల్మ్, సోనీ వంటి బ్రాండ్లు పలు శ్రేణుల్లో అవార్డులు అందుకున్నాయి. వేరబుల్స్ విభాగాల్లో బోట్, నాయిస్, అమేజ్‌ఫిట్, గార్మిన్, సామ్‌సంగ్ వంటి బ్రాండ్లు విభిన్న ఫీచర్లతో గుర్తింపు పొందాయి.వ్యక్తిగత ఆడియో విభాగంలో టీడబ్ల్యూఎస్ శ్రేణిలో బోట్, వన్‌ప్లస్, నాయిస్, రియల్‌మీ, యాపిల్, సామ్‌సంగ్ వంటి బ్రాండ్లు విభిన్న విభాగాల్లో పురస్కారాలు గెలుచుకున్నాయి. టీవీ %ం% వినోద విభాగాల్లో సోనీ, షియోమీ, హైసెన్స్, వీవీ వంటి బ్రాండ్లు వాటి చిత్ర నాణ్యత, ధర మరియు వినియోగదారుల నమ్మకాన్ని ఆధారంగా విజేతలుగా నిలిచాయి.కంప్యూటింగ్ విభాగంలో డెల్, ఏసర్, హెచ్‌పీ, యాపిల్, షియోమీ బ్రాండ్లు విద్యార్థుల అవసరాల నుండి గేమింగ్ మరియు ప్రీమియం ల్యాప్‌టాప్‌ల వరకు విభిన్న విభాగాల్లో గెలిచాయి. ఈ అవార్డులు వినియోగదారులకు నమ్మకమైన ఎంపికలను సూచించే మార్గదర్శిగా ఉండటమే కాక, అత్యుత్తమ సాంకేతికతకు గౌరవ సూచికగా నిలిచాయి.

## రిలయన్స్‌తో జట్టు కట్టి భారత్‌లో మెటా ఏఐ విస్తరణ

### లామా ఆధారిత ఎంటర్‌ప్రైజ్ ఏఐ పరిష్కారాలకు కీలక భాగస్వామ్యం



సెప్టెంబర్ 29, 2025న మెటా సంస్థ మరియు రిలయన్స్ ఇండస్ట్రీస్ కలసి ఓ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. ఈ భాగస్వామ్యం ద్వారా లామా మోడల్స్ ఆధారంగా భారతీయ సంస్థల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఎంటర్‌ప్రైజ్ ఏఐ పరిష్కారాలు అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మార్కెటింగ్, ఐటీ, ఫైనాన్స్, కస్టమర్ సర్వీస్ వంటి విభాగాలలో ఉపయోగపడే పరిష్కారాలను ఇది అందించనుంది.రిలయన్స్ డిజిటల్ మౌలికసౌకర్యాలను ఉపయోగించి మెటా యొక్క ఓపెన్ సోర్స్ లామా మోడల్స్‌ను మిళితం చేయడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక పనితీరు కలిగిన మోడల్స్‌ను అభివృద్ధి చేయనున్నారు. జియో నెట్‌వర్క్ మరియు రిలయన్స్ డేటా సెంటర్లు ఈ మిషన్‌లో కీలక పాత్ర పోషించనున్నాయి. ఈ పరిష్కారాలను క్లౌడ్, ఆన్-ప్రెమైస్, లేదా స్వంత సౌకర్యాల్లో అమలు చేయడం ద్వారా సంస్థలు ఖర్చులను సమర్థంగా నిర్వహించగలవు.ఈ భాగస్వామ్యం కేవలం సాంకేతికతనే పరిమితం కాకుండా, భారతదేశంలోని చిన్న వ్యాపారాలు మరియు స్టార్టప్‌లకు సమాన అవకాశాలు కల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. మెటా యొక్క అభివృద్ధి చెందిన మోడల్స్ వాస్తవ ప్రపంచ అవసరాలకు అనుగుణంగా మార్పు, భారతదేశ ఆర్థికాభివృద్ధిలో కొత్త అధ్యాయాన్ని ఆవిష్కరించనుంది.

## సామ్సంగ్ మొబైల్ సీటీ పరిష్కారాలతో వైద్య రంగంలో విప్లవం

### ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత మొబైల్ సిటీలతో రోగులకు మేలు



భారతదేశంలో వైద్య రంగాన్ని రూపాంతరం చేయాలనే లక్ష్యంతో సామ్సంగ్ ఇండియా, న్యూరోలాజికాతో కలిసి అత్యాధునిక మొబైల్ సీటీ టెక్నాలజీలను ప్రారంభించింది. సీరీటామ్ ఎలైట్, ఓమ్ని టామ్ ఎలైట్, ఓమ్ని టామ్ ఎలైట్ పీసీడి, బాడీ టామ్ 32/64 వంటి మోడల్స్ ఈ పోర్ట్‌ఫోలియోలో ఉన్నాయి. వీటిల్లో చిన్న, పెద్ద ఆసుపత్రులు అన్ని స్థాయిలలోని రోగులకు తక్షణ చిత్రీకరణ సేవలను వారి పడక దగ్గరే అందించగలవు.ఈ పరిష్కారాల ప్రత్యేకత, వీటిని న్యూరో జరియు, ఆరోపేషన్ థియేటర్, ఎమర్జెన్సీ విభాగాలు, అంకాలజీ, పీడియాట్రిక్ జరియు వంటి విభాగాల్లో నేరుగా ఉపయోగించగలగడం. ఇది రోగుల భద్రతను మెరుగుపరచడమే కాకుండా, క్లినికల్ నిర్ణయాలను త్వరగా తీసుకోవటానికి సహాయపడుతుంది. ముఖ్యంగా ఓమ్ని టామ్ ఎలైట్ మోడల్, సర్జరీ సమయంలోనే స్కానింగ్‌కి వీలుగా ఉండి, తక్షణమే సమస్యలను గుర్తించి సర్జన్ తక్షణ చర్యలు తీసుకోవటానికి దోహదపడుతుంది.ఏఐ సహాయంతో ఈ మొబైల్ సిటీలు పటిష్ఠమైన ఇమేజ్ క్వాలిటీని అందించడంతో పాటు, అనుసంధాన పిఏసిఎస్ మరియు ఇ.ఎమ్.ఆర్ వ్యవస్థలతో సులభంగా సమాకలీకరణ చెందగలవు. దీని వలన తక్షణ సమయంలో ఖచ్చితమైన డయాగ్నోసిస్ ఇవ్వడం సాధ్యమవుతుంది. పైగా, దేశవ్యాప్తంగా డిజిటల్ హెల్త్ విప్లవంలోనూ ఇవి కీలకపాత్ర పోషించగలవు.ఇవి కేవలం సాధారణ సీటీ స్కానింగ్‌కి మాత్రమే కాకుండా, న్యూరోసర్జరీ, ఎమర్జెన్సీ మెడిసిన్, ఇంటర్వెన్షనల్ రేడియాలజీ, అంకాలజీ, పీడియాట్రిక్స్ వంటి విభాగాల్లో విస్తృతంగా ఉపయోగపడతాయి. చిన్న పిల్లల నుండి పెద్దల వరకు అనేక క్లినికల్ అవసరాలను ఈ సిస్టమ్స్ తీర్చగలవు, దీనివల్ల మెరుగైన చికిత్స ఫలితాలను అందించడం సాధ్యమవుతుంది.

## టైమ్ 100 ఏఐ జాబితాలో రవి కుమార్ గుర్తింపు

### కాగ్నిజెంట్ సీఈఓకి ఎయిర్ లీడర్‌గా అంతర్జాతీయ గౌరవం



కాగ్నిజెంట్ సీఈఓ రవి కుమార్ ఎస్ 2025 టైమ్ 100 ఏఐ జాబితాలో చోటు దక్కించుకున్నారు. ఈ గౌరవప్రదమైన గుర్తింపు ఆయన కంపెనీలో ఏఐ రంగంలో చూపిన దూరదృష్టి, నాయకత్వ నైపుణ్యాలకు నిదర్శనంగా నిలిచింది. ఈ జాబితా ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రభావవంతమైన ఏఐ నాయకులు, శాస్త్రవేత్తలు, ఆలోచకులు, పాలసీ మేకర్లను గుర్తిస్తుంది.2023లో కాగ్నిజెంట్ ఏఐ వేగవంతమైన అభివృద్ధికి %ఏ%1 బిలియన్ పెట్టుబడి ప్రకటించింది. అలాగే 'వైబ్ కోడింగ్' అనే గ్లోబల్ స్కిల్లింగ్ ప్రోగ్రామ్ ద్వారా ఇప్పటికే దాదాపు 10 లక్షల మందికి శిక్షణ అందించారు. ఐటీఎల్ నిర్వహించిన కార్యక్రమంలో అతిపెద్ద జనరేటివ్ ఏఐ హ్యాకథాన్‌కి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కూడా లభించింది, దీనిలో 53,000 మందికి పైగా ఉద్యోగులు పాల్గొన్నారు.రవి కుమార్ నేతృత్వంలో, కాగ్నిజెంట్ "బ్లూబోల్ట్" పేరుతో ఓ అంతర్గత ఆవిష్కరణ ఉద్యమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగులు ఇప్పటివరకు 5 లక్షలకు పైగా కొత్త ఆలోచనలు పంచుకున్నారు. ఇది సంస్థలో కొత్త ఏఐ వినియోగాలు అభివృద్ధి చేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తోంది.అంతర్జాతీయ స్థాయిలోనూ రవి కుమార్ కీలక పదవుల్లో కొనసాగుతున్నారు. ఆ అమెరికా చాంబర్ ఆఫ్ కామర్స్ బోర్డ్ సభ్యుడు, నాస్కామ్ యుఎస్ సిఇఓ ఫోరం చైర్మన్, వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో ఐటీ కమ్యూనికేషన్ విభాగ చైర్మన్‌గా ఏఐ వేదికలపై భారతదేశాన్ని గౌరవంగా ప్రతినిధిస్తున్నారు.

## మాక్స్ మెడికల్ స్కాలర్షిప్‌తో 100 ఎంబీబీఎస్ విద్యార్థులకు ఆశ

### ఆర్థికంగా బలహీన విద్యార్థులకు ఉచిత వైద్య విద్య మద్దతు



మాక్స్ హెల్త్‌కేర్ ఫౌండేషన్ వారి మాక్స్ మెడికల్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ మూడవ సంవత్సరం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం దేశంలోని ఆర్థికంగా బలహీనమైన వర్గాల ప్రతిభావంతులైన 100 మంది నీట్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు పూర్తిగా ఉచితంగా ఎంబీబీఎస్ విద్యను అందించేందుకు ఉద్దేశించబడింది. విద్యార్థులు ఢిల్లీ, ముంబై, లక్నో, నాగ్‌పూర్, బఠిండా, డెహ్రాడూన్, చండీగఢ్ ప్రభుత్వ వైద్య కళాశాలల్లో చేరినవారు అయి ఉండాలి.ఈ స్కాలర్షిప్ ద్వారా ట్యూషన్ ఫీజు, వసతి, ల్యాప్‌టాప్, పాఠ్యపుస్తకాలు, డిసెక్షన్ కిట్, స్టెతస్కోప్, బోర్డ్ సెట్స్‌తో పాటు నెలవారీ భత్యం కూడా అందించబడుతుంది. గత సంవత్సరాల్లో ఎంపికైన విద్యార్థుల విద్యను కొనసాగించేందుకు మద్దతు కొనసాగించబడుతుంది. ఇది వారి విద్యాభ్యాసం మొత్తాన్ని కవర్ చేసే విధంగా రూపొందించబడింది.స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తులు ఆగస్టు 30, 2025 నుంచి సెప్టెంబర్ 20, 2025 వరకు www.maxhealthcarefoundation.org వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి. ఎంపిక ప్రక్రియలో దరఖాస్తుల పరిశీలన, ఇంటర్వ్యూలు మరియు అవసరమైన పత్రాల ఆధారంగా 100 మంది విద్యార్థులు ఎంపిక చేయబడతారు. ఎంపిక తీర్పును మాక్స్ హెల్త్‌కేర్ ఫౌండేషన్ జ్యూరీ నిర్ణయిస్తుంది.మాక్స్ హెల్త్‌కేర్ ఫౌండేషన్ విద్య, వైద్యం, శిక్షణ రంగాలలో నిరంతర సేవలు అందిస్తోంది. సామాజిక బాధ్యత కార్యకలాపాల్లో విశిష్టమైన మాక్స్ మెడికల్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ భారతదేశంలో అత్యంత పెద్ద విద్యార్థి వ్యక్తిగత వైద్య విద్య స్కాలర్‌షిప్‌లలో ఒకటిగా గుర్తింపు పొందుతోంది.

## నీటి శుద్ధక యంత్రాలపై జీఎస్టీ తగ్గించాలని విజ్ఞప్తి

### ఆరోగ్య రక్షణకు శుద్ధ నీరు అవసరమని పరిశ్రమ అభిప్రాయం

INDIA WATER QUALITY ASSOCIATION

వాటర్ క్వాలిటీ ఇండియా అసోసియేషన్ (డబ్ల్యుక్యూఐఏ) కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు రాసిన పత్రంలో, నీటి శుద్ధక యంత్రాలు, ఫిల్టర్లు మరియు సంబంధిత సేవలపై జీఎస్టీని 18% నుండి 5%కి తగ్గించాలంటూ కోరింది. శుద్ధ నీరు అనేది విలాస వస్తువుగా కాకుండా ఆరోగ్యభద్రతకు అవసరమైన ప్రాథమిక హక్కుగా పరిగణించాలన్నది వారి వాదన. ప్రస్తుత జీఎస్టీ రేటుతో వాటి ధర సామాన్య కుటుంబాలకు అధికంగా ఉందని పేర్కొంది. సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు నివేదిక ప్రకారం దేశంలో ఫ్లోరైడ్, ఆర్సెనిక్, నైట్రేట్ మరియు ఇతర మాలిన్యాలతో నీటి కాలుష్యం తీవ్రంగా ఉందని, దాంతో నీటి ద్వారా వ్యాపించే రోగాలు పెరిగే ప్రమాదం ఉన్నదని వివరించింది. సుస్థిర అభివృద్ధి కోణంలో కూడా వాడబోతున్న ప్లాస్టిక్ బాటిళ్లను తగ్గించి, నీటి శుద్ధకాల పర్యావరణానికి మేలు చేస్తాయన్నది మరో ముఖ్య కారణంగా పేర్కొంది.సిఐఐ సహా పలు పరిశ్రమ సంఘాలు ప్రభుత్వ కార్యక్రమాలైన హర్ ఘర్ జల్, ఆయుష్మాన్ భారత్, స్వచ్ఛ భారత్‌కు అనుగుణంగా ఈ నిర్ణయం ఉండేదని తెలిపాయి. వచ్చే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశంపై చర్చించనున్నట్లు సమాచారం.

## జెబిఎల్ నూతన శ్రవణ ఉత్సవాలతో పండుగ సందడి

### పండుగ సీజన్‌లో శబ్దోత్సవాలతో అడుగుపెట్టిన జెబిఎల్




పండుగల సీజన్‌ను పురస్కరించుకుని జెబిఎల్ "సౌండ్ ఆఫ్ సెలెబ్రేషన్స్" అనే 360 డిగ్రీ మార్కెటింగ్ ప్రచారాన్ని ప్రారంభించింది. భారతదేశంలోని వివిధ ప్రాంతాల శబ్ద సంప్రదాయాలను ఆనందంగా చూపిస్తూ, ప్రముఖ కళాకారులతో కలిసి రూపొందించిన ఆడియో యాంథమ్‌ను విడుదల చేసింది. తాజా ఉత్పత్తుల్లో జెబిఎల్ పార్టీబాక్స్ ఎన్‌కోర్ 2, ఫ్లిప్ 7, ఛార్జ్ 6, మరియు హోమ్ థియేటర్ జెబిఎల్ బార్ 1300లాంటి శక్తివంతమైన స్పీకర్లను తీసుకొచ్చింది.మహారాష్ట్ర, కేరళలో 1,600కి పైగా దుకాణాల్లో స్థానిక బ్రాండింగ్, 76 అవుట్‌డోర్ బ్రాండ్ స్పేస్‌లు, మెట్రోలు మరియు విమానాశ్రయాల్లో ప్రకటనల ద్వారా జెబిఎల్ తన ఉనికిని విస్తరించింది. ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి విమానాశ్రయాల్లో జెబిఎల్ బ్రాండెడ్ ఛార్జింగ్ స్టేషన్లు, ఎలైట్ స్క్రీన్‌లు ఏర్పాటు చేయబడ్డాయి. ఈఎంఐ సదుపాయాలు, క్యాష్‌బ్యాక్ ఆఫర్లు, మరియు సులభ డెలివరీతో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ కస్టమర్లకు ప్రత్యేక తగ్గింపులు అందిస్తున్న జెబిఎల్, ఈ పండుగ సీజన్‌ను మరింత హర్షాతిరేకంగా మార్చేందుకు సిద్ధమైంది.

## స్ప్రైట్ కొత్త ప్రకటనలో మసాలాకు తడ్కా అద్ది

### తార్ఖ్, సునీల్ గ్రోవర్ మసాలా భోజనంలో హాస్య తడ్కా




స్ప్రైట్ కొత్త ప్రచారం "స్పైస్ కో దే స్ప్రైట్ కా తడ్కా" అనే థీమ్‌తో విడుదలైంది. భారతీయుల మసాలా ప్రేమను ఆధారంగా చేసుకుని, ఈ ప్రకటనలో మసాలా భోజనానికి స్ప్రైట్‌ను అనుసంధానం చేస్తూ, ప్రతి వంటకాన్ని మరింత రుచికరంగా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రకటనలో తార్ఖ్ మరియు హాస్యనటుడు సునీల్ గ్రోవర్ పాల్గొన్నారు, ఆయన వివిధ పాత్రల్లో మసాలా వంటకాలు పరిచయం చేస్తారు. ప్రతి ఘాటుగా ఉన్న వంటకం తర్వాత స్ప్రైట్ తడ్కా ఇచ్చే దృశ్యం వినోదాత్మకంగా ఆకట్టుకుంటుంది.కోకా-కోలా ఇండియా వైస్ ప్రెసిడెంట్ స్ప్రైట్‌ను ప్రజలకు నూతనంగా మసాలా-తాగునీటి కాంబినేషన్‌ను ప్రోత్సహించడం ద్వారా జెన్ జెడ్ ను ఆకట్టుకోవడమే ఉద్దేశమన్నారు. తార్ఖ్ స్ప్రైట్ ప్రతి ప్రచారంలో కొత్తదనం చూపిస్తుందని తెలిపారు. సునీల్ గ్రోవర్ ప్రకటన తీయడం ఎంతో సరదాగా జరిగిందని, మసాలా తినే అనుభవాన్ని స్పైసీగా మార్చిందని అన్నారు. స్ప్రైట్ ఈ ప్రచార భాగంగా చింగ్స్, మ్యాగ్గీ, బింగో, జోలోచిప్స్, వావ్ చైనా, టా యమ్మ్ వంటి బ్రాండ్లతో కూడిన ప్రమోషన్లు కూడా చేస్తోంది.

## దేశీయ డిమాండ్‌లో పునరుద్ధరణకు వాతావరణం సిద్ధం

### తక్కువ ద్రవ్యోల్బణం, పన్ను తగ్గింపులతో వినియోగ వృద్ధికి మార్గం

PL Capital
PRABHUDAS LILLADHER

పిఎల్ క్యాపిటల్ తాజా "ఇండియా స్ట్రాటజీ రిపోర్ట్" ప్రకారం, తక్కువ ద్రవ్యోల్బణం (సిపిఐ1.6%), ఆహార ధరల పతనం, సాధారణ వర్షాలు, మరియు ₹1,000 బిలియన్ పన్ను తగ్గింపులు ఆర్థిక సంవత్సరం 26లో వినియోగ వృద్ధికి బలమైన ఆధారాలుగా నిలుస్తున్నాయి. ఆర్‌బిఐ ఇటీవల చేసిన 100 బేసిస్ పాయింట్ల వడ్డీ రేటు తగ్గింపుల ప్రభావంతో గృహ, ఆటోమొబైల్, వ్యక్తిగత రుణాల డిమాండ్ పెరుగుతుందని అంచనా. జీఎస్టీ 2.0 ద్వారా వస్తువులపై పన్ను తగ్గింపులు కూడా వినియోగాన్ని మరింత ఉత్సాహపరచనున్నాయి. పిఎల్ క్యాపిటల్ నిఫ్టీ సూచిక 12 నెలల్లో 27,609కి చేరే అవకాశం ఉందని పేర్కొంది.నిఫ్టీ ఈపీఎస్ అంచనాలను ఆర్థిక సంవత్సరం 26/27 కోసం స్వల్పంగా తగ్గించినప్పటికీ, ఆర్థిక సంవత్సరం 25–27 మధ్య సంవత్సరానికి 13.2% సీఏజీఆర్ వృద్ధి సాధించే అవకాశముంది. భారత మార్కెట్లు అమెరికా నుండి టారిఫ్ ఒత్తిడులు మరియు ₹410 బిలియన్ ఎఫ్ఐఐ నిష్క్రమణల మధ్య స్థిరంగా ఉన్నాయి. జీఎస్టీ 2.0 సంస్కరణలతో నిత్యవసరాలపై పన్ను భారాన్ని తగ్గించి వినియోగాన్ని ప్రోత్సహించే ప్రయత్నం జరుగుతుంది. ఇది ద్రవ్యోల్బణం లేకుండా వృద్ధిని సాధించేందుకు దోహదపడనుంది.

## ఎల్జీ సాఫ్ట్ ఇండియా, ప్రముఖ సంస్థలతో భాగస్వామ్యం

### భవిష్య సాంకేతిక అభివృద్ధికి సంస్థలతో కీలక ఒప్పందం

LG Soft India

ఎల్జీ సాఫ్ట్ ఇండియా (ఎల్జీఎస్ఐ) తన కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమం ద్వారా ఐఐటీ మద్రాస్, ఐఐఐటీ బెంగళూరు, అమృత విశ్వవిద్యాపీఠం, కొచ్చిన్ సైన్స్ అండ్ టెక్నాలజీ విశ్వవిద్యాలయం వంటి భారతదేశ ప్రముఖ విద్యాసంస్థలతో భాగస్వామ్యం చేసుకుంది. ఈ భాగస్వామ్యం ద్వారా సైబర్ భద్రత, భారతీయ భాషల కృత్రిమ మేధస్సు, స్మార్ట్ హెల్త్ కనెక్టివిటీ వంటి రంగాలలో పరిశోధనలకు మద్దతు ఇస్తోంది. ఈ ప్రాజెక్టులు భారతదేశానికి అనుకూలంగా ఉన్న సాంకేతిక సమస్యల పరిష్కారాన్ని లక్ష్యంగా పెట్టుకొని, స్థానిక ప్రతిభను ప్రోత్సహిస్తూ దేశీయ పరిశోధన వాతావరణాన్ని బలోపేతం చేయడానికి దోహదపడతాయి.

## ఇన్ఫ్రా ఆధారిత వృద్ధి, భారతంలో బలమైనదే అంటున్న కేర్‌ఎడ్జ్

### అడ్డంకులు ఉన్నా భారత ఇన్ఫ్రా రంగానికి అద్భుత దృక్పథం

CareEdge RATINGS

కేర్‌ఎడ్జ్ రేటింగ్స్ తాజా రిపోర్ట్లో భారత ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగానికి బలమైన వృద్ధి అవకాశాలున్నట్లు పేర్కొంది. రోడ్లు, విమానాశ్రయాలు, పోర్టులు, విద్యుత్ మరియు పునరుత్పాదక శక్తి వంటి ముఖ్య విభాగాలతో పాటు డేటా సెంటర్లు, గ్రీన్ హైడ్రోజన్ వంటి కొత్త రంగాల్లోను పెట్టుబడులు భారీగా వెల్లువెత్తుతున్నాయి. గతి శక్తి, నేషనల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పైప్లైన్ వంటి ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలతో ప్రాజెక్టుల అమలు వేగంగా పెరుగుతుంది. రోడ్లలో తాత్కాలిక మందగింపు ఉన్నా, టోల్ రోడ్ల ట్రాఫిక్ స్థిరంగా పెరుగుతుందని అంచనా. విమాన ప్రయాణికుల సంఖ్య సీఏజీఆర్ 7%తో పెరుగుతుందని, పోర్టులో కంటైనర్ ట్రాఫిక్ బలంగా ఉంది. పునరుత్పాదక శక్తి ఆర్థిక సంవత్సరం 30 నాటికి 35% కు చేరుతుందని, స్టోరేజ్ టెక్నాలజీకు వృద్ధి ఊపందుకుంటోంది. గ్రీన్ హైడ్రోజన్ ఇంకా సవాళ్లను ఎదుర్కొంటున్నా, డీల్లలలో ఆశాజనకంగా ఉంది. మొత్తంగా, ఇన్ఫ్రా అభివృద్ధి, పునరుత్పాదక శక్తి కలగలిసి భారత ఆర్థిక వృద్ధికి ప్రధాన మౌలిక స్తంభాలుగా నిలవనున్నాయి.

## రిచ్ హాస్పిటాలిటీ అవార్డుల్లో బేకింగ్ ప్రతిభకు గౌరవం

### బేకరీ, చాకొలెట్ రంగ శ్రేష్ఠులకు రిచ్ అవార్డులు అందజేత



ముంబయిలోని నోవోటెల్ ఎయిర్‌పోర్ట్ హోటల్లో రిచ్ ప్రొడక్ట్స్ మరియు హాస్పిటాలిటీ హొరైజన్ మ్యాగజైన్ సంయుక్తంగా నిర్వహించిన హాస్పిటాలిటీ హొరైజన్ బేకరీ, పేస్ట్రీ %ం% చాకొలెట్ అవార్డ్స్ 2025 వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకలో భారత బేకింగ్ రంగంలో అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తున్న టాప్ 10 చైన్ బేకరీస్, టాప్ 10 స్టాండలోన్ బేకరీస్‌ను గుర్తించి లభించింది. ఈ అవార్డులను ప్రముఖ చెఫ్‌లు మరియు పరిశ్రమ ప్రముఖుల సమక్షంలో ప్రదానం చేశారు. వంకజ్ చతుర్వేది (రిచ్ ప్రొడక్ట్స్ ఇండియా ఎండీ) మాట్లాడుతూ, "భారత బేకింగ్ రంగ అభివృద్ధికి ఇది ఓ ప్రోత్సాహకంగా ఉంది" అని తెలిపారు. ఈ కార్యక్రమం రంగంలోని నూతన ఆవిష్కరణలు, ప్రోత్సాహం మరియు నెట్‌వర్కింగ్‌కు వేదికగా నిలిచింది.

## డ్రీమ్ ప్రాపర్టీస్ హైదరాబాద్‌లో ప్రవేశం ప్రకటించింది



ప్రపంచ ప్రఖ్యాత రియల్ ఎస్టేట్ బ్రోకరేజ్ డ్రీమ్ ప్రాపర్టీస్ ఇప్పుడు భారత మార్కెట్లోకి అడుగుపెట్టి, హైదరాబాద్‌లో తన తొలి కార్యాలయాన్ని ప్రారంభించింది. ఫోర్బ్స్ గ్లోబల్ ప్రాపర్టీకు ఎక్స్‌క్లూజివ్ యూఏఈ భాగస్వామిగా ఉన్న ఈ సంస్థ, హైదరాబాద్‌ను ఐటీ ఆధారిత వృద్ధి, గట్టి మౌలిక వసతులు, మరియు లగ్జరీ గృహాల బలమైన డిమాండ్ దృష్ట్యా తొలి కేంద్రంగా ఎంపిక చేసింది. కంపెనీ గ్లోబల్ నెట్‌వర్క్, మార్కెటింగ్ నైపుణ్యం, మరియు డేటా ఆధారిత వ్యూహాలతో భారత డెవలపర్లకు వేగవంతమైన ప్రాజెక్ట్ అమ్మకాలు, పెట్టుబడిదారులకు ప్రీమియం అవకాశాలు అందించనుంది. జీఎంటీ, గచ్చిబౌలి, కొకాపేట్, హైటెక్ సిటీ వంటి ప్రాంతాల్లో భారీ డిమాండ్ వస్తుందని అంచనావేసి తెలిపింది.



విజయం సాధారణంగా దాని కోసం వెతకడానికి చాలా బిజీగా ఉన్నవారికి వస్తుంది."
హెన్రీ డేవిడ్ థోరో



"విజయంగా ఉండటానికి కాదు, విలువైనదిగా ఉండటానికి ప్రయత్నించండి."
ఆల్బర్ట్ ఐన్‌స్టీన్



"భవిష్యత్తు వారి కలల అందాన్ని నమ్మే వారిది."
ఎలియనోర్ రూజ్‌వెల్ట్



# మేకిన్ ఇండియా కోసం రండి

- ప్రపంచం కోసం తయారుచేయండి
- భారత్-జపాన్ సంయుక్త ఆర్థిక సదస్సు లో ప్రధాని మోడీ
- ప్రపంచం శాంతి, పురోగతి శ్రేయస్సు ఇరుదేశాల ఉమ్మడి కల
- భారత్‌కు జపాన్ నుంచి 10 ట్రిలియన్‌యెన్ల పెట్టుబడి లక్ష్యం
- హై టెక్నాలజీ రంగంలో డిజిటల్ భాగస్వామ్యం 2.0కు అధిక ప్రాధాన్యం

టోక్యో: ప్రధాని నరేంద్ర మోదీ జపాన్లో పర్యటిస్తున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా భారత్-జపాన్ సంయుక్త ఆర్థిక సదస్సు లో ఆయన ప్రసంగించారు. మేకిన్ ఇండియా కోసం రావాలని.. ప్రపంచం కోసం తయారీ చేపట్టాలని ఈ సందర్భంగా ప్రధాని మోదీ వ్యాపారవేత్తలకు పిలుపునిచ్చారు. సెమీకండక్టర్ల పరిశ్రమల నుంచి స్టార్టప్ల వరకూ జపాన్ భారత్కు అత్యంత కీలక భాగస్వామిగా ఉందని ప్రధాని పేర్కొన్నారు. జపాన్ సంస్థలు భారత్లో 40 బిలియన్ డాలర్లకుపైగా పెట్టుబడులు పెట్టాయని గుర్తుచేశారు.

**ట్రంప్ టారిఫ్ల హెచ్చరికలు.. భారత్ బాటలోనే జపాన్..? :** "80 శాతం కంపెనీలు భారత్లో తమ సంస్థలను విస్తరించాలని కోరుకుంటున్నాయి. 75 శాతం కంపెనీలు ఇప్పటికే లాభాల్లో ఉన్నాయి. భారత్లో మూలధనం ఎన్నో రెట్లు పెరుగుతోంది. గత 11 ఏళ్లలో భారత్లో గతంలో ఎన్నడూ లేని మార్పులు చోటుచేసుకున్నాయి. రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, విధానాల్లో పారదర్శకత వచ్చాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ భారత్. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుంది" అని మోదీ పేర్కొన్నారు. ఈ పర్యటనలో భాగంగా జపాన్ ప్రధాని ఇషిబాతో మోదీ భేటీ కానున్నారు. ఏఐ, సెమీ కండక్టర్లు, బుల్లెట్ రైలు, పెట్టుబడులే అజెండాగా వీరి మధ్య ద్వైపాక్షిక చర్చ జరగనుంది. అక్కడి నుంచి ప్రధాని మోదీ నేరుగా చైనా వెళ్లనున్నారు. ఆగస్టు 31, సెప్టెంబరు 1వ తేదీల్లో తియాంజిన్ వేదికగా జరిగే షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సదస్సులో ఆయన పాల్గొంటారు. 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణల అనంతరం ప్రధానిమోదీచైనాను సందర్శిస్తుండటం ఇదేమొదటిసారికావటం విశేషం. మొదట, ప్రధాన మంత్రి ఇషిబా దయగల మాటలకు మరియు హృదయపూర్వక స్వాగతం పలికినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అన్నారు.

ఈరోజు మా చర్చ కూడా ఉత్పాదకమైనది మరియు ఉద్దేశ్యపూర్వకమైనది. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు మరియు శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశాలుగా, మా భాగస్వామ్యం రెండు దేశాలకు మాత్రమే కాకుండా, ప్రపంచ శాంతి మరియు స్థిరత్వానికి కూడా చాలా ముఖ్యమైనదని మేము ఇద్దరూ అంగీకరిస్తున్నాము. మెరుగైన ప్రపంచాన్ని రూపొందించడంలో బలమైన ప్రజాస్వామ్యాలు సహజ భాగస్వాములుగా వ్యవహరిస్తామన్నారు. ప్రపంచ భాగస్వామ్యంలో కొత్త మరియు సువర్ణ అధ్యాయానికి బలమైన పునాది వేసాము. రాబోయే దశాబ్దానికి మేము ఒక రోడ్మ్యాప్ను రూపొందించాము. మా దార్శనికతలో పెట్టుబడి, ఆవిష్కరణ, ఆర్థిక భద్రత, పర్యావరణం, సాంకేతికత, ఆరోగ్యం, చలనశీలత, ప్రజల నుండి ప్రజల మార్పిడి మరియు రాష్ట్ర-ప్రిఫెక్చర్ భాగస్వామ్యం ఉన్నాయి. రాబోయే పదేళ్లలో జపాన్ నుండి భారతదేశానికి 10 ట్రిలియన్ యెన్ల పెట్టుబడిని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. భారతదేశం మరియు జపాన్ నుండి చిన్న మరియు మధ్య తరహా సంస్థలు మరియు స్టార్టప్లను అనుసంధానించడంపై ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ప్రధాని వివరించారు. మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్. నినాదం మాదని ఇందుకు అనుగుణంగా మీరంతా తరలి రావలని పిలుపునిచ్చారు. మా జాయింట్ క్రెడిట్ మెకానిజం ఇంధనానికి పెద్ద విజయం. ఇది మా ఆర్థిక భాగస్వామ్యం వలె మా గ్రీన్ భాగస్వామ్యం బలంగా ఉందని చూపిస్తుంది. ఈ దిశలో, మేము స్థిరమైన ఇంధనాల చైన్ భాగస్వామ్యాన్ని మరియు బ్యాటరీ సరఫరా గొలుసు భాగస్వామ్యాన్ని ప్రారంభిస్తున్నాము.

మేము ఆర్థిక భద్రతా సహకార చొరవను ప్రారంభిస్తున్నాము. దీని కింద, కీలకమైన మరియు వ్యూహాత్మక రంగాలలో సమగ్ర విధానాన్ని తీసుకుంటాము. హై టెక్నాలజీ రంగంలో సహకారం మా ఇద్దరి ప్రాధాన్యత. ఈ సందర్భంలో డిజిటల్ భాగస్వామ్యం 2.0 మరియు ఏఐ సహకార చొరవను తీసుకుంటున్నాము. సెమీకండక్టర్లు మరియు అరుదైన భూమి ఖనిజాలు మా ఎజెండాలో ఎక్కువగా ఉంటాయి. జపనీస్ టెక్నాలజీ మరియు భారతీయ ప్రతిభ విజయవంతమైన కలయిక అని మేము నమ్ముతున్నాము. మేము హై-స్పీడ్ రైలుపై పని చేస్తున్నప్పుడు, నెక్స్ట్ జనరేషన్ మొబిలిటీ భాగస్వామ్యం కింద పోర్టులు, విమానయానం మరియు నౌకానిర్మాణం వంటి రంగాలలో కూడా మేము వేగవంతమైన పురోగతి సాధిస్తాము.

చంద్రయాన్-5 మిషన్లో సహకారం కోసం ఇస్రో మరియు జాక్సా మధ్య కుదిరిన ఒప్పందాన్ని మేము స్వాగతిస్తున్నాము. భూమి సరిహద్దులు దాటి మరియు అంతరిక్షంలో కూడా మానవాళి పురోగతికి మా క్రియాశీల భాగస్వామ్యం చిహ్నంగా మారుతుందన్నారు ప్రధాని .

మానవ వనరుల మార్పిడి యొక్క కార్యాచరణ ప్రణాళిక కింద, రాబోయే ఐదు సంవత్సరాలలో వివిధ రంగాలలో రెండు వైపుల నుండి 5 లక్షల మంది వ్యక్తుల మార్పిడిని ప్రోత్సహించడం జరుగుతుంది. ఇందులో, 50,000 మంది నైపుణ్యం కలిగిన భారతీయులు జపాన్ ఆర్థిక వ్యవస్థకు చురుకుగా దోహదపడతారు.

భారతదేశం మరియు జపాన్ భాగస్వామ్యం ఢిల్లీ మరియు టోక్యోకే పరిమితం కాదు. ఇప్పుడు భారత రాష్ట్రాలు మరియు జపాన్ ప్రిఫెక్చర్ల మధ్య సంబంధం సంస్థాగత సహకారం ద్వారా మరింతగా పెరుగుతుంది. ఇది వాణిజ్యం, పర్యాటకం, విద్య మరియు సాంస్కృతిక మార్పిడికి కొత్త ద్వారాలను తెరుస్తుంది.

భారతదేశం మరియు జపాన్ స్వేచ్ఛాయుతమైన, బహిరంగ, శాంతియుత, సంపన్నమైన మరియు నియమాల ఆధారిత ఇండో-పసిఫిక్కు పూర్తిగా కట్టుబడి ఉన్నాయి. ఉగ్రవాదం మరియు సైబర్ భద్రత గురించి మేము ఒకే ఆందోళనలను పంచుకుంటాము. మా ఉమ్మడి ఆసక్తి రక్షణ మరియు సముద్ర భద్రతతో ముడిపడి ఉంది. రక్షణ పరిశ్రమ మరియు ఆవిష్కరణ రంగంలో పరస్పర సహకారం మరింత బలోపేతం కావాలని మేము నిర్ణయించుకున్నాము.


FILE

### గాయత్రీ మంత్రంతో ప్రధానికి స్వాగతం



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం జపాన్ చేరుకున్న సమయంలో హనేడా విమానాశ్రయంలో ఆయన ఘన స్వాగతం లభించింది. జపాన్ మహిళలు పవిత్ర గాయత్రీ మంత్రం, ఇతర మంత్రాలను పఠిస్తూ భక్తిపూరిత వాతావరణంలో స్వాగతం పలికారు. జపాన్ కళాకారుల సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. భారతీయ ప్రవాసులు పెద్ద సంఖ్యలో జాతీయ పతాకాలతో స్వాగతం పలికారు. భారతీయ సంస్కృతికి జపానీ టచ్ ఇస్తూ సాంప్రదాయ భారతీయ చీరలు ధరించిన జపాన్ మహిళల బృందం ప్రధానమంత్రి మోడీకి స్వాగతం పలికింది. రాజస్థానీ శైలిలో "పధారో మ్హారే దేశ్" అంటే మా దేశానికి స్వాగతం అంటూ సాదరంగా ఆహ్వానించారు. ఆ బృందంతో సుహృద్భావంతో మాట్లాడారు. వారు ఎంత కాలం నుండి భాష నేర్చుకుంటున్నారని తెలుసుకున్నారు. ఒక జపాన్ మహిళ తాను ఎనిమిది సంవత్సరాలుగా హిందీ నేర్చుకుంటున్నానని, అలాగే రాజస్థానీ , గుజరాతీ భజనలను కూడా నేర్చుకుంటున్నానని వారు చెప్పారు. ప్రధానమంత్రి ఆ మహిళను ఒక భజన పాడమని ఖచ్చితంగా. ఆమె ప్రసిద్ధ రాజస్థానీ భజన "మై వారీ జావు రే"ని ఆలపించింది. మోడీ వారి ప్రయత్నాలను మెచ్చుకుని, భారతీయ భాష , సంస్కృతి పట్ల వారి అంకితభావాన్ని ప్రశంసించారు. ఈ స్వాగతానికి ప్రధానమంత్రి మోడీ సంతోషపడ్డారు. తన ఇన్స్టాగ్రామ్లో ఒక భావోద్వేగ పోస్ట్ను పంచుకున్నారు. "జపాన్లో ప్రత్యేక స్వాగతం" అని ఆ పోస్ట్లో ప్రత్యేకంగా రాశారు.





# అవసరమైతే అధ్యక్ష బాధ్యతలు స్వీకరిస్తా

### జేడీ వాన్స్ సంచలన వ్యాఖ్యలు

### తన పదవీకాలాన్నిట్రంప్ పూర్తిచేస్తారని ఆశాభావం



వాషింగ్టన్ : అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశంలో భయంకరమైన విషాదం చోటుచేసుకుంటే తాను అధ్యక్ష బాధ్యతలు స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై ఊహాగానాలు వస్తున్న నేపథ్యంలో వాన్స్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. యూఎస్ టుడేతో వాన్స్ మాట్లాడుతూ.. అధ్యక్షుడు ట్రంప్ ఎంతో ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉన్నారన్నారు. ట్రంప్‌తో పనిచేసే వారిలో చాలామంది ఆయన కంటే చిన్నవాళ్లే ఉన్నట్లు తెలిపారు. కానీ, వారందరి కంటే చివరిగా నిద్ర పోయేది, ఉదయాన్నే మొదట నిద్ర లేచేది అధ్యక్షుడేనని వాన్స్ వెల్లడించారు. కొన్నిసార్లు భయంకరమైన విషాదాలు జరుగుతాయన్నారు. వాటన్నింటినీ దాటుకొని.. ట్రంప్ మిగిలిన తన పదవీకాలాన్ని పూర్తిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన అమెరికన్లకు చాలా మంచి చేస్తారన్న నమ్మకం తనకు ఉందన్నారు. ఒకవేళ భయంకరమైన విషాదం సంభవిస్తే.. అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని వ్యాఖ్యానించారు. ట్రంప్ ఆరోగ్యంపై ఇటీవల పలు ఊహాగానాలు వెలువడ్డాయి. ఈక్రమంలోనే ఆయనకు దీర్ఘకాల సిరల వ్యాధి ఉందని నిర్ధరణ అయ్యింది. అయితే, ఇది సాధారణ రక్తప్రసరణ వ్యాధి అని, 70 దాటిన వారిలో కన్పిస్తుందని వైట్‌హౌస్ పేర్కొంది. ఈక్రమంలో దేశాన్ని గొప్పగా మార్చేందుకు తాను చేపట్టిన మేక్ అమెరికా గ్రేట్ ఎగెయిన్ (మాగా) ఉద్యమానికి వాన్స్ వారసుడు అయ్యే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని ట్రంప్ పేర్కొన్నారు. విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా ఇందులో ఉండవచ్చన్నారు. 2028 అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థిగా వాన్స్ ఉండే అవకాశం ఉన్నట్లు కూడా ఆయన తెలిపారు. ఈ క్రమంలో వాన్స్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇప్పటికే ట్రంప్ తన కాలుకి సమస్య ఉందని ఒప్పుకున్నా..చేతి మీద మచ్చ గురించి మాత్రం అర్థం పర్థం లేని సంజాయిషీ ఇచ్చారు వైట్ హౌస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్. కాళ్ళలోని సిరల కవాటాలు సరిగ్గా పనిచేయకపోవడం వల్ల రక్తం పేరుకుపోయి ఒత్తిడి పెరుగుతోందని అందుకే కాళు వాస్తున్నాయని తెలిపారు. వయసు పైబడిన వారిలో ఇది సాధారణంగా కనిపించే లక్షణమేనని తెలిపారు. అయితే దీని వలన ట్రంప్ ఇబ్బంది పడడం లేదని చెప్పారు. అదే సమయంలో చేతి మచ్చ గురించి చెబుతూ ఎక్కువ మందితో కరచాలనం చేస్తారని అందుకే అలా అయిందని అన్నారు.

**మళ్ళీ పెద్దగా కనిపిస్తున్న మచ్చ :** కానీ ఇప్పుడు మళ్ళీ ట్రంప్ చేతి మచ్చ మీద అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. తాజాగా పాపుల్స్ హౌస్ మ్యూజియం సందర్శించినప్పుడు, ఓవల్ ఆఫీస్ లో వరల్డ్ కప్ ఈవెంట్ కు అటెండ్ అయినప్పుడు ట్రంప్ చేతి మీద మచ్చ చాలా పెద్దగా కనిపించింది. దాన్ని ఆయన దాచుకోవాలని చాలానే ప్రయత్నించారు కానీ..లేచి నిలబడినప్పుడు స్పష్టంగా కనిపించింది. పైగా మచ్చ కనిపించకుండా ఉండడానికి ట్రంప్ దాని మీద ఫౌండేషన్ మేకప్ వేసుకున్నారు. ఇది కూడా ప్రత్యేకంగా అందరికీ కనిపించింది. దీంతో మళ్ళీ అందరూ ట్రంప్ ఆరోగ్యం కోసం మాట్లాడుకుంటున్నారు. ఆయనకు ఏమైందంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే దీనిపై వైట్ హౌస్ సెక్రటరీ కరోలినా లీవిట్ మళ్ళీ అదే వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ ప్రజల మనిషని.. మిగతా అధ్యక్షుల కంటే ఎక్కువగా అందరితో షేక్ హ్యాండ్ చేస్తారని అందుకే చేతి మచ్చ ఏర్పడిందని చెప్పుకొచ్చారు. పైగా ట్రంప్ నిబద్ధత దాని ద్వారా తెలుస్తోందంటూ కవర్ చేశారు.

# 7ఏళ్ల తర్వాత చైనాకు మోదీ

### ట్రంప్ టారిఫ్‌ల వేళ ఆసక్తికరం



న్యూఢిల్లీ : భారత ప్రధాని నరేంద్ర మోదీ జపాన్, చైనా దేశాల పర్యటనకు బయల్దేరారు. ఆయన ఈ రెండు దేశాల పర్యటన గురువారం మొదలైంది. ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 1 వరకు పర్యటన సాగనుంది. తొలుత రెండు రోజులు జపాన్లో, ఆ తర్వాత మరో రెండు రోజులు చైనాలో మోదీ పర్యటిస్తారు. ఇందులో భాగంగానే మోదీ గురువారం దిల్లీ నుంచి జపాన్కు పయనమయ్యారు. ఈ క్రమంలోనే ప్రధాని మోదీ ఓ ప్రకటన విడుదల చేశారు.

**మెయిన్ ఫోకస్ వీటిపైనే!**

గత 11 ఏళ్లుగా జపాన్- భారత్ మధ్య సత్సంసంబంధాలు స్థిరంగా, గణనీయమైన పురోగతి సాధించాయి. ప్రస్తుత పర్యటనలో ఇరు దేశాల మధ్య ప్రత్యేక వ్యూహాత్మక, అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించడంపై దృష్టి సారిస్తాను. అలాగే %జాజా%లో భారత్ నిర్మాణాత్మక సభ్యదేశం. ఉమ్మడి సవాళ్లను పరిష్కరించేందుకు, ప్రాంతీయ సహకారాన్ని పెంచుకునే క్రమంలో ఎస్సీవో సభ్యదేశాలతో కలిసి పనిచేసేందుకు భారత్ కట్టుబడి ఉంది. ఈ సదస్సులో భాగంగా చైనా అధ్యక్షుడు జిన్పింగ్, రష్యా అధినేత పుతిన్ తదితరులతో భేటీ అయ్యేందుకు ఎదురు చూస్తున్నాను అని పర్యటనకు బయల్దేరే ముందు మోదీ ఓ ప్రకటన రిలీజ్ చేశారు.

**జపాన్లో సమ్మిట్ :** జపాన్ ప్రధాని షిగేరు ఇషిబా ఆహ్వానం మేరకు మోదీ ఈ నెల 29, 30 తేదీల్లో రెండు రోజులు అక్కడ పర్యటించనున్నారు. అలాగే భారత్- జపాన్ వార్షిక శిఖరాగ్ర సదస్సులో మోదీ పాల్గొంటారు. ఈ క్రమంలోనే ఆయన పలువురు ఉన్నతస్థాయి వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులను కలుస్తారు. ఇండో- పసిఫిక్ ప్రాంతంలో శాంతి, శ్రేయస్సు, స్థిరత్వం కోసం కృషిచేస్తున్న జపాన్లో ప్రధాని పర్యటన ఇరుదేశాల మధ్య ఉన్న స్నేహాన్ని మరింత బలోపేతం చేస్తుందని విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి చెప్పారు.

**చైనాలో రెండు రోజులు :** జపాన్ టూర్ తర్వాత ఆగస్టు 31, సెప్టెంబర్ 1 రెండు రోజులు మోదీ చైనాలో పర్యటించనున్నా. ఇందులో తియాన్జిన్లో జరిగే షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సుకు ప్రధాని హాజరవుతారు. ఈ సదస్సు సందర్భంగా ఏర్పాటు చేసే బాంక్వెట్ విందులోనూ ఆయన పాల్గొంటారు. సరిహద్దుల్లో గల్వాన్ ఘటన తర్వాత ప్రధాని తొలిసారి చైనా పర్యటనకు వెళ్తుడడం ప్రాధాన్యం సంతరించుకుంది.

**ట్రంప్ టారిఫ్ల వేళ :** కాగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల భారత్పై ప్రతీకార సుంకాలతో విరుచుకుపడ్డారు. ఆయన ఇప్పటికే భారత దిగుమతులపై 50 శాతం సుంకాలు విధిస్తున్నారు. ఇలాంటి సందర్భంలో ప్రధాని మోదీ, చైనా పర్యటన మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు, భారత్పై ట్రంప్ విధిస్తున్న టారిఫ్లను ఇటీవల డ్రాగన్ ఖండించింది.

**ఆఖరిసారి అప్పుడే :** తొలిసారిగా 2015లో మోదీ ప్రధాని హోదాలో బీజింగ్కు వెళ్లారు. అలా ఇప్పటివరకు ఐదుసార్లు భారత ప్రధాని ఆ దేశంలో పర్యటించారు. 2019లో ఆఖరిసారిగా చైనాలో పర్యటించారు. ఆ తర్వాత 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్- చైనా సైనికుల మధ్య ఘర్షణతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు కంప్లీట్గా దెబ్బతిన్నాయి. సత్సంబంధాలను పునరుద్ధరించేందుకు సైనిక, దౌత్యాధికారుల మధ్య అనేక దఫాలుగా ఇప్పటికే చర్చలు జరిగాయి. అందులో రీసెంట్గా కొంత పురోగతి కనిపిస్తోంది.



# కెనడాకు భారత హైకమిషనర్‌గా దినేశ్

- మళ్లీ పట్టాలెక్కుతున్న సంబంధాలు
- భారత్- కెనడా సంబంధాల్లో పురోగతి
- ఇరు దేశాలల దౌత్యవేత్తల పునర్నియామకం

న్యూఢిల్లీ : భారత్, కెనడాల మధ్య సంబంధాలు మళ్లీ పట్టాలెక్కుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. తాజాగా ఇరుదేశాలు పరస్పరం దౌత్యవేత్తలను పునర్నియమించాయి. కెనడాకు భారత హైకమిషనర్గా దినేశ్ కె.పట్నాయక్ నియమితులయ్యారు. ఆ దేశం సైతం భారత్లో తన హైకమిషనర్గా క్రిస్టోఫర్ కూటర్ను ప్రకటించింది.

**దినేశ్ పట్నాయక్ ఎవరు?**

కెనడాకు భారత్ హై కమిషనర్గా నియమితులైన దినేశ్ కె.పట్నాయక్ 1990 బ్యాచ్ ఐఎఫ్ఎస్ అధికారి. ప్రస్తుతం స్పెయిన్లో భారత రాయబారిగా విధులు నిర్వహిస్తున్నారు. త్వరలోనే ఆయన కెనడాలో భారత హైకమిషనర్గా బాధ్యతలు స్వీకరించనున్నట్లు విదేశాంగశాఖ ఓ ప్రకటనలో తెలిపింది.

**మోదీ, కార్నీ భేటీలోనే :** అయితే జూన్లో కెనడా పర్యటనలో భాగంగా ఆ దేశ ప్రధాని మార్క్ కార్నీతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఆ సందర్భంగా దౌత్యవేత్తల పునర్నియామకంపై ఇద్దరి మధ్య ఏకాభిప్రాయం కుదిరింది. పరస్పర గౌరవం, చట్టాలకు కట్టుబడి ఉండటం ముఖ్యమని ఇరు దేశాల నేతలు అంగీకారానికి వచ్చారు.

**అప్పుడు ప్రకటన- ఇప్పుడు చర్యలు :** ఇరు దేశాల్లోని పౌరులు, వ్యాపారులకు సాధారణ సేవలు తిరిగి అందించే ఉద్దేశంతో దౌత్యవేత్తల పునర్నియామకానికి మోదీ, కార్నీ అంగీకరించారని కొన్ని రోజుల క్రితం కెనడా ప్రధాని కార్యాలయం ప్రకటించింది. ఇప్పుడు రెండు దేశాలు కూడా దానికి అనుగుణంగా చర్యలు తీసుకున్నాయి.

**ట్రూడో వల్ల దెబ్బతిన్న సంబంధాలు :** దశాబ్దాల తరబడి మిత్ర దేశాలుగా ఉన్న భారత్, కెనడాల మధ్య 2013 నుంచి సంబంధాలు దెబ్బతిన్నాయి. ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ హస్తం ఉందంటూ ఆయన ఆరోపించడంతో భారత్, కెనడాల మధ్య ఉద్రిక్తతలు చెలరేగాయి. భారత నిఘా సంస్థలకు ఎటువంటి ఆధారాలు చూపకుండానే కెనడా సర్కారు నిందలు మోపింది. ఈ ఆరోపణలను భారత్ ఖండించింది.

**పునరుద్ధరణకు కార్నీ కృషి :** దీంతో ఇరు దేశాలు పరస్పరం దౌత్యవేత్తలను వెనక్కి పంపించాయి. అనంతరం కెనడా ఎన్నికల్లో జోక్యం చేసుకోవడానికి భారత్ యత్నిస్తోందంటూ కెనడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీసు డిప్యూటీ డైరెక్టర్ సంచలన ప్రకటన చేశారు. దీంతో ఇరు దేశాల మధ్య దూరం మరింత పెరిగింది. ఈ ఏడాది ఏప్రిల్లో ఆ దేశంలో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన మార్క్ కార్నీ, న్యూదిల్లీతో సంబంధాల పునరుద్ధరణకు కృషి చేస్తున్నారు.

**గెలవడానికి ముందే :** ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరు దేశాలను లక్ష్యంగా చేసుకోవడంతో ఆ ప్రభావాన్ని తగ్గించేందుకు ఈ వ్యూహం ఎంచుకొంది. మార్చి 4వ తేదీన కెనడా ప్రధానిగా గెలవడానికి ముందు కార్నీ మాట్లాడారు. "ఏకరూప ఆలోచనా విధానం కలిగిన దేశాలతో కెనడా వాణిజ్య భాగస్వామ్యాలను విస్తరించాలని భావిస్తోంది. అదే సమయంలో భారత్తో సంబంధాన్ని పునరుద్ధరించేందుకు చాలా అవకాశాలున్నాయి" అని వ్యాఖ్యానించారు.

**సంబంధాలు మెరుగయ్యే అవకాశం :** అయితే కెనడా ఎన్నికల్లో కార్నీ నేతృత్వంలోని లిబరల్స్ పార్టీ భారీ ఆధిక్యంలో విజయం సాధించింది. ఆయన భారత్కు అనుకూలంగా ఉండడంతో భవిష్యత్తులో ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగయ్యే అవకాశం ఉన్నట్లు నిపుణలు అనుగుణంగానే ఇప్పుడు వరుస పరిణామాలు నెలకొంటున్నాయి. ఇప్పుడు పునర్నియమించుకున్నాయి.

# ఉత్తరాఖండ్‌లో మళ్లీ క్లౌడ్ బరస్ట్

- శిథిలాల కిందే అనేక మంది!
- రుద్రప్రయాగలో క్లౌడ్ బరస్ట్
- అనేక మంది గల్లంతు- స్పందించిన సీఎం

చమోలీ : దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వాగులు, వంకలు, నదులు పొంగిపొర్లుతున్నాయి. ఉత్తరాఖండ్లోని రుద్రప్రయాగ్, చమోలీ జిల్లాల్లో కురుస్తున్న కుండపోత వర్షం పలు గ్రామాలను ముంచెత్తుతోంది.

తాజాగా ఉత్తరాఖండ్లో మరోసారి మేఘ విస్ఫోటం సంభవించింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోగా, అనేక మంది శిథిలాల కిందే చిక్కుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి కూడా స్పందించారు. చమోలీ జిల్లాలోని మోపాటా ప్రాంతంలో భారీ వరదల్లో ఇద్దరు కొట్టుకుపోయారు. అలాగే పశువుల కొట్టం కూలడం వల్ల దాదాపు 20 పశువులు జలసమాధి అయ్యాయి. ఓ జంట శిథిలాల కిందే చిక్కుకుపోయారని జిల్లా కలెక్టర్ సందీప్ తివారీ తెలిపారు. మరో జంటను శిథిలా నుంచి సురక్షితంగా కాపాడమని, కానీ వారికి తీవ్రంగా గాయలయ్యాయని చెప్పారు. మరోవైపు మేఘ విస్ఫోటం కారణంగా రుద్రప్రయాగ్లోని అలకనంద, మందాకిని నదుల నీటి మట్టాలు భారీగా పెరుగుతున్నాయి. రుద్రప్రయాగ్లోని హనుమాన్ ఆలయం పూర్తిగా వరద నీటిలో మునిగిపోయింది. వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటం వల్ల 180కి పైగా రోడ్లు మూసుకుపోయాయి. జౌలా-భదేత్ గ్రామంలో కూడా ఇలాంటి పరిస్థితి నెలకొంది. వరదల్లో అనేకమంది గల్లంతైనట్లు సమాచారం. అదే ప్రాంతంలోని స్యూర్ గ్రామంలో ఒక ఇల్లు దెబ్బతింది. రోడ్డుపై పార్క్ చేసిన కారు శిథిలాల్లో కొట్టుకుపోయింది. భదేత్, బగద్ధార్, తలాజ్మణి గ్రామాల రెండు వైపులా వాగులు ఉప్పొంగి వరద ముప్పు మరింత పెరిగింది. కేదార్నాథ్ లోయలోని లారా గ్రామాన్ని పట్టణంతో కలిపే వంతెన వరద ప్రవాహానికి కొట్టుకుపోయింది. మరోవైపు ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి కూడా స్పందించారు. చమోలీ జిల్లాలోని మోపాటా ప్రాంతంలో భారీ వరదల్లో ఇద్దరు కొట్టుకుపోయారు. అలాగే పశువుల కొట్టం కూలడం వల్ల దాదాపు 20 పశువులు జలసమాధి అయ్యాయి. ఓ జంట శిథిలాల కిందే చిక్కుకుపోయారని జిల్లా కలెక్టర్ సందీప్ తివారీ తెలిపారు. మరో జంటను శిథిలా నుంచి సురక్షితంగా కాపాడమని, కానీ వారికి తీవ్రంగా గాయలయ్యాయని చెప్పారు. మరోవైపు మేఘ విస్ఫోటం కారణంగా రుద్రప్రయాగ్లోని అలకనంద, మందాకిని నదుల నీటి మట్టాలు భారీగా పెరుగుతున్నాయి. రుద్రప్రయాగ్లోని హనుమాన్ ఆలయం పూర్తిగా వరద నీటిలో మునిగిపోయింది. వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటం వల్ల పైగా రోడ్లు మూసుకుపోయాయి. జౌలా-భదేత్ గ్రామంలో కూడా ఇలాంటి పరిస్థితి నెలకొంది. వరదల్లో అనేకమంది గల్లంతైనట్లు సమాచారం. అదే ప్రాంతంలోని స్యూర్ గ్రామంలో ఒక ఇల్లు దెబ్బతింది. రోడ్డుపై పార్క్ చేసిన కారు శిథిలాల్లో కొట్టుకుపోయింది. భదేత్, బగద్ధార్, తలాజ్మణి గ్రామాల రెండు వైపులా వాగులు ఉప్పొంగి వరద ముప్పు మరింత పెరిగింది. కేదార్నాథ్ లోయలోని లారా గ్రామాన్ని పట్టణంతో కలిపే వంతెన వరద ప్రవాహానికి కొట్టుకుపోయింది. వరదల్లో చిక్కుకున్నాయని తెలిపారు. నీటి ప్రవాహం ఉధృతంగా ఉండటం వల్ల సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోందని చెప్పారు. 'స్థానిక పరిపాలన యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలును కొనసాగిస్తోంది. ఈ విషయంలో నేను ఎప్పటికప్పుడు అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నాను. మరోవైపు ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి కూడా స్పందించారు. చమోలీ జిల్లాలోని మోపాటా ప్రాంతంలో భారీ వరదల్లో ఇద్దరు కొట్టుకుపోయారు. అలాగే పశువుల కొట్టం కూలడం వల్ల దాదాపు 20 పశువులు జలసమాధి అయ్యాయి. ఓ జంట శిథిలాల కిందే చిక్కుకుపోయారని జిల్లా కలెక్టర్ సందీప్ తివారీ తెలిపారు. మరో జంటను శిథిలా నుంచి సురక్షితంగా కాపాడమని, కానీ వారికి తీవ్రంగా గాయలయ్యాయని చెప్పారు. మరోవైపు మేఘ విస్ఫోటం కారణంగా రుద్రప్రయాగ్లోని అలకనంద, మందాకిని నదుల నీటి మట్టాలు భారీగా పెరుగుతున్నాయి. రుద్రప్రయాగ్లోని హనుమాన్ ఆలయం పూర్తిగా వరద నీటిలో మునిగిపోయింది. వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటం వల్ల పైగా రోడ్లు మూసుకుపోయాయి. జౌలా-భదేత్ గ్రామంలో కూడా ఇలాంటి పరిస్థితి నెలకొంది. వరదల్లో అనేకమంది గల్లంతైనట్లు సమాచారం. అదే ప్రాంతంలోని స్యూర్ గ్రామంలో ఒక ఇల్లు దెబ్బతింది. రోడ్డుపై పార్క్ చేసిన కారు శిథిలాల్లో కొట్టుకుపోయింది. భదేత్, బగద్ధార్, తలాజ్మణి గ్రామాల రెండు వైపులా వాగులు ఉప్పొంగి వరద ముప్పు మరింత పెరిగింది. కేదార్నాథ్ లోయలోని లారా గ్రామాన్ని పట్టణంతో కలిపే వంతెన వరద ప్రవాహానికి కొట్టుకుపోయింది. విపత్తు నిర్వహణ కార్యదర్శి, జిల్లాకలెక్టర్లతో మాట్లాడి సహాయక చర్యలు సమర్థవంతంగా సాగేందుకు సూచనలు ఇచ్చా ప్రతి ఒక్కరి సురక్షిత కోసం బాబా కేదార్ను ప్రార్థిస్తున్నాను' అని సీఎం ధామి ఎక్స్లో పోస్ట్ చేశారు. ఈ విషయంలో నేను ఎప్పటికప్పుడు అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నాను. విపత్తు నిర్వహణ కార్యదర్శి, జిల్లాకలెక్టర్లతో మాట్లాడి సహాయక చర్యలు సమర్థవంతంగా సాగేందుకు సూచనలు ఇచ్చా ప్రతి ఒక్కరి సురక్షిత కోసం బాబా కేదార్ను ప్రార్థిస్తున్నాను' అని సీఎం ధామి ఎక్స్లో పోస్ట్ చేశారు. కాగా, వరద ప్రవాహ ధాటికి ప్రజలు, అడవుల్లోని మూగజీవాలు సైతం భారీస్థాయిలో మృతిచెందుతున్నట్లు అటవీ అధికారులు తెలిపారు. వరదల్లో గల్లంతైన శిథిలా నుంచి సురక్షితంగా కాపాడమని, కానీ వారికి తీవ్రంగా గాయలయ్యాయని చెప్పారు. మరోవైపు మేఘ విస్ఫోటం కారణంగా రుద్రప్రయాగ్లోని అలకనంద, మందాకిని నదుల నీటి మట్టాలు భారీగా పెరుగుతున్నాయి. వారి గురించి కచ్చితమైన కాగా, వరద ప్రవాహ ధాటికి ప్రజలు, అడవుల్లోని మూగజీవాలు సైతం భారీస్థాయిలో మృతిచెందుతున్నట్లు అటవీ అధికారులు తెలిపారు. వరదల్లో గల్లంతైన వారి గురించి కచ్చితమైన సమాచారం లేకపోయినా చాలామంది ఆచూకీ తెలియడం లేదని అధికారులు పేర్కొన్నారు. ఆకస్మిక వరదలతో తప్పించుకొనే మార్గం లేకపోయిందని చెప్పారు. ఇటీవల ఉత్తరాఖండ్లోని రాంనగర్ పెద్ద కాలువలో వరద నీటి ధాటికి చిరుత పులి కొట్టుకుపోతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. గ్రామాలలోని జంతువులు, పశువులు సైతం భారీ సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నాయి.



# భారత్‌తో వాణిజ్యం రష్యాకే లాభం

### ఉక్రెయిన్ రాయబారి ఒలెక్సాండర్ పొలిష్చుక్ కీలక వ్యాఖ్యలు

దిల్లీ: రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధ తీవ్రత మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో భారత్లో ఉక్రెయిన్ రాయబారి ఒలెక్సాండర్ పొలిష్చుక్ కీలక వ్యాఖ్యలు చేశారు. వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని, తమ భూభాగాలను ఆక్రమిస్తే ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించబోమని స్పష్టం చేశారు. పీటీఐ వార్తా సంస్థతో ఆయన మాట్లాడుతూ.. భారత్తో వాణిజ్యం చేయడం వల్ల రష్యానే ఎక్కువగా లాభపడుతోందని వ్యాఖ్యానించారు. "రాయితీ ధరలకే భారత్కు రష్యా ముడి చమురును విక్రయిస్తోంది. తద్వారా తనకు లాభం చేకూరుతోందని దిల్లీ భావిస్తోంది. కానీ, ఎక్కువగా లాభపడుతోంది రష్యానే. దిల్లీతో వాణిజ్యం ద్వారా వచ్చిన సొమ్మును అధ్యక్షుడు పుతిన్ సామాజిక అభివృద్ధి కోసం వినియోగించడం లేదు.



మనసులో అసూయ, ద్వేషాలు లేని వాళ్లను అందరూ ప్రేమిస్తారు, అభిమానిస్తారు. - దలైలామా



మన లోపల శత్రువు లేనంత వరకు బయటి శత్రువు మనను భయపెట్టలేదు! - స్వామి వివేకానంద



ఏ పని చక్కగా చేయాలన్నా... ముందు ఆ పనిలో ఆసక్తి ఉండాలి. - అరిస్టాటిల్

# ఫలించిన చంద్రబాబు కృషి.... 738 కి.మీ ప్రయాణించి కుప్పానికి కృష్ణమ్మ

- 19 నియోజకవర్గాలను తాకుతూ....10 రిజర్వాయర్లను నింపుతూ శ్రీశైలం నుంచి నదీ జలాలు
- రాయలసీమను కోనసీమ చేసేలా రికార్డు టైంలో హంద్రీ-నీవా విస్తరణ పనులు
- శనివారం కుప్పం నియోజకవర్గంలో కృష్ణమ్మకు జల హారతి ఇవ్వనున్న సిఎం చంద్రబాబు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు నాడు ఎన్టీఆర్ వివిధ ప్రాజెక్టులకు శ్రీకారం చుడితే...ఆయన కలను చంద్రబాబు సాకారం చేస్తున్నారు. సీమ పల్లెల్లోకి నీళ్లు పారించారు. సీమకు పూర్తి స్థాయిలో కృష్ణా జలాలు అనేవి ఇన్నేళ్లూ కల.. కానీ ఇప్పుడు అది నిజం. ఈ కలను చంద్రబాబు నిజం చేశారు. రాయలసీమకు నీళ్లు ఇవ్వాలనేది మొదటి నుంచి తెలుగు దేశం పార్టీ సంకల్పం. సీమలో ప్రాజెక్టులు మొదలుపెట్టింది ఎన్టీఆర్ అయితే...వాటిని ముందుకు తీసుకువెళ్లి ఆ కలను నిజం చేసింది చంద్రబాబు నాయుడు. అతి తక్కువ వర్ష పాతం ఉండే సీమ జిల్లాల్లో నీళ్లతోనే సీమ ప్రజల స్థితిగతులు మారుతాయని ఇరిగేషన్ కు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. ఈ క్రమంలో హంద్రీ నీవాకు ఉమ్మడి రాష్ట్రంలో 1999 జులై 9 చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ రోజు బీడు భూముల్లో నీళ్లు పారేలా చేశారు. ఇదంతా రాత్రికి రాత్రి ఇది జరగలేదు. 2014 నుంచి నేటి వరకు ప్రభుత్వం భారీ ఎత్తున సాగునీటి ప్రాజెక్టులపై నిధుల ఖర్చు చేయడం వల్ల నేడు హంద్రీనీవా నీళ్లు చిత్తూరు జిల్లాలో చివరి ఆయకట్టు భూములకు చేరాయి.

**హెచ్ఎన్ఎస్ఎస్ కు నాడు అత్యంత ప్రాధాన్యం**

హంద్రీనీవా ప్రాజెక్టుపై 2014-19 మధ్య రూ.4,183 కోట్లు ఖర్చు పెట్టి చంద్రబాబు ప్రాజెక్టును పరుగులు పెట్టించారు. 2019లో అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు గ్రహణం పట్టించింది. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ సీజన్లో ఎలాగైనా నీళ్లు ఇవ్వాలని లక్ష్యంతో పనుల్లో వేగం పెంచారు. రికార్డు స్థాయిలో కేవలం 100 రోజుల్లో మెయిన్ కెనాల్ విస్తరణ, లైనింగ్ పనులు పూర్తి చేసి ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 3850 క్యూసెక్కులకు పెంచారు.

**సాగు బాగుంటేనే... రాష్ట్రం బాగుంటుంది**

సాగు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడూ చెబుతారు. చెప్పడమే కాదు.. దాన్ని చేసి చూపించాలన్న సంకల్పంతోనే రికార్డు స్థాయిలో చేపట్టిన హంద్రీ-నీవా కాల్వ విస్తరణ పనులతో సీమకు జలకళ వచ్చింది. ఈ ప్రాజెక్టు ద్వారా మొత్తంగా 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందుతోంది. విస్తరించిన కాల్వల ద్వారా పరుగులు పెడుతున్న కృష్ణమ్మ 19 నియోజకవర్గాలను తాకింది. 10 రిజర్వాయర్లను నింపుతోంది. కర్నూలు జిల్లాలో కృష్ణగిరి, పత్తికొండ, అనంతపురం జిల్లాలో జీడిపల్లి, పెన్నా అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు నిండాయి. సత్యసాయి జిల్లాలో మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి... అన్నమయ్య జిల్లాలోని శ్రీనివాసాపురం, అడవిపల్లి రిజర్వాయర్లు నిండుతున్నాయి. అలాగే గాజుల దిన్నెకు నీరు చేరింది.

**చిత్తూరు సస్యశ్యామలం**

హంద్రీనీవా ఆయకట్టులో చిట్ట చివరి జిల్లా చిత్తూరు. చిత్తూరు జిల్లాలో 16 లక్షల ఎకరాల సాగుభూమి ఉన్నా... కేవలం 6 లక్షల ఎకరాలకే సాగునీరు అందుతోంది. మిగిలిన 10 లక్షల ఎకరాలకు సాగునీరిస్తే...రైతన్నకు నీటి కొరతే ఉండదు. హంద్రీనీవా రెండో దశ పనులు పూర్తి చేసి జిల్లాలోని 2.20 లక్షల ఎకరాలకు సాగునీరు ప్రభుత్వం ఇవ్వనుంది. చిత్తూరు జిల్లాలో సాగు అంతా బోర్లపైనే ఆధారపడి ఉంది. 565 కి.మీ. మేర ఉన్న పుంగనూరు, నీవా, తంబళ్లపల్లి, కుప్పం, చింతపర్తి, ఎల్లుట్ల, వాయల్పాడు, సదుం బ్రాంచ్ కాలువలతో 1,86,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. పీలేరు, పుంగనూరు, చంద్రగిరి, పూతలపట్టు, చిత్తూరు, జీడీ నెల్లూరు నియోజకవర్గాల ప్రజలకు దీంతో ప్రయోజనం కలుగుతుంది.

**పరమ సముద్రానికి కృష్ణా జలాలు**

గత నెల 17వ తేదీన కర్నూలు జిల్లా మల్యాల ఎత్తిపోతల నుంచి నీటిని విడుదల చేశారు. నాటి నుంచి హంద్రీనీవా కాలువల్లో ప్రవహించిన కృష్ణమ్మ 738 కి.మీ ప్రయాణించి కుప్పానికి చేరింది. పరమ సముద్రంలో సిఎం చంద్రబాబు కృష్ణా



జలాలకు హారతి ఇవ్వనున్నారు. తరలి వచ్చిన కృష్ణమ్మ కుప్పం నియోజకవర్గంలో ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు. జల హారతి కార్యక్రమం కోసం కుప్పం వెళుతున్న సిఎం వారి సంతోషాన్ని పంచుకోనున్నారు.

**కుప్పం బ్రాంచ్ కెనాల్**

215 క్యూసెక్కుల సామర్థ్యంతో 123 కి.మీ. పొడవున కుప్పం బ్రాంచ్ కెనాల్ నిర్మించారు. రూ.197 కోట్లతో కాలువ లైనింగ్ పనులు పూర్తి చేశారు. పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లోని 8 మండలాల్లో ఈ కాలువ వెళ్తుంది. ఈ కాలువ ద్వారా 4 లక్షల జనాభాకు తాగునీరు ఇవ్వడమే కాకుండా...110 చెరువులు నింపడం ద్వారా 6,300 ఎకరాల స్థిరీకరణ జరుగుతుంది. ప్రభుత్వ చిత్తశుద్ధి సంకల్పంతో 40 టిఎంసిల నీటిని ఒక్క హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా రాయల సీమ జిల్లాలు వినియోగించుకోనున్నాయి. చెరువుల అన్ని నింపే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించింది. దీంతో సీమలో భూగర్భ జలాలు పెరగనున్నాయి. ఉద్యాన పంటల ఉత్పత్తులు పెంచేందుకు సాగునీటి సౌకర్యం ఎంతో దోహదం చేయనుంది. ఈ ప్రాంత రైతులు, ప్రజల జీవన ప్రమాణాలు కూడా పెరగనున్నాయి.

## చింతకిందికి గిడుగు రామమూర్తి తెలుగు భాషా పురస్కారం



విశాఖపట్నం : సుప్రసిద్ధ కథ నవలా రచయిత, నాటకకర్త, సినీ రచయిత డాక్టర్ చింతకింది శ్రీనివాసరావుకు ప్రతిష్టాత్మక గిడుగు రామమూర్తి తెలుగు భాషా పురస్కారం వరించింది. స్థానిక వుడా చిల్డ్రన్స్ థియేటర్ లో రాష్ట్ర ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహించే తెలుగు భాషా దినోత్సవంలో భాగంగా ఆయన ఈ అవార్డును అందుకోనున్నారు. చింతకింది శ్రీనివాసరావు కళింగాంధ్ర తెలుగు మాండలికాన్ని తన కథలు, నవలలు ద్వారా దండాంతరాలకు వ్యాప్తి చేశారు. ఆయన రచనలు సరళమైన భాషలో సాగుతూ ఉత్తరాంధ్ర కళాసౌరభాలను వెదజల్లుతుంటాయి. దాలప్పతీర్థం, కప్పస్తంభం, కాన్పులదిబ్బ తదితర కథా సంపుటాలు ఆయన రచనా వైదుష్యానికి మచ్చుతునకలు. నంది, ప్రభుత్వ ఉగాది పురస్కారం, చాసో, రావిశాస్త్రి పురస్కారం సహా ఎన్నో అవార్డులు అందుకున్నారు. ఇప్పుడీ గిడుగు తెలుగు భాషా పురస్కారం ఆయన అక్షర వ్యవసాయానికి దక్కిన మరో గౌరవంగా భావించవచ్చు.

## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మరో మూడు నెలల పొడిగింపు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు పొడిగిస్తున్నట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్ల శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఆగస్టు 31 వరకు అక్రిడిటేషన్ కార్డులు కలిగి ఉన్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు, 1 సెప్టెంబర్, 2025 నుండి 30 నవంబర్, 2025 వరకు లేదా నూతన అక్రిడేషన్ కార్డులు జారీ చేసే ప్రక్రియ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు అమలులో ఉంటాయని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# మహిళా సాధికారతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన

- సూపర్ సిక్స్ పథకాలు పారదర్శకతతో పూర్తి
- తల్లికి వందనం పథకంతో మహిళల ఆర్థిక స్థితికి బలోపేతం
- అంగన్ వాడీలకు మెరుగైన సౌకర్యాలు
- తెలుగునాడు అంగన్వాడీ డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహిళల సంక్షేమానికి, సాధికారతకు పెద్ద పీట వేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రస్తుతం అమలు అవుతున్న పథకాలు అందుకు నిదర్శనమని తెలుగునాడు అంగన్వాడీ డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత అన్నారు. గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వం మహిళలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' పథకాల హామీలను ఎంతో పారదర్శకంగా, తక్కువ కాలంలోనే అమలు చేసి చూపించారన్నారు. వైసీపీ ప్రభుత్వం వీటి అమలుపై ఎన్నో దుష్ప్రచారాలు చేసిందని కానీ కూటమి ప్రభుత్వం వాటిని విజయవంతంగా అమలు చేసి చూపించిందని అన్నారు. ముఖ్యంగా పెన్షన్ను రూ.3,000 నుండి రూ.4,000కు పెంచి, తొలి నెలలోనే ఏప్రిల్ నెలతో కలిపి రూ.7,000 ఇవ్వడం ద్వారా ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకుందని తెలిపారు. గత ప్రభుత్వానికి పెన్షన్ను రూ.3,000 చేయడానికి ఐదేళ్లు పట్టిందన్నారు.తల్లికి వందనం పథకం ద్వారా ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ ఆర్థిక సహాయం అందిస్తున్నారని, ఇది మహిళల ఆర్థిక స్థితిని బలోపేతం చేసిందని వివరించారు. ఇటీవల ప్రారంభించిన ఉచిత బస్సు పథకం ద్వారా విద్యార్థినులు, ఉద్యోగినులు, చిన్న వ్యాపారులు ఎంతో ప్రయోజనం పొందుతున్నారని, ఇది వారి రోజువారీ ఖర్చులను గణనీయంగా తగ్గిస్తోందన్నారు. దీపావళి సందర్భంగా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లను అందించడం ద్వారా మహిళల కళ్ళల్లో ఆనందం నింపారని అన్నారు. కోటి 10 లక్షల మంది డ్వాక్రా మహిళలను ప్రోత్సహించడానికి ప్రతి ఇంట్లో ఒక మహిళను పారిశ్రామికవేత్తగా తయారు చేసే లక్ష్యంతో ప్రభుత్వం రూ.30,000 కోట్లు బడ్జెట్ కేటాయించిందని, డ్రోన్స్ పంపిణీకి కూడా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో డ్వాక్రా మహిళల డబ్బులు కూడా కాజేశారన్నారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యం చేయబడిన అంగన్వాడీలకు ఇప్పుడు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నారని వారి జీతాలు రూ.4,200 నుండి రూ.10,500కు పెంచారని, హెల్పర్ల జీతాలు కూడా పెంచారని చెప్పారు. అంతేకాకుండా, గ్రాట్యుటీని అమలు చేయడం, ఫోన్లలో పనిభారాన్ని తగ్గించి కొత్త ఫోన్లు ఇవ్వడం వంటి చర్యలు కూడా చేపడుతున్నారని వివరించారు. లక్షమంది అంగన్వాడీలకు తల్లికి వందనం, పెన్షన్ వంటి పథకాలను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని ఆమె తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వం మహిళలపై హింస, అత్యాచారాలు జరిగినప్పుడు కూడా పట్టించుకోలేదని, మహిళా సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని తీవ్రంగా విమర్శించారు. అలాంటి ప్రభుత్వం ఇప్పుడు మహిళల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని, ప్రజలు ఈ మాటలను నమ్మరని స్పష్టం చేశారు. మహిళల కళ్ళల్లో వెలుగులు నింపుతున్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఇంకా పది కాలాల పాటు కొనసాగాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆమె అన్నారు..

## సి.ఆర్.డి.ఎ పరిధిలోని విద్యార్థులకు రాయితీలు కల్పించాలి

### సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాబురావు డిమాండ్

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : రాజధానిలో ఉన్న ప్రైవేటు యూనివర్శిటీలో స్థానిక, సి.ఆర్.డి.ఎ పరిధిలోని విద్యార్థులకు ఫీజులలో, ఇతర సౌకర్యాలలో రాయితీలు కల్పించాలని, ల్యాండ్పూలింగ్ చట్టం ప్రకారం ఉచిత విద్య, వైద్యం అందించాలని, ప్రభుత్వం ద్వారా రాయితీ వల్ల భూములు పొందిన విద్యాసంస్థలలో ప్రభుత్వ నిబంధనలు పాటించని వాటికి మళ్ళీ భూములు కేటాయించడం సరికాదని సిపియం రాష్ట్ర నాయకులు సి.హెచ్.బాబురావు అన్నారు. శుక్రవారం గుంటూరులోని బ్రాడిపేటలోని సిపియం జిల్లా కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో సి.హెచ్.బాబురావు మాట్లాడుతూ రాజధాని అమరావతిలో ప్రైవేటు యూనివర్శిటీలు విట్, ఎస్.ఆర్.ఎమ్ లకు అదనంగా మరో 100 ఎకరాలు ప్రతి యూనివర్శిటీకి కేటాయిస్తూ ప్రభుత్వం 25వ తేదీని జి.ఓనెం 166ని విడుదల చేసింది. గతంలో 2016లో కూడా 100 ఎకరాలు కేటాయించారు. షుమారుగా ప్రభుత్వ లెక్కల ప్రకారం 30వేల మందికి పైగా విద్యార్థులు రాజధానిలోని యూనివర్శిటీలలో విద్యను అభ్యసిస్తున్నారు. ప్రభుత్వం అమరావతిలో ఆర్థిక కార్యకలాపాల కోసం, విద్యా, వైద్య సౌకర్యాల కోసం ఈ యూనివర్శిటీలకు తక్కువ రేట్లకి భూములు కేటాయిస్తున్నామన్నారు. మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది షుమారుగా 10వేల కోట్ల రూపాయల విలువైన భూములలను గతంతో నామమాత్రంగా ఎకరానికి 50లక్షలు, ఇప్పుడు 2కోట్ల విలువకు ఈ యూనివర్శిటీలకు కేటాయించారు. ప్రభుత్వానికి రెండు దశల్లో 500కోట్ల రూపాయలు ఈ భూముల మీద వస్తున్నాయి. అంటే షుమారుగా ప్రభుత్వానికి 9500కోట్లు పైగా భూములు కేటాయించడం ద్వారా ఆ విద్యాసంస్థలకు ప్రభుత్వం సహాయం చేస్తున్నది. ఒక వైపున రాజధానికి డబ్బులు లేవు అంటూ, అలాగే ప్రభుత్వ రంగ బ్యాంకుల కూడా 4కోట్లు వరకు నిర్ణయించి, వీటికి మాత్రం తక్కువకే కేటాయించారు. ప్రభుత్వ రాయితీలతో భూములు ఇస్తున్నప్పుడు ఆ రాయితీలు విద్యార్థులకు, ప్రజలకు దక్కాలి. ప్రభుత్వం ద్వారా వేల కోట్ల రూపాయలు లబ్ధిచేకూర్చుతున్నప్పుడు ఆ లబ్ధి విద్యాసంస్థలు కోట్ల రూపాయలు అర్జించడం కాకుండా ప్రజలకు ఉపయోగపడాలని ఆయన డిమాండ్ చేశారు 34వేల ఎకరాల భూములిచ్చిన రైతులు, పనులు కోల్పోయిన కూలీలు ఉన్నారు. అందుకే ఈ విద్యాసంస్థలన్నింటిలో రాజధానిలో ఉన్న స్థానిక విద్యార్థులకు ఫీజులలో రాయితీ ఇవ్వాలి. అలాగే క్యాపిటల్ రీజియన్ పరిధిలో ఉన్న 56 మండలాలలోని విద్యార్థులకు కూడా ఫీజులలో, ఇతర సౌకర్యాలలో రాయితీలు కల్పించాలి. మరో వైపు రాష్ట్రంలో ఉండే మెరిట్ విద్యార్థులు, సామాజిక తరగతికి చెందిన బలహీన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు ఈ విద్యాసంస్థల్లో కూడా అమలు అయ్యే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. డీమ్డ్ యూనివర్శిటీలుగా మారుతున్న నేపథ్యంలో ఫీజులు ఎంత వసూలు చేయాలి అనేది వారి ఆధీనంలోకి వెళ్ళే అవకాశం ఉంది. ఫీజుల భారం మరింతి పెరిగితే సామాన్య విద్యార్థులకు చదువుకునే అవకాశం లేకుండా పోతున్నది. అందుకే తప్పని సరిగా రాజధానిలో వుండే రైతులు, కూలీలు, పేదలు, మధ్యతరగతి వారికి, మరియు సి.ఆర్.డి.ఎ పరిధిలోని వారికి కూడా రాయితీలు కల్పించాలని బాబురావు డిమాండ్ చేశారు. ల్యాండ్ పూలింగ్ చట్టంలోను, జి.ఓ నెం 1లో రాజధానిలో స్థానిక నివసించే వారికి ఉచిత విద్య, వైద్యం అందిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ యూనివర్శిటిలో రాయితీలే కాకుండా ల్యాండ్ పూలింగ్ సందర్భంగా ఇచ్చిన హామీలలో భాగంగా ఉచిత విద్య, వైద్యం ఎక్కడ చదువుకున్న అందించాలి. ప్రభుత్వం దానిని పూర్తిగా వదిలివేసింది. గత ప్రభుత్వం రాజధాని పట్టించుకోలేదని చెప్పటం కాదు. ఇప్పుడ్కెన రాజధానిని అభివృద్ధి చేయడం అంటే పూలింగ్ చట్టంలో ప్రభుత్వం ఇచ్చిన ఉచిత విద్య, వైద్య హామీలను అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు.. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు, కె.నళినీకాంత్, ఎన్.భావన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి సోదరులకు ఏపీ హైకోర్టు షాక్

### ముందస్తు బెయిల్ పిటీషన్ను కొట్టి వేసిన ధర్మాసనం

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : వైసిపి మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులకు ఏపీ హైకోర్టు షాక్ ఇచ్చింది. తెలుగుదేశం పార్టీ నేతల జంట హత్యల కేసులో నిందితులుగా ఉన్న వీరి ముందస్తు బెయిల్ పిటీషన్ ను హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది.పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన టిడిపి నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావుల హత్యలో పిన్నెల్లి సోదరుల ప్రమేయం ఉందని పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి ప్రత్యక్ష సాక్షి మృతి, మృతుల బంధువు అయిన ఆంజనేయులు చేసిన ఫిర్యాదు మేరకు నిందితుల పైన సెక్షన్ 302 కింద కేసు నమోదు చేశారు.

**ముందస్తు బెయిల్ కోసం పిన్నెల్లి సోదరుల పిటీషన్**

అయితే ఈ కేసులో పిన్నెల్లి సోదరులను ఏ 6, ఏ 7గా పేర్కొన్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి 6 కదా, పిన్నెల్లి వెంకటరామిరెడ్డి ఏ 7 గా పోలీసులు పేర్కొన్నారు. ఈ కేసులో తమను పోలీసులు అరెస్ట్ చేయకుండా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులు హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటీషన్ దాఖలు చేశారు. అయితే దీనిపైన కోర్టులో పోలీసులు తరపున అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ ఆగస్టు 21వ తేదీన వాదనను వినిపించారు.

**హైకోర్టులో బలంగా వాదనలు**

తెలుగుదేశం పార్టీ నాయకుల హత్య కేసులో పిన్నెల్లి సోదరుల పాత్ర ఉందని అందుకు ఆధారాలు కూడా ఉన్నాయని ఆయన హైకోర్టు ధర్మాసనం దృష్టికి తీసుకువెళ్లారు. తెలుగుదేశం పార్టీ నాయకుల జంట హత్యల వెనుక పిన్నెల్లి సోదరుల కుట్ర ఉందని, వారి ప్రోద్బలం ఉందని పేర్కొన్నారు. అంతేకాదు హత్య చేసిన వారికి పిన్నెల్లి సోదరులకు మధ్య జరిగిన సంభాషణల ఫోన్ రికార్డింగ్ లు ఉన్నాయని కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు.

**బెయిల్ ఇస్తే దర్యాప్తును ప్రభావితం చేస్తారన్న అడ్వకేట్ జనరల్**

నిందితులంతా ఓ రెస్టారెంట్లో సమావేశమే హత్యకు కుట్ర పన్నారని ఈ కేసులో అసలు ఏం జరిగింది అనే వాస్తవాలను వెలికి తీయాలంటే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ని, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డిని కస్టడీలోకి తీసుకొని విచారించాలని ఆయన ధర్మాసనం దృష్టికి తీసుకువెళ్లారు. వారికి బెయిల్ ఇస్తే దర్యాప్తును ప్రభావితం చేస్తారని అన్నారు.



**పిన్నెల్లి బ్రదర్స్ బెయిల్ పిటీషన్ కొట్టివేత**

ఆర్థికంగా రాజకీయంగా వారు బలవంతులు కాబట్టి సాక్షాలను సైతం ప్రభావితం చేసే అవకాశం ఉందని కాబట్టి ముందస్తు బెయిల్ ఇవ్వకూడదని పోలీసులు తరపున అడ్వకేట్ జనరల్ బలంగా వాదనలు వినిపించారు. 21వ తేదీన జరిగిన విచారణలో ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం తీర్పు వాయిదా వేసింది. ఇక తాజాగా నేడు పిన్నెల్లి సోదరుల ముందస్తు బెయిల్ కేసులో వారి బెయిల్ పిటీషన్ ను కొట్టివేసి షాక్ ఇచ్చింది.

# కేంద్రంది నియంతల ఆలోచన విధానం

- కాంగ్రెస్ కేంద్ర మాజీ మంత్రి, చింతా మోహన్ విమర్శ
- ప్రతిపక్షాలను దెబ్బ కొట్టేందుకే 130 రాజ్యాంగ సవరణ
- రైతులకు ఇచ్చే గిట్టుబాటు ఏ మేరకు సరిపోతుంది?



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : మోడీ, అమిత్ షా ఇరువురు కలిసి తీసుకొచ్చిన, 130 వ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రతి ఒక్కరూ ఖండించాలని మాజీ కేంద్రమంత్రి సీనియర్ కాంగ్రెస్ నేత చింతా మోహన్ అన్నారు. శుక్రవారం గుంటూరు విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలను సర్వనాశనం చేసే దానికి 130 వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం తీసుకొచ్చిందని ప్రతిపక్షాలను గౌరవించి, కలుపుకుని వెళ్లాల్సిన అధికార పార్టీ, ప్రతిపక్షాలను దెబ్బ కొట్టాలని కుట్రతో ఈ బిల్లును తెచ్చారన్నారు..కమ్యూనిస్టులు ప్రతిరోజూ ప్రజా సమస్యలపై ధర్నాలు చేస్తుంటారు. 30 రోజులు జైల్లో పెట్టితే, చట్టసభలకు ప్రాతినిత్యం కోల్పోవాలా? అని ఆయన ప్రశ్నించారు.దేశంలో పది మంది ముఖ్యమంత్రులపై కేసులున్నాయి. చంద్రబాబు నాయుడు పై కూడా 10 కిపైగా కేసులు ఉన్నాయి. ఎందుకు పెట్టారో నాకు తెలియదన్నారు. నియంతలు ఆలోచించే ఆలోచనా విధానం కేంద్ర పెద్దల్లో ఉన్నట్లు తెలుస్తోందని 130వ రాజ్యాంగ సవరణ చేశారుప్రతిపక్షాలను దెబ్బ కొట్టే, ఈ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు మహిళా ఐఏఎస్ ఆఫీసర్ శ్రీలక్ష్మి పై వైసిపి నాయకులు కించపరుస్తూ, వ్యక్తిగత విమర్శలు ను ఆయన ఖండించారు.పండగ పూట, ఒక మహిళ చీర కట్టుకుంటే దానిపై కూడా విమర్శలు చేయడం బాధాకరం అన్నారురాజశేఖర్ రెడ్డి ఎక్కడ సంతకాలు పెట్టమంటే, అక్కడ సంతకాలు పెట్టి, తన ఐఏఎస్ కెరీర్ ను పోగొట్టుకుందని జైలుకు పోయారన్నారు.రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర రాక, కష్టాలు, నష్టాలు పడుతున్నా. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవటం లేదని విమర్శించారు.కూటమి ప్రభుత్వం రూ.7 ఇచ్చింది.

అది ఏ మూలకు సరిపోతుంది? అని ఆయన ప్రశ్నించారు.సినిమా ప్రొడ్యూసర్లకు ఎంత గిట్టుబాటు ధర ఇచ్చారు?? రైతులు పండించే పంటలకు ఎంత గిట్టుబాటు ధర ఇచ్చారు?? ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పాలని చింతా మోహన్ నిలదీశారు.హంద్రీ- నీవా తెచ్చింది కాంగ్రెస్ పార్టీ. రాజకీయ ప్రయోజనాల కొరకు వాడుకుంటున్నారు.గతంలో రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. జగన్ మరోసారి ప్రారంభించారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు మూడోసారి ప్రారంభించబోతున్నారు.ఇరాన్, రష్యా నుంచి చమురు భారతదేశానికి దిగుమతి అవుతోంది.ఇరాన్ నుంచి వచ్చే దిగుమతి ధర పెట్రోల్ బంకుల్లో కనిపిస్తోంది.ఇరాన్ కంటే, రష్యా వాళ్లు చమురు 75% తగ్గించి మనకి ఇస్తున్నారు.రష్యా నుంచి లీటర్ రూ.25 కి వస్తోంది.

దాన్ని ఎవరెవరికి ఇస్తున్నారు??రష్యా చమురు దిగుమతుల్లో అవినీతి దాగి ఉందనే అనుమానం వ్యక్తం వ్యక్తమవుతోందన్నారు.బ్యాంకులు ఇస్తున్న మొత్తం రుణాల్లో 5% మాత్రమే రైతులకు, నిరుద్యోగులకు, విద్యార్థులకు, మహిళలకు రుణాలు అందుతోంది.95% బ్యాంకు రుణాలు కోటీశ్వరులు తీసుకుంటున్నారు.రూ14.50 లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీ చేశారు.గుజరాత్ లో ఎంత? ఏపీలో ఎంత? తెలంగాణలో ఎంత? తమిళనాడులో ఎంత? కర్ణాటకలో ఎంత? రుణమాఫీ చేశారు దీనిపై కేంద్ర ఆర్థిక మంత్రి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.రూ వందల కోట్ల పైబడిన ఎన్ పి ఏ రుణమాఫీలో మతలబు దాగి ఉంది. లక్ష కోట్లు అవినీతి దాగి ఉందన్నారు.రష్యా చమురు దిగుమతులు, బ్యాంకు రుణాలు మాఫీ పై కేంద్రం ప్రకటన చేయాలని చింతామోహన్ డిమాండ్ చేశారు.

## దేశంలోనే మహిళలకు అత్యంత సురక్షిత నగరం విశాఖ



విశాఖపట్నం : మహిళలకు దేశంలోనే అత్యంత సురక్షిత ప్రాంతాలుగా విశాఖపట్నం, భువనేశ్వర్, కోహిమా, ఆయిజోల్, ఈటానగర్, ముంబయి, గాంగ్టక్లు నిలిచాయి. పట్నా, జైపూర్, ఫరిదాబాద్, ఢిల్లీ, కోల్కతా, శ్రీనగర్, రాంచీలు భద్రత లేని నగరాలుగా ఉన్నాయి. మహిళల భద్రతపై జాతీయ వార్షిక నివేదిక/సూచిక (నారి) 2025 నివేదిక గురువారం (28-08-2025) విడుదలైంది. 31 నగరాల్లో 12,770 మంది మహిళలపై సర్వేచేసి నివేదికలో జాతీయ భద్రతా స్కోరును 65 శాతంగా పేర్కొంది. దీనికి ఎగువన ఉన్న నగరాలను సురక్షితమైనవిగా, దిగువన ఉన్న వాటిని భద్రత లేనివిగా విభజించింది.దీని ప్రకారం లింగ సమానత్వం, పౌర భాగస్వామ్యం, మెరుగైన పోలీసుశాఖ పనితీరు, మహిళలకు అనుకూలమైన సదుపాయాలతో కోహిమా ప్రథమ స్థానంలో నిలిచింది. నివేదికను విడుదల చేసే సమయంలో జాతీయ మహిళా కమిషన్ ఛైర్పర్సన్ విజయా రహత్కర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమాన్ని కేవలం శాంతిభద్రతల సమస్యగా చూడలేమని, అది మహిళల జీవితంలోని విద్య, ఆరోగ్యం, ఉద్యోగావకాశాలు, స్వేచ్ఛ వంటి ప్రతి అంశాన్ని ప్రభావితం చేస్తుందని తెలిపారు.రాష్ట్రానికే గర్వకారణం: ఈ నివేదికపై హోమ్ మంత్రి వంగలపూడి అనిత స్పందిస్తూ దేశంలోనే మహిళలకు అత్యంత సురక్షిత నగరంగా విశాఖపట్నం నిలవడం కూటమి ప్రభుత్వ నిబద్ధతకు, పోలీస్ శాఖ కృషికి నిదర్శనమని కొనియాడారు. మహిళల భద్రతపై జాతీయ వార్షిక నివేదిక - 2025లో దేశంలోని 6 నగరాలతో పాటు విశాఖపట్నం ప్రథమస్థానంలో నిలవడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు. లింగ సమానత్వం, పౌర భాగస్వామ్యం, మెరుగైన పోలీసుశాఖ పనితీరు, మహిళలకు అనుకూలమైన మౌలిక సదుపాయాలతో విశాఖపట్నం, భువనేశ్వర్, కోహిమా, ఆయిజోల్, ఈటానగర్, ముంబై, గ్యాంగ్ టక్ నగరాలు మొదటి స్థానంలో నిలిచాయని వెల్లడించారు.ఇన్విజిబుల్ పోలీస్ - విజిబుల్ పోలీసింగ్, మహిళల రక్షణ కోసం శక్తి యాప్, పోలీస్ వ్యవస్థలో టెక్నాలజీ వినియోగం వంటి అంశాలతో రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని మంత్రి వ్యాఖ్యానించారు. భవిష్యత్తులోనూ మహిళల రక్షణ, మౌలిక సదుపాయాల కల్పనలో సీఎం చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.రాజీపడే ప్రసక్తే లేదు: మహిళలకు సురక్షిత నగరంగా దేశంలోనే విశాఖకి నెం.1 స్థానం రావటం గర్వకారణంగా ఉందని విశాఖ జిల్లా ఇన్ఛార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. కూటమి ప్రభుత్వం మహిళల భద్రత, రక్షణకు చేపడుతున్న చర్యలకు ప్రత్యక్ష నిదర్శనమని వ్యాఖ్యానించారు. విశాఖ నగర వాసులతోపాటు విశాఖకు వచ్చే పర్యాటకుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. ఆడబిడ్డల భద్రత, రక్షణ విషయాల్లో కూటమి ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేసారు.

# ప్రభుత్వ ప్రోత్సాహకాలతో...

- మహిళలు వ్యాపార, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి
- రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్ శైలజ

మ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో : ప్రతి మహిళ వ్యాపారవేత్తగా, పారిశ్రామికవేత్తగా ఎదిగేలా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం, రక్షణలను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్పర్సన్ డా.రాయపాటి శైలజ కోరారు. శుక్రవారం కాకినాడ జిల్లాలో పర్యటించిన రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ రాయపాటి శైలజ ఉదయం స్థానిక స్మార్ట్ సిటీ సమావేశ హాలులో ఐసిడిఎస్ విభాగం మహిళల సంక్షేమం, భద్రత, హక్కులు అంశాలపై నిర్వహించిన జిల్లాస్థాయి అవగాహనా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైయారు. అనంతరం మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, మహిళా కమీషన్ చేపడుతున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల భద్రత, రక్షణ కేవలం ప్రభుత్వం, పోలీసులు ఒక్కరిదే బాధ్యత కాదు సమాజంలో ప్రతి ఒక్కరూ ఈ బాధ్యత స్వీకరించేందుకు ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వం ఎన్ని వనరులు కల్పించినా, పోలీస్ విభాగం ద్వారా శక్తి యాప్, శక్తి టీమ్స్, మహిళా పోలీస్ స్టేషన్ వంటి ఎన్ని వ్యవస్థలు ఏర్పాటు చేసినా, మహిళలపై అక్కడక్కడా లైంగిక వేధింపులు, దాడులు ఇంకా జరుగుతునే ఉన్నాయని, అవగాహన లోపం వల్లే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని, మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా ప్రతి చోటా, వేసవి సెలవుల్లో కూడా కిశోర వికాశం వంటి కార్యక్రమాల ద్వారా గుడ్ టచ్, బాడ్ టచ్, పోక్సో, పోష్ తదితర చట్టాల గురించి బాలికలకు అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. మహిళా కమీషన్ ద్వారా ఈ అవగాహనా కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా మరింత విస్తృతంగా చేపడుతున్నాం. మహిళల రక్షణ దిశగా కమీషన్ చేపట్టిన కార్యక్రమాలు మంచి ఫలితాలనిస్తున్నాయని, ఇటీవల వెలువడిన జాతీయ స్థాయి స్వర్వేలో వైజాగ్ నగరం దేశంలో బాలికలకు అత్యంత భద్రమైన నగరాల్లో ఒకటి గాపేర్కొనడం మనందరం ఆనందించే అంశమన్నారు. కేవలం వైజాగ్ నగరమే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని ప్రతి ఊరిని ఆడ పిల్లలకు భద్రమైనదిగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా మహిళా కమీషన్ పనిచేస్తోందని, ఇందుకు అందరి సహకారం అవసరమని తెలిపారు. ముఖ్యంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఎన్జిఓ సంస్థలు మంచి విద్య, మార్కుల సాధనతో పాటు, సమాజంలో భద్రంగా ఏలా ఉండాలనే అంశంపై ఆడపిల్లలు అవగాహన




కల్పించాలని, అలాగే మగపిల్లలు బాలికలు, మహిళల పట్ల మర్యాదగా వ్యవహరించేట్లు నైతిక శిక్షణ ఇవ్వాలని కోరారు. ఆడబిడ్డలు, మహిళలపై అకృత్యాలు జరిగినపుడు, వాటిపై ధైర్యంగా ఫిర్యాదు చేసేదందుకు బాధితులు ముందుకు రావాలని, రిపోర్టింగ్ పెరిగి నేరస్తులకు శిక్షలు పడితే, నేర ప్రవృత్తి కలిగినవారికి వణుకు పుట్టించే గట్టి హెచ్చరికలుగా నిలుస్తాయని, లింగ పరమైన నేరాలు తగ్గుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వల్ల ఎక్కువ మంది మహిళలు బయటికి వచ్చి ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారని, తద్వారా మహిళా సాధికారత మరింత పెరిగి, రాష్ట్ర అర్థిక వ్యవస్థలో మహిళలు కీలక భూమిక వహిస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న రక్షణ, ప్రోత్సాహాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఛైర్ పర్సన్ డా.రాయపాటి శైలజ కోరారు.






# శాసనసభ్యులతో కూటమికి కొత్త తలనొప్పులు

## మితిమీరుతున్న శాసనసభ్యుల ప్రవర్తనలు
## కూటమి సర్కారుకు గుదిబండలుగా మారుతున్నవైనం
## మంత్రులు సైతం ఆదే తీరు వ్యవహారం

**చిన్నప్పడు కాకరకాయ్ పెద్దయ్యాక కీకరకాయఅయినట్టు తయారవుతోంది రాను రానూ ఆంధ్రప్రదేశ్లో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేల పరిస్థితి. ఇటీవలి కాలంలో వీరే అనవసర వివాదాల్లో చిక్కుకుంటున్నారో, వివాదలను కొని తెచ్చుకుంటున్నారో అర్ధి కాదు కానీ విపక్ష వైకాపాకి విమర్శల ఆయుధాలు అందిస్తూ, పార్టీకి తలనొప్పిగా మారారనటంలో సందేహం లేదు. గతంలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సెలి స్కాండల్లో ఇరుక్కుని సస్పెన్షన్కు గురయ్యారు. హెూంమంత్రి వంగలపూడి అనిత పీఏ జగదీష్ అవినీతి అక్రమాలతో సస్పెండ్ అయ్యారు. మంత్రులు కొలుసు పార్థసారథి, కొండపల్లి శ్రీనివాస్, కింజరపు అచ్చెన్నాయుడు, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్ తదితరులు వివిధ వివాదాల్లో చిక్కుకున్నారు. ఆయా ఘటనలతో అధికార పార్టీపై, ప్రభుత్వంపై ప్రతిపక్షాల నుంచి విమర్శలు ఎదురయ్యాయి.**

తాజాగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ , గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్లు చేసిన చర్యలు, వాటిపై వచ్చిన ఆరోపణలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయన్నదీ వాస్తవం. ఈ సంఘటనలపై ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాలు చెపుతున్నా.. వీరు సృష్టించిన వివాదాలు ఒక్క తెలుగుదేశం పార్టీ కి మాత్రమే కాధు ప్రజలు ఏరి కోరి తెచ్చుకున్న ప్రభుత్వ పరువుకు ప్రతిష్టకు గండి కొడుతున్నాయన్నదీ కూటమి వర్గాలే వాపోతున్న మాట వాస్తవం ,ఎమ్మెల్యేలు శృతిమించి ప్రవర్తిస్తే తగిన శిక్ష అనుభవించాల్సి ఉంటుందని చంద్ర హెచ్చరించినట్లు బైటకు వినిపిస్తున్నా... శాసనసభ్యులపై వస్తున్న ఆరోపణల పరంపరకు అంతే లేకుండా పోతుండటం గమనార్హం.



### కోనేటి ఆదిమూలం

2024 ఎన్నికల ముందు వైసీపీ నుండి టీడీపీలో చేరి కోనేటి ఆది మూలం తిరు పతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలు పొందారు. అయితే సొంత పార్టీ మహిళా నేతను బెదిరించి, ఆమెతో ప్రైవేటు హెూటల్ లో ఏకాంతంగా గడుపుతున్న వీడియోలు బయట కు వచ్చాయి. దీంతో హైదరాబాద్లో మీడియా సమా వేశం పెట్టిన మహిళ, తనను బెదిరించి బలవంతంగా లొంగ దీసు కున్నట్లు ఆమె ఆరోపించారు. తనకు లొంగకపోతే కుటుంబం మొత్తాన్ని అంతం చేస్తానని ఎమ్మెల్యే ఆదిమూలం బెదిరించారని, తప్పనిసరి పరిస్థితుల్లో అతడికి లొంగక తప్పలేదని బాధిత మహిళ తెలిపారు. తెలుగుదేశం పార్టీలో ఇలాంటి ఎమ్మెల్యేలు ఉండొద్దని బాధిత మహిళ ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాశారు. ఈ నేపథ్యంలో తెలుగు దేశం పార్టీ అధిష్టానం సీరియస్గా స్పందించి, పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ వివాదం నుంచి బైట పడినా ఇప్పటికీ ఆదిమూలం పరిస్థితి గాలిలో దీపంగా ఉంది. అటు తెలుగుదేశం పార్టీ వ్యవహారాలకి దూరంగా ఉంటున్నా... ఇటు సభలో స్వతంత్రంగా వ్యవహరించలేని పరిస్థితి.

### గాలి భానుప్రకాష్



ఇక ఏపీ మాజీ మంత్రి, ప్రధాన ప్రతిపక్ష పార్టీ వైసీపీకి చెందిన సీనియర్ మహిళ ఎమ్మెల్యే ఆర్కే రోజాపై నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ వివాదస్పద వ్యాఖ్యలు సైతం వివాదాలకు తెరలేపాయనే చెప్పాలి. మొదట్లో మాజీ మంత్రి రోజా వారి దగ్గర మూడు వేలు, వీళ్ల దగ్గర వెయ్యి రూపాయలు తీసుకున్నామే ఇప్పుడు ఆమె వెయ్యి కోట్ల రూపాయల మాటలు మాట్లాడుతున్నారు. ఇవన్నీ ఆమెకు ఎలా వచ్చాయి. ఎక్కడ నుంచి వచ్చాయో లెక్కలు తెలియాలి. ఆమెకు రెండు వేలు ఇస్తే ఏమైన చేయడానికి సిద్ధంగా ఉంటారని నాకు తెల్సిన వాళ్ళ అంటుంటారు. ఆమె చెబుతుంటది నేను నంబర్ వన్ హీరోయిన్ అని చెప్పుకుంటారు. ఆమె వన్ టూ పెట్టుకుంటారు. నాకు తెల్సినంతవరకూ ఆమె వ్యాంప్ యాక్టర్ కు ఎక్కువ.. హీరోయిన్ కు తక్కువ' అని చేసిన వ్యాఖ్యలపై రోజా మండి పడుతున్నారు.

### కొలికపూడి శ్రీనివాసరావు



టీడీపీ తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అంశం భిన్నమైనది. రాజధాని అమ రావతి ఉద్యమంలో కీలకంగా పని చేశారనే ఒకే ఒక కారణంతో కొలికపూడి శ్రీనివాసరావు టీడీపీ నుంచి కృష్ణా జిల్లా తిరువూరు అసెంబ్లీ టిక్కెట్ను చంద్రబాబు కేటాయించారు. ఆయన అనూహ్యంగా విజయం సాధించారు. అయితే ఆయన వరుస గా వివాదాలకు కేంద్రంగా ఉడటంతో పార్టీకి తలనొప్పులు తీసుకువచ్చారు. అధికారులను బెదిరించడంతో పాటు టీడీపీ క్యాడర్తోనూ ఆయన గొడవలు పడుతున్నా రని అధిష్టానానికి ఫిర్యాదులు అందాయి పార్టీ అధికారంలోకి వచ్చిన ప్పటి నుంచి నిరంతరం ఏదో ఒక వివాదంలో ఆయన ఉంటున్నారు. రైతులను కుక్కలతో పోల్చిన వ్యాఖ్యలు వివాదం అయ్యాయి. అలాగే మహిళల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఎ.కొండూరు మండలం కంభంపాడులో అక్రమ నిర్మాణమంటూ ఒక ఇంటిని ఎమ్మెల్యే దగ్గరుండి కూలగొట్టించడం తీవ్ర విమర్శలకు దారితీసింది. చిట్యాల సర్పంచిపై ఎమ్మెల్యే చిందులు వేయడం, వీఆర్ఏగా ఉన్న సర్పంచ్ భార్యతోనూ అనుచితంగా ప్రవర్తించారని ఆరోపణలు ఉన్నాయి. సర్పంచ్ భార్య పురుగుమందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించారు. అలాగే తన నియోజకవర్గంలో మద్యం బెల్ట్ షాపులను వ్యతిరేకిస్తూ సొంత పార్టీ వ్యక్తులపైనే విమర్శలు చేశయటం పార్టీలోనూ చర్చనీయాంశం అవ్వటమే కాదు. కొలికి పూడిని క్రమశిక్షణా కమిటీ ముందుకు పార్టీ పిలిపించడం గమనించదగ్గది. అయితే కొలికి పూడి వివరణలకు పార్టీ సంతృప్తి చెందిందా? లేక బహిష్కరన డిమాండ్ వచ్చినా విని ఊరుకున్నారా? అన్నది సంశయమే.



### బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ఇక శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి వివాదం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారుతోంది. ఎమ్మెల్యే దాడి ఘటనను ఫారెస్ట్ సిబ్బంది.. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఫారెస్ట్ అధికారుల వాహనాన్ని ఎమ్మెల్యే నడుపుతూ.. తమను అందులో ఎక్కించుకుని.. అర్ధరాత్రి 2 గంటల వరకు తిప్పినట్లు ఆరోపించారు. అంతేకాకుండా ఫారెస్ట్ గార్డ్ గురవయ్యపై ఎమ్మెల్యే అనుచరులు దాడి చేసినట్లు ఆరోపణలు చేశారు. వారు చెప్పింది తాము వినలేదని.. ఎమ్మెల్యే, ఆయన అనుచరులు దాడి చేశారని ఫారెస్ట్ సిబ్బంది చెబుతున్నారు. అంతేకాకుండా డిపార్ట్మెంట్ వాహనాన్ని కూడా ఎమ్మెల్యే లాక్కున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సైతం స్పందించారు. ఎమ్మెల్యే బుడ్డా ప్రమేయంపై నివేదిక ఇవ్వాలని ఆదేశించడంతో పాటు బాధ్యులపై కేసులు పెట్టాలని ఆశాలివ్వడం చెప్పుకోదగ్గది . . ప్రజా జీవితంలో ఉన్నవారు తమను తాము కంట్రోల్లో ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగుల విధి నిర్వహణను అడ్డుకునే వారు ఎలాంటి స్థాయిలో ఉన్నా.. వారిని కూటమి ప్రభుత్వం ఉపేక్షించదని పవన్ కళ్యాణ్ తీవ్ర హెచ్చరికలు చేయటం ఇప్పుడు కూటమి వర్గాలలో చర్చ నీయాంశం అవుతోంది.

ఇన్ని ఘటనల చూస్తే రాష్ట్రంలో భారీ మెజార్టీతో అధికారంలోకి వచ్చిన టీడీపీకి ఎమ్మెలే ్యలతో తలనొప్పి వచ్చి ప డు తో ం ద న ట ం లో సందేహం లేదు వరుస స ం ఘ ట న ల పై ము ఖ్య మ ం త్రి చంద్రబాబు తీవ్ర అసంతృప్తితో ఉన్నా రన్నది వాస్తవం.

ఎమ్మెల్యేలు అనవసర వివాదాల్లో చిక్కుకోవడం వల్ల పార్టీ ప్రతిష్టకు భంగం కలుగుతోందని, ఇలాంటి చర్యలను సహించబోమని ఆయన హెచ్చరించి నట్లు సమాచారం. ఈ ఎమ్మెల్యేలపై సంజాయి ్షీ తీసుకోవాలని పార్టీ వర్గాలకు ఆదేశించారు. పార్టీ అధిష్టానం ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ సంఘటనలు ప్రజాప్రతినిధులు హద్దు మీరినప్పుడు ఎదుర్కొనే పరిణామాలను స్పష్టం చేస్తున్నాయి. రాజకీయ నాయకులు, ముఖ్యంగా అధికార పార్టీలోని ఎమ్మెల్యేలు తమ వ్యవహారాల్లో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. సోషల్ మీడియా యుగంలో ఏ చిన్న తప్పు కూడా వైరల్గా మారి, పార్టీ ప్రతిష్టను, వ్యక్తిగత ఇమేజ్ను దెబ్బతీసే అవకాశం ఉంది.

**బివి రమణ 94407 40015**

### నసీర్ అహ్మద్



మరొవైపు గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ కూడా ఇలాంటి వివాదంలో చిక్కుకున్నారు. ఆయన ఓ మహిళతో వీడియో కాల్లో మాట్లాడిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. ఈ సంఘటనపై విమర్శలు రావడంతో టీడీపీ నాయకత్వం దృష్టి సారించింది. ఈ ఘటనలు రాష్ట్రంలో ప్రజల్లో, ముఖ్యంగా సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీశాయి.

### దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్



అంతెందుకు అనవసర వివాదాలు ఎమ్మెల్యేలు కొని తెచ్చుకుం టున్నారనేందుకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటే శ్వర ప్రసాద్ నోటి తీతే ఇందుకు పరాకాష్ట. తమ అభిమాన కథానాయకుడు టాలీవుడ్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్పై ఆయన అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు ఆయన గుండెల మీద పెద్ద కుంపటై కూర్చుందనటం నిస్సందేహం. ఎన్టీఆర్ నటించిన 'వార్ 2' సినిమా ప్రత్యేక స్క్రీనింగ్కు ఆహ్వానించేందుకు ఎమ్మెల్యేను ఆహ్వానిం చాలని జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయ కుడు ధనుంజ య నాయుడు సంప్రదించిన సందర్భంలో ఈ వివాదం తలెత్తింద న్నది అభిమానుల మాట. ఈ సంభా షణలో దగ్గుబాటి, ఎన్టీఆ ర్ను దూషిస్తూ, సినిమా ప్రదర్శనలను అనం తపురంలో నిలిపివేస్తామని బెదిరించినట్లు ఆడియో క్లిప్ ఒకటి సోషల్ మీడియాలో వైరల్గా మారింది. ఈ ఆడియో వైరల్ కావడంతో ఎన్టీఆర్ అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన కార్యాలయం ముందు నిరసనలు చేపట్టి, ఎమ్మెల్యే ఫ్లెక్సీలను చించివేశారు. "తమ ఓట్లతో గెలిచిన నాయకులు, తమ అభి మాన హీరోను దూషిస్తే సహించేది లేదు," అంటూ శాసనసభ్యుడి కార్యాల యాన్ని సైతం ముట్టడించారు. దీనిపై స్పందించిన దగ్గుబాటి, ఆ ఆడియో తనది కాదని, రాజకీయ కుట్రలో భాగంగా ఫేక్ ఆడియో సృష్టించారని ఈ ఆడియో క్లిప్ నకిలీదని, ఇది రాజకీయ కుట్రలో భాగమని ఎమ్మెల్యే వర్గం వాదిస్తు న్నా వాదించారు. తాను నందమూరి, నారా కుటుంబాల అభి మాని నని, ఎన్టీఆర్ అభిమానుల భావోద్వేగాలను గాయపరిచినట్లయితే క్షమాపణలు చెబుతున్నానని వీడియో సందేశం విడుదల చేసినా , అభిమా నుల ఆగ్రహం తగ్గలేదు సరికదా... ఈ అంశంపై తాము ప్రెస్మీట్ విజయవాడలో పెడతామంటే ఏపి పోలీసులు అనుమతు లు ఇవ్వలేదని, దీని వెను ప్రభుత్వం, సిఎం చంద్రబాబు ఉన్నారం టూ యావత్ ఘటనని, తిరిగి నారా- నందమూరి కుటుంబాలకు అంటించేలా వ్యవాహరం మారి పోతుంటం ఆందోళన కలించేదే. మ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, లేక పోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తీవ్రతరం చేస్తా మని హెచ్చరికపై అటు తెలుగు దేశంలోనూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవు తున్నట్టే కనిపిస్తోంది. మరోవైపు పార్టీ అంతర్గత వ్యవహారాలలో ఎన్టీఆర్ అభిమా నులు జోక్యం చేసుకుని శాసనసభ్యు లను పార్టీ నుంచి వెలి వేయాలంటూ డిమాండ్లు చేయటం కూడా ఇప్పుడు వివాదంగా మారుతోంది. ఇటు తన చితా కాలే వరకు తెలుగుదేశం పార్టీతోనే ఉంటా, అవసరమైన ప్పుడు సేవలందిస్తానంటూ సాగదీత వ్యాఖ్యలు చేసిన నటుడు ఎన్టీఆర్ మాత్రం తమ అభిమానుల వ్యవహారంపై కనీసం స్పందించక పోవటం చూస్తుంటే నిజంగానే ఆయనే వీరిని ప్రోత్సహిస్తున్నారా? అనుమానాలు కలుగుతున్నయన్నది రాజకీయ వర్గాలలో చర్చ. అంతెందుకు ఎన్టీఆర్ పేరు హెల్త్ వర్శిటీ నుంచి తొలగించినప్పుడు ఆయన స్పందించిన తీరు వైసిపికి అనుకూల మన్న భావన ఒకటైతే.. తాజా ఘటనలపై వైసిపి నేతలు, ఆ పార్టీ సానుభూతి పరులైన సిని నటులు చేస్తున్న వ్యాఖ్యలు అగ్నికి ఆజ్యం పోస్తున్నట్టే ఉన్నాయనే చెప్పాలి. అయినా జూ.నియర్ ఎన్టీఆర్ మాట మాత్రం గా కూడా మీడియా ముందుకు రాకపోవటం పట్ల ఇటు ఇండస్ట్రీ లో చర్చనీయాంశంగా కనిపిస్తోంది. మరి ఈ విషయం ఎటువైపు తిరుగు తుందో చూడాలి.



### కూన రవికుమార్



ఇక ప్రభుత్వ విప్ ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ కూడా ఇటీవల వివాదంలో చిక్కుకుని ఇబ్బందులు పడుతున్నారు. తన నియోజక వర్గ పరిధిలో కేజీబీవీ పాఠశాల మహిళా ప్రిన్సిపాల్కు అర్ధరాత్రి కాల్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. తనని ఎమ్మెల్యే కూన శారీరకంగా , మానసికంగా వేధిస్తున్నట్లు కేజీబీవీ ప్రిన్సిపల్ ఆరోపణలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ వ్యవహారం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంలో తమదైన శైలిలో స్పందించిన వైసిపి నేతలు రంగంలోకి దిగి రచ్చచేయటం ఆరంభించారు. ప్రిన్సిపల్ సౌమ్య కు అండగా నిలవటంతో పాటు కూన రవికుమార్ వేధింపులకు పాల్పడటంపై సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, పదవినుంచి తొలగించాలని డిమాండ్ చేయటం ఆరంభించారన్నది నిస్సందేహం. అయితే, కూన రవికుమార్ ఈ ఆరోపణలను ఖండిస్తూ, వివిధ కెవిబివిల ప్రిన్సిపాల్సపై వచ్చిన ఆరోపణలకు వివరణ కోరానని, తగిన విధంగా స్పందించక పోవటంతో చర్యలకు సిఫార్సులు చేసానని, తాను అర్ధరాత్రి కాల్ చేయలేదని, ఆ కాల్లో ప్రిన్సిపాల్తో పాటు మరికొందరు కూడా ఉన్నారన్న విషయం గమనించాలన్నారు. కేవలం తనని వేరొక పాఠశాలకు బదిలీ చేసినందున ఇతర ఉద్యోగులు తన స్థానంలో జాయిన్ అవ్వకుండా వారిని బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇందుకు తగ్గట్టు పలువురు ప్రిన్సిపాల్స్ , ఎమ్మెల్యేపై ఎఉద్దేశ పూర్వకంగా అసత్య ప్రచారం జరుగుతోందని ప్రిన్సిపాల్ ప్రవర్తన తొలినుంచి వివాదస్పదమేనని చెప్పడం గమనార్హం. . ఈ ఆరోపణలపై విపక్షం ఒత్తిడి ఆయనపై పెరుగుతోందన్నది. ఈ అంశాలను ఆమె ఎస్సీ కమిషన్ దగ్గర లేవనెత్తడం సమస్యను మరింత గంభీరతతో నిలిపింది

# మేకిన్ ఇండియా కోసం రండి

### ప్రపంచం కోసం తయారుచేయండి ప్రధాని మోదీ



టోక్యో: ప్రధాని నరేంద్ర మోదీ జపాన్లో పర్యటిస్తున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా భారత్–జపాన్ సంయుక్త ఆర్థిక సదస్సులో ఆయన ప్రసంగించారు. మేకిన్ ఇండియా కోసం రావాలని.. ప్రపంచం కోసం తయారీ చేపట్టాలని ఈ సందర్భంగా ప్రధాని మోదీ వ్యాపారవేత్తలకు పిలుపునిచ్చారు. సెమీకండక్టర్ల పరిశ్రమల నుంచి స్టార్టప్ల వరకూ జపాన్ భారత్కు అత్యంత కీలక భాగస్వామిగా ఉందని ప్రధాని పేర్కొన్నారు. జపాన్ సంస్థలు భారత్లో 40 బిలియన్ డాలర్లకుపైగా పెట్టుబడులు పెట్టాయని గుర్తుచేశారు. "80 శాతం కంపెనీలు భారత్లో తమ సంస్థలను విస్తరించాలని కోరుకుంటున్నాయి. 75 శాతం కంపెనీలు ఇప్పటికే లాభాల్లో ఉన్నాయి. భారత్లో మూలధనం ఎన్నో రెట్లు పెరుగుతోంది. గత 11 ఏళ్లలో భారత్లో గతంలో ఎన్నడూ లేని మార్పులు చోటుచేసుకున్నాయి. రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, విధానాల్లో పారదర్శకత వచ్చాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ భారత్. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుంది" అని మోదీ పేర్కొన్నారు. ఈ పర్యటనలో భాగంగా జపాన్ ప్రధాని ఇషిబాతో మోదీ భేటీ కానున్నారు. ఏఐ, సెమీ కండక్టర్లు, బుల్లెట్ రైలు, పెట్టుబడులే అజెండాగా వీరి మధ్య ద్వైపాక్షిక చర్చ జరగనుంది. అక్కడి నుంచి ప్రధాని మోదీ నేరుగా చైనా వెళ్లనున్నారు. ఆగస్టు 31, సెప్టెంబరు 1వ తేదీల్లో తియాంజిన్ వేదికగా జరిగే షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సదస్సులో ఆయన పాల్గొంటారు. 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్–చైనా సైనికుల మధ్య ఘర్షణల అనంతరం ప్రధాని మోదీ చైనాను సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి.

**ఐపీఎల్ నుంచి నిషేధం :** కట్చేస్తే.. 39 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్సర్లతో ఊచకోత హండ్రెడ్ లీగ్ 2025 ఇప్పుడు చివరి రౌండ్కు చేరుకుంది. ఈ సీజన్లో చివరి మ్యాచ్ ఆగస్టు 31న జరుగుతుంది. అంతకుముందు, సదరన్ బ్రేవ్ వర్సెస్ వెల్ష్ ఫైర్ మధ్య జరిగిన చివరి లీగ్ మ్యాచ్లో, ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు సహ యజమాని అయిన జిఎం ఆర్ గ్రూప్ జట్టు సదరన్ బ్రేవ్ విజయంతో ఈ లీగ్కు వీడ్కోలు పలికింది. ఇంగ్లాండ్ ఓపెనింగ్ బ్యాటర్ ఈ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో నిషేధించబడిన ఈ ఆటగాడు 11 బౌండరీలు కొట్టడం ద్వారా తన జట్టుకు అద్భుతమైన విజయాన్ని అందించాడు. ఈ సమయంలో, వెల్ష్ ఫైర్ వికెట్ కీపర్ బ్యాట్స్మన్ టామ్ కోహ్లర్ ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ కూడా జట్టుకు సహాయం చేయలేదు.

**జాసన్ రాయ్ బీభత్సం :** గత కొన్ని సంవత్సరాలుగా ఇంగ్లాండ్ జట్టుకు దూరంగా ఉన్న బ్యాటర్ జాసన్ రాయ్, ది హండ్రెడ్ 2025 చివరి లీగ్ మ్యాచ్లో తుఫాన్ హాఫ్ సెంచరీ సాధించాడు. వెల్ష్ ఫైర్తో జరిగిన మ్యాచ్లో కేవలం 39 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్సర్లతో 70 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్ సహాయంతో, సదరన్ బ్రేవ్ 100 బంతుల్లో 7 వికెట్లకు 167 పరుగులు చేసింది. ఈ సీజన్లో కోల్కతా నైట్ రైడర్స్ తరపున ఆడిన జాసన్ రాయ్ చేసిన తొలి అర్ధ సెంచరీ ఇది. అతనితో పాటు, లూయిస్ డు ప్లూయ్ 21 బంతుల్లో 30 పరుగులు చేశాడు. వెల్ష్ ఫైర్ తరపున డేవిడ్ పేన్, రిలే మెరెడిత్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. లక్ష్యాన్ని ఛేదించే సమయంలో వెల్ష్ ఫైర్ చాలా పేలవమైన ఆరంభాన్ని పొందింది. 168 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో వెల్ష్ ఫైర్ జట్టుకు తొలి ఇన్నింగ్స్ చాలా దారుణంగా ఉంది. ఆ జట్టులో నాలుగు వికెట్లు కేవలం 51 పరుగులకే పడిపోయాయి. ఆ తర్వాత, వికెట్ కీపర్ కం బ్యాట్స్మన్ టామ్ కోహ్లర్–కాడ్మోర్ జట్టును విజయపథంలో నడిపించడానికి తన వంతు ప్రయత్నం చేశాడు. కానీ అతను ఫలమయ్యాడు. అతను 46 బంతుల్లో 3 ఫోర్లు, 7 సిక్సర్లతో 84 పరుగులు చేసి ఫాస్టెస్ట్ ఇన్నింగ్స్ ఆడాడు. అతనితో పాటు, బెన్ కెల్లావే 20 బంతుల్లో 33 పరుగులు చేశాడు. ఇది కాకుండా, ఏ బ్యాటర్ కూడా క్రీజులో నిలవలేకపోయాడు. ఈ విధంగా, వెల్ష్ ఫైర్ జట్టు 100 బంతుల్లో 6 వికెట్లకు 163 పరుగులు మాత్రమే చేసి 4 పరుగుల తేడాతో మ్యాచ్ను ఓడిపోయింది. క్రెయిగ్ ఓవర్టన్ సదరన్ బ్రేవ్ తరపున అద్భుతంగా బౌలింగ్ చేసి 20 బంతుల్లో 22 పరుగులకు మూడు వికెట్లు పడగొట్టాడు. జోర్డాన్ థామ్సన్ రెండు వికెట్లు పడగొట్టాడు.

# బీసీసీఐ చీఫ్ రాజీనామా

**● తాత్కాలిక ప్రెసిడెంట్గా రాజీవ్ శుక్లా? ● రాబోయే ఎన్నికలు జరిగే వరకు శుక్లానే బోర్డుకు చీఫ్గా కొనసాగే అవకాశం!**



భారత క్రికెట్ నియంత్రణ మండలి లో కీలక మార్పులు జరిగినట్లు తెలుస్తోంది. బీసీసీఐ చీఫ్ రొజర్ బిన్నీ తన పదవికి రాజీనామా చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఆయన స్థానంలో బోర్డు ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్న రాజీవ్ శుక్లా తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. రాబోయే ఎన్నికలు జరిగే వరకు శుక్లానే బోర్డుకు చీఫ్గా కొనసాగే అవకాశం ఉంది. ఓ జాతీయ మీడియా నివేదిక ప్రకారం, "బుధవారం జరిగిన బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో రాజీవ్ శుక్లా యాక్టింగ్ చీఫ్గా బాధ్యతలు స్వీకరించినట్లు తెలుస్తోంది. ఇన్నాళ్లు టీమ్ ఇండియాకు డ్రీమ్ 11 స్పాన్సర్గా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఈ నెల ప్రారంభంలో డ్రీమ్ 11 నిష్క్రమించిది. దీనితో కొత్త లీడ్ స్పాన్సర్ ఎంపికపై చర్చించడమే ప్రధాన ఎజెండాగా ఈ సమావేశం నిర్వహించినట్లు తెలుస్తోంది. వాస్తవానికి సెప్టెంబర్ 9న ఆసియా కప్ ప్రారంభం కానుంది. అంటే గట్టిగా రెండు వారాలు కూడా గడువు లేదు. ఈ తరుణంలో టీమ్ ఇండియాకు కొత్త స్పాన్సర్ను బోర్డులోకి తీసుకోవడం పెద్ద సవాలు కానుంది."మాకు కొత్త స్పాన్సర్ను ఎంపిక చేసేందుకు కనీసం రెండు వారాల సమయం కూడా లేదు. అయినా మేము ప్రయత్నిస్తున్నాం. కొత్త టెండర్ ప్రకటించడం, చట్టపరమైన ప్రక్రియలను పూర్తి చేయడం, సాంకేతిక అంశాలను నిర్వహించడం మొదలుగు వాటికి సమయం కావాలి. మేము ఆసియా కప్ కోసం స్వల్పకాలిక స్పాన్సర్ కోసం చూడడం లేదు. 2027 అక్టోబర్–నవంబర్లో జరగనున్న ప్రపంచ వన్డే ప్రపంచ కప్ వరకు అంటే రెండున్నర ఏళ్లపాటు టీమ్ ఇండియాకు ఉపయోగపడే స్పాన్సర్ కోసం చూస్తున్నాం" అని అపెక్స్ కౌన్సిల్ తెలిపింది. కొత్త జాతీయ క్రీడా పాలనా చట్టం ఆగస్టు ప్రారంభంలో పార్లమెంట్లో ఆమోదం పొందింది. అయితే ఈ చట్టం అమల్లోకి రావడానికి ఇంకా నాలుగైదు నెలలు పడుతుంది. కనుక ప్రస్తుత నిబంధనల ప్రకారం, బీసీసీఐ తన వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించాల్సి ఉంటుంది. అలాగే సెప్టెంబర్లో ఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుంది. లోధా కమిటీ సిఫార్సులపై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. దీని ఆధారంగా రూపొందించిన రాజ్యాంగం ప్రకారమే ప్రస్తుతం బీసీసీఐ పని చేస్తోంది. అందువల్ల బీసీసీఐ లేదా ఏదైనా రాష్ట్ర సంఘం ఎన్నికలు జరగాల్సి ఉంటే, అవి ప్రస్తుత నిబంధనల ప్రకారమే జరుగుతాయి. లోధా కమిటీ సిఫార్సుల ప్రకారం, ఆఫీస్ బేరర్ వయస్సు 70 ఏళ్లకు మించరాదు. అయితే కొత్త చట్టం ప్రకారం, వీరికి కొంత మినహాయింపు ఉంది. అంతర్జాతీయ పాలక మండలి చట్టాలు, ఉపచట్టాలు అనుమతిస్తే 70–75 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారు కూడా ఎన్నికల్లో పోటీ చేయవచ్చు. నిబంధనల ప్రకారం, ఆఫీసు బేరర్లు 9 తొమ్మిది సంవత్సరాలు లేదా వరుసగా 6 సంవత్సరాల పాటు పదవిలో ఉంటే, తరువాత వారు రాజీనామా చేయాల్సి ఉంటుంది. 'బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ పదవీ విరమణ చేయాల్సి వస్తే, రాష్ట్ర సంఘాలు కూడా దానిని అంగీకరించాల్సి ఉంటుంది" అని సదరు నివేదిక పేర్కొంది.

# పుజారా రిటైర్మెంట్



టీమ్ఇండియా సీనియర్ ప్లేయర్ ఛతేశ్వర్ పుజారా సడెన్గా అంతర్జాతీయ క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్లు ఇటీవల ప్రకటించాడు. ఈ నెల 24న తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. అయితే తాజాగా తన రిటైర్మెంట్కు గల కారణాన్ని వెల్లడించాడు. మరి పుజారా ఏం చెప్పాడంటే?"నేను యూకేలో (ఇంగ్లాండ్తో టెస్టు సిరీస్లో బ్రాడ్కాస్టింగ్ డ్యూటీలో భాగంగా) ఉన్నప్పుడు క్రికెట్లో కొనసాగాలనే అనుకున్నాను. కానీ ఇంటికి వచ్చిన తర్వాత రంజీ ట్రోఫీకి రెడీ అవ్వడానికి ముందు, ఫ్యామిలీ మెంబర్స్, మిత్రులు, సహచరులతో నేను ఈ విషయం గురించి మాట్లాడాలనుకున్నాను. నేను ఈ రంజీ సీజన్లో ఆడితే జట్టులో పక్కా స్థానం సంపాదిస్తానని నాకు తెలుసు. కానీ ఈ సీజన్ మొత్తం ఆడతానని మాత్రం వందకు వంద శాతం నమ్మకంతో లేను" అని పుజారా వివరించాడు."అందుకే నేను రిటైర్మెంట్ ఇవ్వడానికి ఇదే కరెక్ట్ టైమ్ అని అనుకున్నాను. అంతేకాదు నేను తప్పుకుంటే, సౌరాష్ట్ర జట్టులో నా బదులుగా ఇంకో యువ ప్లేయర్కు అవకాశం లభిస్తుందని ఆలోచించాను. మా నాన్న అరవింద్ పుజారానే నాకు ఆదర్శం. అలాగే మా అమ్మకు కూడా థాంక్స్" అంటూ పుజారా ఎమోషనల్ అయ్యాడు. ఈ క్రమంలోనే వాళ్ల అమ్మతో తనకు ఉన్న అనుబంధాన్ని కూడా అతడు గుర్తు చేసుకున్నాడు. "నేను 17 సంవత్సరాలప్పుడే మా అమ్మను కోల్పోయా. నన్ను తను ఓ మంచి మనిషిలా చూడాలని అనుకుంది. అలాగే నా భార్య పూజ కూడా నాకోసం చాలా చేసింది. ఆమె ఏకంగా నా క్రికెట్ జర్నీపై పుస్తకమే రాసింది" అని పుజారా పేర్కొన్నాడు.

**ఫస్ట్ క్లాస్ కెరీర్ :** 2005లో ఫస్ట్ క్లాస్ క్రికెట్లోకి అడుగుపెట్టిన పూజారా, దాదాపు 20 ఏళ్ల సుదీర్ఘ కెరీర్లో ఎన్నో రికార్డులు సృష్టించారు. మొత్తం 278 ఫస్ట్ క్లాస్ మ్యాచ్లలో 21,301 పరుగులు చేశారు. వాటిలో 66 సెంచరీలు ఉన్నాయి. సగటు 51.8. సౌరాష్ట్ర తరపున మాత్రమే 7,774 పరుగులు సాధించారు. వాటిలో 25 సెంచరీలు ఉన్నాయి. బెస్ట్ ఇన్నింగ్స్ స్కోర్లు జట్టును ముందుకు నడిపించడమే కాకుండా, యువ ఆటగాళ్లకు కూడా ప్రేరణగా నిలిచాయి.

**ఇంటర్నేషనల్ కెరీర్ :** 2010లో ఆస్ట్రేలియాతో టెస్టులో అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత టెస్టుల్లో భారత్కు కీలక ఆటగాడిగా ఎదిగాడు. 'పుజారా ఉన్నాడంటే భరోసా ఉన్నట్లే' అనేలా టెస్టుల్లో తనదైన ముద్రవేశాడు. టీమ్ఇండియా తరపున 100 టెస్టు మ్యాచ్లు ఆడిన అతికొద్ది మంది క్రికెటర్లలో పుజారా ఒకడు. సుదీర్ఘ కాలం కెరీర్లో పుజారా 103 టెస్టుల్లో టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించాడు. 43.61 యావరేజ్తో మొత్తం 7195 పరుగులు చేశాడు.

ఇందులో 19 సెంచరీలు, 3 డబుల్ సెంచరీలు ఉన్నాయి. 35హాఫ్ సెంచరీలు కూడా బాదాడు. అతడి అత్యధిక స్కోర్ 206 పరుగులు. 2012లో ఇంగ్లాండ్పై పూజారా ఈ స్కోర్ సాధించాడు. ఇక 2023 జూన్లో పుజారా అంతర్జాతీయంగా ఆఖరి మ్యాచ్ ఆడాడు. 2023 ఫైనల్లో ఆడిన పుజారా (14, 27) పరుగులు చేశాడు.

# దుబాయ్ వెళ్లేందుకు ఐదుగురు ప్లేయర్లకు బిసిసిఐ నో

**● సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ 2025 మొదలు**
**● సెప్టెంబర్ 10న యూఏఈతో టీమిండియా తొలి మ్యాచ్**
**● సెప్టెంబర్ 4న దుబాయ్కు టీమిండియా ప్లేయర్లు**



న్యూఢిల్లీ : యూఏఈ వేదికగా ఆసియా కప్ 2025 సెప్టెంబర్ 9 నుంచి మొదలు కానుంది. టోర్నీ మొదటి మ్యాచ్లో అఫ్గానిస్తాన్, హాంకాంగ్ టీమ్స్ తలపడనున్నాయి. టీమిండియా తన తొలి మ్యాచ్ను సెప్టెంబర్ 10న యూఏఈతో ఆడనుంది. ఆసియా కప్ కోసం బీసీసీఐ ఇప్పటికే 15 మందితో కూడిన జట్టును ప్రకటించగా.. అందరూ టోర్నీ కోసం సన్నద్ధమవుతున్నారు. మెగా టోర్నీ కోసం టీమిండియా ప్లేయర్లు సెప్టెంబర్ 4న దుబాయ్కు వెళ్లనున్నారు. సెప్టెంబర్ 5న ఐసీసీ అకాడమీలో ప్రాక్టీస్ సెషన్ ఉంటుంది. అయితే ఆసియా కప్ 2025 కు ఎంపికైన స్టాండ్బై ప్లేయర్లు ప్రధాన జట్టుతో పాటు దుబాయ్కు వెళ్లరని బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు. టోర్నీలో ఎవరైనా గాయపడితే.. అతడి స్థానంలో స్టాండ్బై ప్లేయర్ (భర్తీ చేసే ఆటగాడు) అప్పటికప్పుడు దుబాయ్ చేరుకుంటారని చెప్పారు. ఆసియా కప్ కోసం ఎంపికైన ప్లేయర్స్ తమ ప్రాంతాల నుంచే నేరుగా దుబాయ్కు వెళ్తారని, యూఏఈలోనే అందరూ కలుసుకుంటారని సదరు బీసీసీఐ అధికారి చెప్పుకొచ్చారు. యశస్వి జైస్వాల్, వాషింగ్టన్ సుందర్, ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్ స్టాండ్బై ప్లేయర్లుగా ఎంపికైన విషయం తెలిసిందే. 2025 ఆసియా కప్ స్క్వాడ్లో 17 మంది ఆటగాళ్లకు అవకాశం ఉన్నా.. బీసీసీఐ మాత్రం 15 మందినే ఎంపిక చేసింది. ఓపెనర్లుగా అభిషేక్ శర్మ, సంజు శాంసన్, శుభ్మన్ గిల్ ఎంపికయ్యారు. వీరిలో ఎవరైనా గాయపడితే.. అప్పటికప్పుడు యశస్వి జైస్వాల్ దుబాయ్ వెళ్తాడు. ఆల్రౌండర్గా అక్షర్ పటేల్ స్థానంలో వాషింగ్టన్ సుందర్ వెళ్తాడు. పేసర్లు జస్ప్రీత్ బుమ్రా, అర్ష్దీప్ సింగ్, హర్షిత్ రాణాలకు గాయం అయితే.. ప్రసిద్ధ్ కృష్ణకు అవకాశం దక్కుతుంది.

# డైమండ్ లీగ్ రన్నరప్గా నీరజ్ చోప్రా



భారత జావెలిన్ స్టార్, రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత నీరజ్ చోప్రా జూరిచ్ డైమండ్ లీగ్లో రన్నరప్గా నిలిచాడు. స్విట్జర్లాండ్లో జరిగిన డైమండ్ లీగ్లో జర్మనీ స్టార్ ప్లేయర్ జూలియన్ వెబర్ (91.51) విజేతగా అవతరించాడు. ఫైనల్స్లో 85.01 మీటర్ల దూరం జావలిన్ను విసిరిన నీరజ్, రెండో స్థానం కైవసం చేసుకున్నాడు. ట్రినిడాడ్ అండ్ టొబాగోకు చెందిన, కెషోర్న్ వాల్కాట్ 84.95 మీటర్లతో మూడోస్థానంతో సరిపెట్టుకున్నాడు.

**3 ప్రయత్నాల్లో ఫౌల్! :** వెబర్ తొలి ప్రయత్నంలో 91.37 మీటర్లు, రెండో ప్రయత్నంలో 91.51 మీటర్లు విసిరి ఆశ్చర్యపరిచాడు. అయితే తొలి ప్రయత్నంలో 84.35 మీటర్లు, రెండో ప్రయత్నంలో 82 మీటర్లు బల్లెం విసిరిన నీరజ్, తర్వాత 3 ప్రయత్నాల్లో ఫౌల్ అయ్యాడు. తన చివరి ప్రయత్నంలో 85.01 మీటర్లు విసిరి రెండో స్థానానికి చేరాడు. చివరి రౌండ్ వరకు రెండో స్థానంలో ఉన్న కెషోర్న్ వాల్కాట్ చివరి ప్రయత్నంలో 78.30 మీటర్లే విసరడంతో నీరజ్ రన్నరప్గా నిలిచాడు.

**వరల్డ్ నెం.1 నీరజ్ :** ప్రస్తుతం వరల్డ్ ర్యాంకింగ్లో నంబర్ వన్గా ఉన్న నీరజ్ చోప్రా, 2022లో జరిగిన జూరిచ్ డైమండ్ లీగ్ ఫైనల్లో తొలిసారి విజేతగా అవతరించాడు. 2023, 2024లో జరిగిన ఫైనల్లో కూడా రెండో స్థానంలో నిలిచాడు. ఈ సీజన్లో జరిగిన దోహా డైమండ్ లీగ్లో నీరజ్ తొలిసారి 90 మీటర్ల మార్కు అందుకున్నాడు. వరల్డ్ ర్యాంకింగ్లో మూడో స్థానంలో ఉన్న జూలియన్ వెబర్కు (91.51) ఇదే కెరీర్ బెస్ట్ ప్రదర్శన. అంతకుముందు అతడు అత్యుత్తమ ప్రదర్శన 91.06 మీటర్లుగా ఉంది.

చాలా సంతోషంగా ఉన్నాను: చోప్రా అయితే నీరజ్ చోప్రా మీడియాతో మాట్లాడారు. ఇది చెత్త ప్రదర్శనేం కాదని చెప్పాడు. కానీ ప్రపంచ ఛాంపియన్ షిప్కు సమయం దగ్గర పడుతుందని కాబట్టి తాను ఇంకా బల్లెం దూరంగా విసరాలని అన్నాడు. చివరి ప్రయత్నంలో 85.01 మీటర్లు విసిరి రెండో స్థానానికి చేరుకున్నానని చెప్పాడు. కానీ జూలియన్ వెబర్ ఈరోజు చాలా దూరం విసిరినందుకు తాను చాలా సంతోషంగా ఉన్నానని పేర్కొన్నాడు.

**నేను కాస్త శిక్షణ పొందాలి:** నీరజ్ వెబర్ 91.51 మీటర్లు విసరడం నిజంగా మంచి ప్రదర్శన అని కొనియాడాడు. తాను ఇంకా కొంచెం శిక్షణ పొందాలని తెలిపారు. ప్రపంచ ఛాంపియన్షిప్ల సందర్భంగా (సెప్టెంబర్ 13–21) టోక్యోలో ప్రతిదీ భిన్నంగా ఉంటుందని అన్నాడు. జూలియన్ వెబర్ తనకు మంచి స్నేహితుడు అని చెప్పాడు. అతడు బాగా రాణిస్తున్నప్పుడు, ఒకరినొకరు నెట్టుకున్నప్పుడు తాను ఎల్లప్పుడూ సంతోషంగా ఉంటానని అన్నాడు.

**టోక్యోకు నా ఫ్రెండ్స్ వస్తున్నారు :** టోక్యోలో నన్ను ఉత్సాహపరిచేందుకు భారతదేశం నుంచి కొంతమంది స్నేహితులు వస్తారని తెలిపాడు. తనకు అక్కడ నివసించే కొంతమంది స్నేహితులు ఉన్నారని, ప్రధాన ఛాంపియన్షిప్లో, గోల్డెన్ త్రోల కంటే చాలా ముఖ్యమైనదని చెప్పాడు. కాబట్టి పతకం గెలవడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పుకొచ్చాడు.

# నేషన్స్ కప్లో భారత్కు తొలి సవాల్ -తజికిస్తాన్తో పోరుకు సిద్ధం

ఇండియన్ సూపర్ లీగ్ భవిష్యత్తుపై అనిశ్చితి కారణంగా 23 మంది సభ్యుల జట్టులోని క్లబ్లు ఎదుర్కొంటున్న గందరగోళానికి దూరంగా, శుక్రవారం తజికిస్తాన్లోని హిసోర్లో జరిగే తొలి నేషన్స్ కప్లో సహ–ఆతిథ్య తజికిస్తాన్తో భారత్ తన ప్రచారాన్ని ప్రారంభించింది. అక్టోబర్ 9 మరియు 14 తేదీల్లో సింగపూర్తో జరిగే అత్యంత కీలకమైన ఆసియా కప్ క్వాలిఫైయింగ్ రౌండ్ మ్యాచ్లకు సన్నాహకంగా, ఎక్కువగా మధ్య ఆసియా దేశాలతో కూడిన ఎనిమిది దేశాల టోర్నమెంట్ను తీసుకుంటున్నందున, కొత్తగా నియమితులైన ప్రధాన కోచ్ ఖలీద్ జమిల్ పని నిలిపివేయబడింది. జమిల్ కూడా మోహన్ బగన్ సూపర్ జెయింట్ ఆటగాళ్లు లేకుండానే ఇక్కడికి రావలసి వచ్చింది, వీరిలో ఏడుగురిని టోర్నమెంట్ ఖచ్చితంగా అంతర్జాతీయ మ్యాచ్ విండో పరిధిలోకి రానందున క్లబ్ విడుదల చేయలేదు. 23 మంది ఆటగాళ్లందరూ %ఖూా% క్లబ్ల నుండి వచ్చారు, వీరిలో కొందరు జూలై 11న నిర్వాహకులు, , 2010లో ఆల్ ఇండియా ఫుట్బాల్ ఫెడరేషన్ తో సంతకం చేసిన మాస్టర్ రైట్స్ అగ్రిమెంట్ పునరుద్ధరణ కాకపోవడంతో టాప్–టైర్ లీగ్ను నిలిపివేసిన తర్వాత వారి మొదటి జట్ల చెల్లింపులు లేదా కార్యకలాపాలను నిలిపివేశారు. భారతదేశం గ్రూప్ %దీ%లో ఉంచబడింది మరియు శుక్రవారం తర్వాత, వారు సెప్టెంబర్ 1న ఇరాన్తో మరియు సెప్టెంబర్ 4న ఆఫ్ఘనిస్తాన్తో తలపడతారు. గ్రూప్ %ూా%లో, సహ–ఆతిథ్య జట్లు ఉజ్బెకిస్తాన్, కిర్గిజ్ రిపబ్లిక్, తుర్క్మెనిస్తాన్ మరియు ఒమన్ ఉన్నాయి. ప్రతి గ్రూప్లోని అగ్ర జట్లు ఫైనల్లో ఒకదానితో ఒకటి ఆడతాయి, అయితే రెండవ స్థానంలో ఉన్న రెండు జట్లు సెప్టెంబర్ 8న జరిగే మూడవ స్థానంలో జరిగే మ్యాచ్లో తలపడతాయి. టోర్నమెంట్కు ముందు బెంగళూరులో తన జట్టు 10 రోజుల సన్నాహక శిబిరంతో జమీల్ సంతృప్తి చెందాడు. నేషన్స్ కప్ కోసం మేము మంచి సన్నాహాలను కలిగి ఉన్నాము. ఇక్కడికి రాకముందు ప్రతి ఆటగాడూ కష్టపడి పనిచేశాడు. ఈ టోర్నమెంట్లో పాల్గొనడం మాకు చాలా ఆనందంగా ఉంది" అని అతను మ్యాచ్కు ముందు జరిగిన విలేకరుల సమావేశంలో అన్నారు. భారతదేశం మరియు తజికిస్తాన్ గతంలో ఐదుసార్లు తలపడ్డాయి, మధ్య ఆసియా దేశం మూడుసార్లు గెలిచింది. తజికిస్తాన్పై బ్లూ టైగర్స్ సాధించిన ఏకైక విజయం ఛాలెంజ్ కప్ 2008 ఫైనల్లో వచ్చింది, అక్కడ భారతదేశం పర్షియన్ లయన్స్ను 4–1 తేడాతో ఓడించింది. ఆ ఫలితం 18 సంవత్సరాల క్రితం, మరియు తజికిస్తాన్ ఇప్పుడు భిన్నమైన జట్టు. ప్రత్యర్థులు భారతదేశానికి ర్యాంకింగ్స్లో 133వ స్థానం కలిగించే ముప్పుల గురించి జమిల్కు పూర్తిగా తెలుసు, కానీ బ్లూ టైగర్స్ వారి స్వంత ఆటను ఆడటంపై ఎక్కువ దృష్టి పెట్టాడు. "అవును, వారి గురించి మాకు తెలుసు (తజికిస్తాన్). వారు బలమైన జట్టు మరియు ఇటీవల బాగా రాణించారు. కానీ మనం మన స్వంత ఆటపై దృష్టి పెట్టాలి మరియు మానసికంగా సిద్ధంగా ఉండాలి" అని జమిల్ అన్నారు."మేము ఒక యూనిట్గా ఆడటం మరియు ప్రతి మ్యాచ్ను మెరుగుపరుచుకోవడం చాలా ముఖ్యం. ఈ ప్రక్రియకు సమయం పడుతుంది. భవిష్యత్ మ్యాచ్ల కోసం బలమైన యూనిట్ను నిర్మించడానికి జూనియర్లు మరియు సీనియర్లు ఇద్దరిపై దృష్టి పెట్టాలనుకుంటున్నాము." భారత ప్రధాన కోచ్ జట్టులో సానుకూలతను వ్యాప్తి చేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. "మనం కొత్తగా ఆలోచించాలి, సానుకూలంగా ఆలోచించాలి. అవును, ఇది మంచి జట్టుతో జరిగే ఆట, కానీ మనం తదనుగుణంగా సిద్ధం కావాలి మరియు ఒకే ఒక విషయం గురించి ఆలోచించాలి – సానుకూల ఫలితం. ఆటగాళ్లందరూ బాధ్యత తీసుకోవాలి. ఈ సవాలును స్వీకరించడానికి మేము సిద్ధంగా ఉన్నామని నేను భావిస్తున్నాను." విలేకరుల సమావేశంలో తన కోచ్తో కలిసి వచ్చిన భారత గోల్ కీపర్ హృతిక్ తివారీ మాట్లాడుతూ, "గత కొన్ని



వారాలుగా మేము తీవ్రంగా శిక్షణ పొందాము మరియుఈ టోర్నమెంట్లో పాల్గొనడం మాకు చాలా ఆనందంగా ఉంది" అని అతను మ్యాచ్కు ముందు జరిగిన విలేకరుల సమావేశంలో అన్నారు. భారతదేశం మరియు తజికిస్తాన్ గతంలో ఐదుసార్లు తలపడ్డాయి, మధ్య ఆసియా దేశం మూడుసార్లు గెలిచింది. తజికిస్తాన్పై బ్లూ టైగర్స్ సాధించిన ఏకైక విజయం ఛాలెంజ్ కప్ 2008 ఫైనల్లో వచ్చింది, అక్కడ భారతదేశం పర్షియన్ లయన్స్ను 4–1 తేడాతో ఓడించింది. ఆ ఫలితం 18 సంవత్సరాల క్రితం, మరియు తజికిస్తాన్ ఇప్పుడు భిన్నమైన జట్టు. ప్రత్యర్థులు భారతదేశానికి ర్యాంకింగ్స్లో 133వ స్థానం కలిగించే ముప్పుల గురించి జమిల్కు పూర్తిగా తెలుసు, కానీ బ్లూ టైగర్స్ వారి స్వంత ఆటను ఆడటంపై ఎక్కువ దృష్టి పెట్టాడు. "అవును, వారి గురించి మాకు తెలుసు (తజికిస్తాన్). వారు బలమైన జట్టు మరియు ఇటీవల బాగా రాణించారు. కానీ మనం మన స్వంత ఆటపై దృష్టి పెట్టాలి మరియు మానసికంగా సిద్ధంగా ఉండాలి" అని జమిల్ అన్నారు."మేము ఒక యూనిట్గా ఆడటం మరియు ప్రతి మ్యాచ్ను మెరుగుపరుచుకోవడం చాలా ముఖ్యం. ఈ ప్రక్రియకు సమయం పడుతుంది. భవిష్యత్ మ్యాచ్ల కోసం బలమైన యూనిట్ను నిర్మించడానికి జూనియర్లు మరియు సీనియర్లు ఇద్దరిపై బెంగళూరులోని మా శిబిరం %జూఖీూా% నేషన్స్ కప్కు సిద్ధం కావడానికి మాకు 10 రోజుల కఠినమైన సమయాన్ని ఇచ్చింది. ఈ టోర్నమెంట్లో ఆడటానికి ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా ఉన్నారని మరియు వారి ఉత్తమంగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను."

# క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్ పోటీలకు ఎంపికైన.విజ్ఞాన్ నిరుల విద్యార్థినులు

### పోటీల్లో పాల్గొననున్న 30 మంది విద్యార్థులు



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ భవిష్యత్ సాంకేతికతలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముందంజలో నిలిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "అమరావతి క్వాంటమ్ వ్యాలీ"ని ప్రారంభించారు. ఈ క్రమంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీ ఎస్ ఎస్ సి హెచ్ఇ ,సంయుక్తంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్–2025 ను నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా, జేఎన్టీయూకే విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గుంటూరులోని విజ్ఞాన్ నిరుల ఇన్స్టిట్యూట్ లక్ష్మణ్ నారాయణ కూడా ప్రసంగించి పాల్గొన్న విద్యార్థుల ఉత్సాహాన్ని అభినందించారు. ఈ హ్యాకథాన్లో నెట్వర్క్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్ వంటి ఆధునిక రంగాలకు సంబంధించిన సమస్యలు ఇవ్వబడ్డాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన బృందాలు రాష్ట్ర స్థాయి ఏపీ క్యూహెచ్–2025 పోటీలకు పంపించనున్నారు. ఈ సందర్భంగా, ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాధిక విజేతలతో పాటు ఎంపికైన బృందాలను అభినందించి, రాబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించాలని ప్రోత్సహించారు. ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఫర్ ఉమెన్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్నల్ హ్యాకథాన్ పోటీలు నిర్వహించారు. మొత్తం 30 మంది విద్యార్థినులు వివిధ విభాగాల నుండి చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాధిక ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ హ్యాకథాన్ లు విద్యార్థినుల తార్కిక ఆలోచన, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలకు అనుగుణంగా మలచుకునే సామర్థ్యాన్ని పెంపొందించడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు ధైర్యంగా సృజనాత్మక సవాళ్లను స్వీకరించాలని ప్రోత్సహించారు. డీన్ డాక్టర్ వి. లక్ష్మణ్ నారాయణ కూడా ప్రసంగించి పాల్గొన్న విద్యార్థుల ఉత్సాహాన్ని అభినందించారు. ఈ హ్యాకథాన్లో నెట్వర్క్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్ వంటి ఆధునిక రంగాలకు సంబంధించిన సమస్యలు ఇవ్వబడ్డాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన బృందాలు రాష్ట్ర స్థాయి ఏపీ క్యూహెచ్–2025 పోటీలకు పంపించనున్నారు. ఈ సందర్భంగా, ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాధిక విజేతలతో పాటు ఎంపికైన బృందాలను అభినందించి, రాబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమాన్ని %ూరాజ% డాక్టర్ సత్య సందీప్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్స్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు మరియు స్టూడెంట్ కోఆర్డినేటర్లతో కలిసి విజయవంతంగా నిర్వహించారు.

suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా

## విశాల్, సాయి ధన్సికల నిశ్చితార్థం



విశాల్, సాయి ధన్సిక నిశ్చితార్థం ఆగస్ట్ 29న ఘనంగా జరిగింది. విశాల్, ధన్సిక ప్రేమ, పెళ్లి గురించి ఇప్పటికే అధికారిక ప్రకటన వచ్చిన సంగతి తెలిసిందే. విశాల్, ధన్సిక ఇద్దరూ కూడా స్టేజ్ మీదే తమ ప్రేమ, పెళ్లికి సంబంధించిన విషయాల్ని ప్రకటించారు. ముందు చెప్పినట్టుగానే ఆగస్ట్ 29న ఈ ఇద్దరి పెళ్లికి అడుగులు పడ్డాయి. కుటుంబ సభ్యుల సమక్షంలో విశాల్, సాయి ధన్సికల నిశ్చితార్థం ఘనంగా జరిగింది. ఈ మేరకు ఎంగేజ్మెంట్ ఫోటోల్ని విశాల్ సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. కుటుంబ సభ్యుల సమక్షంలో నేడు మా ఎంగేజ్మెంట్ ఘనంగా జరిగింది.. అందరి ఆశీర్వాదం మాకు కావాలి అంటూ సోషల్ మీడియాలో విశాల్ తాజాగా వేసిన ట్వీట్, షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. విశాల్ ప్రస్తుతం 'మకుటం' అనే మూవీ షూటింగ్‌తో బిజీగా ఉన్నారు. విశాల్ కెరీర్‌లో 35వ చిత్రంగా రానున్న ఈ మూవీని సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద ఆర్. బి. చౌదరి నిర్మిస్తున్నారు. 'మకుటం' మూవీకి రవి అరసు దర్శకత్వం వహిస్తున్నారు. సీ బ్యాక్ డ్రాప్, మాఫియా కథతో విశాల్ సరికొత్త యాక్షన్ ఎంటర్టైనర్‌గా 'మకుటం' రూపొందుతోందని సమాచారం.

## పాన్ ఇండియా మైథలాజికల్ థ్రిల్లర్ "మయూఖం"

"మయూఖం" చిత్రాన్ని సినెటేరియా మీడియా వర్క్స్ బ్యానర్ పై శ్రీమతి శ్రీలత వెంకట్ నిర్మిస్తున్నారు. వంద శాతం ఇన్ ఫిల్మ్ బ్రాండింగ్ తో వస్తున్న తొలి ఇండియన్ మూవీగా "మయూఖం" అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. పూజా కార్యక్రమాలతో ఈ సినిమా ప్రారంభోత్సవం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి టీ సిరీస్ మ్యూజిక్ నుంచి ప్రియాంక మన్యాల్ క్లాప్ నివ్వగా, సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ కెమెరా స్విచ్ఛాన్ చేశారు. దర్శకుల సంఘం ప్రెసిడెంట్ వీర శంకర్ ఫస్ట్ షాట్ డైరెక్షన్ చేశారు. నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ మూవీ టీమ్ కు బెస్ట్ విషెస్ అందించారు. ఈ కార్యక్రమంలో యాక్టర్ రాంకీ, బ్యాంకింగ్ కమిటీ చైర్మన్ హరి గోవింద్, రెడ్ ఎఫ్ఎం నుంచి మాజీ మార్కెటింగ్ మేనేజర్ బద్రినాథ్, ఫోర్స్ మోటార్స్ సంస్థ నుంచి శివకుమార్, మామ్ కంపెనీ సీఈవో రాహుల్, హీరో, నిర్మాత రాంకీ, తదితరులు పాల్గొన్నారు. డైరెక్టర్ వెంకట్ బులెమోని మాట్లాడుతూ - మా సినెటేరియా మీడియా వర్క్స్ సంస్థ ఎన్నో సూపర్ హిట్ చిత్రాలకు ఇన్ ఫిల్మ్ బ్రాండింగ్ చేసింది. అందులో ప్రస్తుతం రాజా సాబ్ మూవీ ఉంది. మనమే, అహింస, ఆడవాళ్లు మీకు జోహార్లు..ఇలా దాదాపు 140 చిత్రాలకు మేము ఇన్ ఫిల్మ్ బ్రాండింగ్ చేశాం. ఇటీవలే డిస్ట్రిబ్యూషన్ రంగంలోకి కూడా అడుగుపెట్టాం. మా సినెటేరియా మీడియా వర్క్స్ సంస్థ నుంచి "మయూఖం" అనే భారీ పాన్ ఇండియా మూవీని రూపొందిస్తున్నాం. ఈ సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. మైథలాజికల్ థ్రిల్లర్ మూవీ ఇది. ఆరేళ్లుగా కష్టపడి ఈ స్క్రిప్ట్ రెడీ చేశాను. దీన్నొక ఫ్రాంఛైజీలా, ఒక యూనివర్స్ లా క్రియేట్ చేయబోతున్నాం. వందశాతం ఇన్ ఫిల్మ్ బ్రాండింగ్ తో వస్తున్న తొలి ఇండియన్ మూవీ ఇదే. బాలీవుడ్ లో 60శాతం ఇన్ ఫిల్మ్ బ్రాండింగ్ తో గతంలో "తాల్" అనే మూవీ చేశారు. హాలీవుడ్ లో ఈ పద్ధతిలో మూవీస్ చేస్తుంటారు.



## "లిటిల్ హార్ట్స్" సెప్టెంబర్ 5నథియేట్రికల్ రిలీజ్




"90S మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ మౌళి తనుజ్, "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్‌లో నటిస్తున్న మూవీ "లిటిల్ హార్ట్స్". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్‌పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. "90S మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ "లిటిల్ హార్ట్స్" మూవీకి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమాను నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి థియేట్రికల్‌గా రిలీజ్ చేస్తున్నారు. "లిటిల్ హార్ట్స్" సినిమా సెప్టెంబర్ 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ సినిమా ట్రైలర్ విడుదల చేయబోతున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన టీజర్, సాంగ్స్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. "లిటిల్ హార్ట్స్" ట్రైలర్ పై మంచి అం చనాలు ఏర్పడుతున్నాయి. కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమా సెప్టెంబర్ 5న థియేటర్స్‌లోకి రాబోతోంది.

## "దేవసస్య" లిరికల్ సాంగ్

సెల్విన్ దేశాయ్, ఆహన్, బింబిక రావ్, ప్రకాష్ బేల్వాడి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "దేవసస్య". ఈ చిత్రాన్ని అనంత ఫిలింస్ బ్యానర్‌పై అనంతమూర్తి హెగడే నిర్మిస్తున్నారు. కార్తీక్ భట్ దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో "దేవసస్య" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా నుంచి ఇందు



మామ లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఇందుమామ పాటకు శ్రీకాంత్ లిరిక్స్ అందించగా, ధనుంజయ్ సీపాన పాడారు. హరి అజయ్ మంచి ఫోక్ బీట్‌తో కంపోజ్ చేశారు. ఇందు మామ పాట ఎలా ఉందో చూస్తే - 'ఇందుమామ ఇందుమామ ఇందుమామ కట్టం కుట్టం అంటవ్ దరువేయ్ ఇందుమామ, ఇందుమామ ఇందు మామ ఇందుమామ కేకవేసి కబురెట్టేసేయ్ ఇందుమామ, హే మామ ఇందుమామ హే మామ ఇందుమామా..' అంటూ సాగుతుందీ పాట. ట్రైబల్ ట్రెడిషన్, డ్యాన్సులతో డిజైన్ చేసిన ఈ పాట ఆకట్టుకుంటోంది.

## రామ్ చరణ్ 'పెద్ది' కోసం మైసూర్‌లో జానీ మాస్టర్ కొరియోగ్రఫీ



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పాన్ ఇండియా స్పెక్టకిల్ "పెద్ది", ఈ సినిమా కోసం స్టైలిష్ మేకోవర్స్, పవర్‌ఫుల్ ఫిజికల్ ట్రాన్స్‌ఫార్మేషన్, స్పెషల్ ట్రైనింగ్.. ఇలా అన్ని రకాలుగా క్యారెక్టర్‌కి పర్ఫెక్ట్‌గా సెట్ అవ్వడానికి తన బెస్ట్ ఇస్తున్నారు రామ్ చరణ్. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో వృద్ధి సినిమాస్ బ్యానర్ పై వెంకట సతీష్ కిలారు భారీగా నిర్మిస్తున్న ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ ప్రెజెంట్ చేస్తున్నారు. టైటిల్ గ్లింప్స్, ఫస్ట్ లుక్, రామ్‌చరణ్ మేకోవర్ ఫ్యాన్స్‌లో, సినిమా లవర్స్‌లో అంచనాలు పీక్స్‌కి తీసుకెళ్లాయి. ఇప్పుడు మేకర్స్ మైసూర్‌లో రామ్ చరణ్ మీద ఒక గ్రాండ్ సాంగ్ షూట్ స్టార్ట్ చేశారు. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్న ఈ సాంగ్‌కి ఆస్కార్ అవార్డ్ విన్నర్ ఏఆర్ రహ్మాన్ మ్యాసీవ్ సాంగ్ ని అందించారు. వెయ్యి మందికి పైగా డ్యాన్సర్లతో పిక్చరైజ్ అవుతున్న ఈ సాంగ్ కచ్చితంగా ఒక విజువల్ ఫీస్ట్ లా ఉంటుంది. రామ్‌చరణ్ తన ట్రేడ్‌మార్క్ ఎనర్జీ, గ్రేస్‌తో చేసిన మాస్ స్టెప్స్ ఈ సాంగ్ ని హైలైట్‌గా నిలపడం ఖాయం. దేశం మొత్తం వినాయక చవితి పండుగ ఉత్సాహంలో వునప్పటికీ "పెద్ది" టీమ్ మాత్రం షూటింగ్‌లో బిజీగా ఉండి నిబద్ధతతో పనిచేస్తూనే ఉంది. ఈ డెడికేషన్ ని ఖచ్చితంగా అభినందించాలి. ఈ చిత్రంలో జాన్వి కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్ పవర్‌ఫుల్ రోల్ చేస్తున్నారు. జగపతి బాబు, దివ్యేందు శర్మ కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

## 'మిరాయ్'లో చాలా పవర్ ఫుల్ రోల్ చేశాను - మనోజ్ మంచు



సూపర్ హీరో తేజ సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా సూపర్ హీరో విజువల్ వండర్ 'మిరాయ్'లో సూపర్ యోధ పాత్రలో అలరించబోతున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు పవర్ ఫుల్ పాత్ర పోషించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే గ్లింప్స్, టీజర్, బిటిఎస్ వీడియో వైబ్ ఉంది సాంగ్ మ్యాసీవ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. మరింత ఎక్సయిట్మెంట్ ని పెంచుతూ మేకర్స్ అద్భుతమైన ట్రైలర్‌ని లాంచ్ చేశారు. నిస్వార్థంగా సాయం చేసే ఓ యువకుడి పరిచయంతో ట్రైలర్ ప్రారంభమౌతుంది. తొమ్మిది విలువైన గ్రంథా లను పొందడం, బ్లాక్ స్వోర్డ్ అనే విధ్వంసక శక్తి నుండి మానవాళిని రక్షించడం అతని విధి. ఒక మ్యాజికల్ స్టిక్ కనుగొన్న తర్వాత కూడా శక్తులు విఫలమైనప్పుడు, అతను దైవిక బలాన్ని పొందు తాడు. కార్తిక్ ఘట్టమణి ఈ కథను భారీ కాన్వాస్‌పై రూపొందించి, భారతీయ సినిమా అరుదుగా చూసిన స్థాయిలో ప్రజెంట్ చేశాడు. స్క్రీన్‌ప్లే, డైలాగ్, విజువల్స్ అద్భుతంగా వున్నాయి. సూపర్ హీరో తేజ సజ్జా మాట్లాడుతూ.. మీ సపోర్ట్ వల్లే నేను ఇక్కడ ఉన్నాను. నేను మన తెలుగు ఆడి యన్స్ కోసం నటిస్తున్నాను. మీ అందరి మెప్పు కోసం చేస్తున్నాను. నా సినిమా మిగతా భాషల వారికి నచ్చితే అది బోనస్ అంతే. నేను మాత్రం మీ కోసమే వర్క్ చేస్తున్నాను. మీ దగ్గరే ప్రెస్‌మీట్‌లు చేసుకుంటాను. మీ ముందే పుట్టాను, మీ ముందే పెరిగాను, ఇక్కడే ఉంటాను. మిరాయ్ రెండేళ్ల జర్నీ. హనుమాన్ రిలీజ్ కంటే ముందు ఈ సినిమాని కమిట్ అవ్వడం జరిగింది. హనుమాన్ తర్వాత చేయాలనుకున్న సరే ఇదే కథని ఇదే డైరెక్టర్ ఇదే ప్రొడక్షన్ లో చేసేవాడిని. ఇంతకంటే బెటర్ సినిమా నాకు దొరికేది కాదు. నేను ఈ సినిమా కోసం వంద శాతం ఎఫర్ట్ పెట్టాను. ఇలాంటి టీం ఉన్నందుకు చాలా ఆనందంగా ఉంది. నేను మా టీం 100% కష్టపడ్డాం. మీకు ట్రైలర్లో టీజర్ లో రేపు పొద్దున్న సినిమాలో కూడా కనిపిస్తుంది. కార్తీక్ గొప్ప డివోపినే కాదు గొప్ప స్టోరీ టెల్లర్. ఆయనతో ఈ సినిమా చేయడం చాలా ఆనందంగా ఉంది. ఫ్యూచర్లో మరిన్ని సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. హరి గారు ఎక్స్ట్రార్డినరీ మ్యూజిక్ ఇచ్చారు. ఈ సినిమాలో ఎలివేషన్స్ మూమెంట్స్ మామూలుగా ఉండవు. చాలా గూస్ బంప్స్ మూమెంట్స్ వున్నాయి. విశ్వప్రసాద్ గారు చాలా పాషనేట్ ప్రొడ్యూసర్. ఆయన ఈ సినిమాకి చూపించిన కమిట్మెంట్ నేను మర్చిపోలేను. ఆయనతో మరిన్ని సినిమాలు చేయాలని ఉంది. రితిక ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేసింది. శ్రీయ గారితో చైల్డ్ ఆర్టిస్ట్ గా కొన్ని సినిమాలు చేశాను. ఈ సినిమా కథ నచ్చడం వల్లే ఆమె క్యారెక్టర్ చేశారు. చాలా పవర్ఫుల్ క్యారెక్టర్. నేను చిన్నప్పుడు నుంచి మనోజ్ గారి సినిమాలు చూస్తుంటే వాడిని. ఆయనతో స్క్రీన్ స్పేస్ షేర్ చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఆయన పాత్ర ఎక్స్ట్రాడినరీగా ఉంటుంది. శశి గారు నా లక్కీ చార్మ్. ఈ సినిమాని కూడా చాలా గొప్పగా తీసుకెళ్తారని నమ్మకం ఉంది. చాలా గొప్ప కథ ఉన్న సినిమా ఇది. ఒక తల్లి కొడుకు ఎంత దూరం వెళ్ళాడనే ఎమోషనల్ కోర్ కూడా ఈ సినిమాలో ఉంది.

## నాగ చైతన్య మిథికల్ థ్రిల్లర్ లో స్పర్ష్ శ్రీవాస్తవ



తండేల్ బ్లాక్ బస్టర్ సక్సెస్‌తో అదరగొట్టిన యువ సామ్రాట్ నాగ చైతన్య, విరూపాక్ష దర్శకుడు కార్తీక్ దండుతో కలిసి నెవర్ బిఫోర్ మిథికల్ థ్రిల్లర్ థ్రిల్లర్ చేస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర , సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై బివిఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ బి ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. బాపినీడు సమర్పిస్తున్నారు. లాపతా లేడీస్ ఫేమ్ స్పార్ష్ శ్రీవాస్తవను అఫీషియల్‌గా ఈ చిత్రానికి స్వాగతించారు మేకర్స్. కిరణ్‌రావు దర్శకత్వంలో వచ్చిన ఆ సినిమా ద్వారా దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న శ్రీవాస్తవ, ఇప్పుడు తొలిసారి తెలుగు సినిమాతో ఎంట్రీ ఇస్తున్నాడు. ఈ పాత్ర ఆయన కెరీర్‌లో పాత్-బ్రేకింగ్ అవుతుందని శ్రీవాస్తవకి టీమ్ బెస్ట్ విషెస్ తెలిపింది. "NC24 - The Excavation Begins" ఫస్ట్ గ్లింప్స్ విడుదలైన వెంటనే బిగ్ బజ్ క్రియేట్ చేసింది. సినిమా స్కేలు, ఇంటెన్స్ మూడ్‌ని ప్రజెంట్ ఫ్యాన్స్, సినిమా లవర్స్ అందరినీ ఆకట్టుకుంది. #NC24 మిస్టరీ, ఎమోషన్, గ్రాండ్ విజువల్స్‌తో జానర్-డిఫైనింగ్ మైథికల్ థ్రిల్లర్‌గా ఉండబోతుంది.

## డిసెంబర్ 14న వరల్డ్ వైడ్ గా "తొలి కిరణం"

పీడీ రాజు, అభినయ, సాయి కిరణ్, భానుచందర్, సుమన్,సురేఖా వాణి కీలక పాత్రల్లో నటిస్తున్న సినిమా "తొలి కిరణం". ఈ చిత్రాన్ని ఏపీఎం ఆర్ట్స్ బ్యానర్ పై మేరీ విజయ సమర్పణలో జె. జాన్ బాబు నిర్మిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. హార్ట్ టచింగ్ స్టోరీ, స్క్రీన్ ప్లేతో, హై క్వాలిటీ టెక్నికల్ వ్యాల్యూస్ తో తెరకెక్కిన "తొలి కిరణం" మూవీ అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని డిసెంబర్ 14న క్రిస్మస్ పర్వదినం సందర్భంగా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. "తొలి కిరణం" సినిమా ప్రేక్షకులకు ది బెస్ట్ సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ ఇవ్వనుందని రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా చిత్ర దర్శక నిర్మాత జె. జాన్ బాబు తెలిపారు. దర్శక, నిర్మాత జె. జాన్ బాబు మాట్లాడుతూ - మా "తొలి కిరణం" సినిమా సెన్సార్ సహా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. ఈ సినిమాను క్రిస్మస్ పర్వదినం సందర్భంగా డిసెంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా రికార్డ్ స్థాయిలో అన్ని దేశాల్లో విడుదల చేయబోతున్నాం. హై క్వాలిటీ టెక్నికల్ వ్యాల్యూస్ తో ఈ రోజు వరల్డ్ సినిమాతో పోటీ పడే విధంగా "తొలి కిరణం" చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించాం. సీజీ, గ్రాఫిక్స్ హాలీవుడ్ మూవీ రేంజ్ లో ఉంటాయి. పీడీ రాజు, అభినయ, సుమన్, భానుచందర్ తమ నటనతో ప్రేక్షకుల్ని కట్టిపడేస్తారు. పిల్లలు, పెద్దలు, ఫ్యామిలీ ఆడియెన్స్ ను ఆద్యంతం ఆకట్టుకునేలా మా సినిమా ఉంటుంది. చంద్రబోస్ సాహిత్యంతో ఆర్పీ పట్నాయక్ మ్యూజిక్ అందించిన పాటలు ఇప్పటికే లక్షలాది సీడీలు అమ్ముడయ్యాయి. మ్యూజిక్ పరంగా సెన్సేషన్ క్రియేట్ చేసిన "తొలి కిరణం" సినిమా థియేటర్స్ లోనూ అంతే స్థాయి ఘన విజయాన్ని దక్కించుకుంటుందని ఆశిస్తున్నాం అన్నారు.



## 'డ్యూడ్' నుంచి ఫస్ట్ గేర్

వరుస బ్లాక్‌బస్టర్ విజయాలతో దూసుకుపోతున్న యంగ్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ పాన్ ఇండియా మూవీ డ్యూడ్‌తో అలరించడానికి రెడీ అవుతున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్ గా పరిచయం అవుతున్నారు. 'ప్రేమలు' అద్భుతమైన విజయం తర్వాత ప్రదీప్ సరసన మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఫస్ట్ సింగిల్ - బూమ్ బూమ్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ పాటని సాయి అభ్యాంకర్ స్వరపరిచి పాడారు. ఎనర్జీటిక్ బీట్స్,ఆకట్టుకునే సాహిత్యంతో ఈ సాంగ్ యూత్ కి అద్భుతంగా కనెక్ట్ అవుతుంది. సేనాపతి భరద్వాజ్ పాత్రుడు లిరిక్స్ చాలా ఫ్రెష్ గా వున్నాయి. దీప్తి సురేష్, భూమిక, సాయితో కలిసి అలపించిన పాట యూత్ ఫుల్ వైబ్ తో అదిరిపోయింది.



## 'జటాధర' నుంచి శోభగా శిల్పా శిరోద్కర్

నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ అందించే ఈ పాన్-ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. హై-ఆక్టేన్ విజువల్స్, పౌరాణిక ఇతివృత్తాలతో ఈ చిత్రం గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతుంది. ఇటీవల రిలీజ్ అయిన టీజర్ నేషనల్ వైడ్ గా వైరల్ అయ్యింది. మూవీ మేకర్స్ ఒక కీలకమైన కొత్త క్యారెక్టర్‌ని ఇంట్రడ్యూస్ చేశారు. శోభగా శిల్పా శిరోద్కర్ ని పరిచయం చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో ఆమె బ్లాక్ చీర కట్టుకుని,



హోమగుండం ముందు కూర్చొని కనిపించారు. ఆ పోస్టర్ మొత్తం మిస్టికల్ ఎనర్జీతో తాంత్రిక శక్తులని సింబలైజ్ చేస్తోంది. శిరోద్కర్ ఇచ్చిన ఇంటెన్స్, సీరియస్ ప్రెజెన్స్ సినిమా సూపర్‌నాచురల్, స్పిరిచువల్ టోన్‌కి పర్ఫెక్ట్‌గా సూట్ అయింది. జీ స్టూడియోస్, ప్రేర్ణా అరోరా ప్రెజెంట్ చేస్తున్న ఈ సినిమాను ఉమేష్ కుమార్ బన్సాల్, ప్రేర్ణా అరోరా ప్రొడ్యూస్ చేస్తున్నారు. మ్యూజిక్ జీ మ్యూజిక్ కో., క్రియేటివ్ డైరెక్షన్ దివ్య విజయ్.

## గ్రాండ్ పేరెంట్స్‌కి చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించనున్న 'త్రిబాణధారి బార్బరిక్'

కొత్త కాన్సెప్ట్, కంటెంటె బెస్ట్ చిత్రాలు వస్తే తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తూనే ఉంటారు. చిన్న సినిమానా? పెద్ద సినిమా? స్టార్ హీరోలు ఉన్నారా?అన్నది కాకుండా కంటెంట్ ఉందా? అని చూస్తున్న తెలుగు



ప్రేక్షకుల ముందుకు ఈ రోజు 'త్రిబాణధారి బార్బరిక్' చిత్రం వచ్చింది. గత కొన్ని రోజులుగా పెయిడ్ ప్రీమియర్లతో జనాల్లోకి వెళ్లిన ఈ మూవీ ఈ రోజు థియేటర్లలో విడుదలైంది. ఇక ఈ సినిమాకు మొదటి ఆట నుంచే మంచి పాజిటివ్ మౌత్ టాక్ వచ్చేసింది. స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద నిర్మాత విజయ్ పాల్ రెడ్డి అడిదల ఈ మూవీని నిర్మించారు. మోహన్ శ్రీవత్స ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఇక ఈ చిత్రంలో సత్య రాజ్, ఉదయభాను, వశిష్ట సింహా, క్రాంతి కిరణ్, సత్యం రాజేష్, సాంచీ రాయ్, మేఘన, కార్తికేయ వంటి వారు ముఖ్య పాత్రల్లో నటించారు. ఇక ఈ చిత్రంలో సస్పెన్స్, థ్రిల్లింగ్ ఎమోషన్స్ ఉన్నా కూడా ఎక్కువగా ఫ్యామిలీ ఆడి యెన్స్‌కు కనెక్ట్ అవుతోంది. ఆడ పిల్ల ఉండే ప్రతీ ఫ్యామిలీ చూడదగ్గ చిత్రమే 'త్రిబాణధారి బార్బరిక్'.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**